వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపువెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు, కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించగలిగింది.కర్ణాటకఅనే కాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలచి కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండురాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది.అధికార టిఆర్ఎస్‌కి చెక్‌పెట్టిఇంటికిపంప గలుగుతుందా? ఆపార్టీ హాట్రిక్ ఆశలపై నీళ్లు చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసేవిధానాన్నిఅమలుచేయాలి.నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలాఉంది.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీ వ్యవస్థ తగ్గుతుంది.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

### మానవ చర్యలతో జీవుల అంతర్ధానం

భూమ్మీద మనిషితో సహజీవనం చేసేజీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి. గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులుఅంతరించే దశలోఉన్నాయి.ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. ఒక్క 20వ శతాబ్దంలోనే దాదాపు543సకశేరుకాలు అంతర్ధానమైనట్టు పరిశోధన పత్రాలు పేర్కొంటున్నాయి. దీనికి ఒకరకంగా మనల్నే నిందించుకోవాల్సి ఉంటుంది.భూగోళం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభానికి మనిషే ప్రధాన కారణమన్నది కాదనలేని సత్యం.పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు,ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్ వ్యర్థాలు, అన్నీ పర్యావరణానికి హాని చేస్తూనే వస్తున్నాయి.జీవుల మనుగడను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు,రవాణాఛార్జీలు,అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతోతీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వంప్రకటించినట్టు రాష్ట్రప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు,రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు.దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధంచేయాలి.మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనా సరిహద్దులలో ఇండియాపై దురాక్రమణలు!

**చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేనియం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు,అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది.**

డా.కె.ఆసయ్య,ఐఐఎస్

ఇండియా, చైనాల మధ్య సరిహద్దుల సమస్యలు అరుణాచల్‌ప్రదేశ్ చేరాయి. 2020మేలో లడక్ తూర్పు ప్రాంతంలో నెం.7, నెం.9, ఏరియాలపై సైనిక ఘర్షణలకు దిగిన చైనా భారీగా నష్టపోయింది. ఇండియా తరపున 21 మంది సైనికులు ఘర్షణలో చనిపోయారు. అంటే ఇండియా చైనాకు దీటైన సమాధానం చెప్పగలిగింది. అందుకే మన విదేశాంగశాఖ నానుడి ఏమంటే 2023 ఇండియా1962లో ఉన్నట్లులేదు. చైనా ఎలాంటి చర్చలకు పాల్పడినా ధీటైన సమాధానం చెప్పగలదు. ఇండియా పదాదిదళం, తుపాకీదళం, సరిహద్దుదళాలు ఆనాటి నుండి సరిహద్దులలో మోహరించి ఉన్నాయి. ఎప్పుడు చైనా దొంగతనంగా తూర్పులడక్ ప్రాంతం మీద దండయాత్ర చేస్తుందోనని త్రివిధ దళాలను అప్రమత్తంగా ఉంచింది. ఇండియా, రష్యా నుంచి ఖరీదు చేసిన ఆయుధ సామాగ్రి కాకుండా జర్మనీ నుండి గన్స్, ఫ్రాన్సు నుండి రాఫేల్ యుద్ధ విమానాలు 12టిని కొనుగోలు చేసింది.. ఇండియా మిస్సైళ్ల ఉత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించుటేకాక మనదేశం విదేశాలకు వెయ్యి కోట్లకుపైగా ఆయుధాలను ఎగుమతులు చేస్తుంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను సరఫరా చేయడమేకాక వారిపై సైనికులకు యుద్ధ శిక్షణ ఇవ్వడంతో ఆరితేరింది. అంతర్జాతీయంగా న్యూక్లియర్ ఎనర్జీని కలిగి ఉంది. బాంబు తయారు చేసే కెపాసిటీని భారత్ కలిగి ఉంది. అయినా ఇండియా ఎప్పుడూ తనకు తాను ఏ దేశం మీద యుద్ధానికి ఎగబడలేదు. కాని చైనా, పాకిస్థాన్‌లు ఇండియా మీద దండెత్తినప్పుడు తగిన సమాధానాలు చెప్పగలిగింది. 1962లో చైనా హఠాత్తుగా ఇండియాపై దండెత్తడంతో ఉన్న సరిహద్దు దళాలతో సమాధానం చెప్పింది. ఇండియాకు చైనాతో 3,900కి.మీ సరిహద్దు కలిగి ఉంది. దాన్నే మాక్ మోహన్‌లైన్‌తో బ్రిటిషువారు డిమార్క్ చేశారు. కాని చట్టబద్ధం చేయలేదు. అంతేగాక చైనా టిబెట్‌ను ఆక్రమించుకొనప్పుడు దలైలామా పాలకుడు ఇండియాకు పారిపోయి వచ్చి రాజకీయ ఆశ్రయం పొందుట వలన చైనా ఇండియాపై సంప్రదాయంగా విరోధం కలిగి ఉంది. టిబెట్, భూటాన్, నేపాల్‌లు బఫర్ రాజ్యాలుగా ఇండియా, చైనాల మధ్య ఉన్నాయి. ఇండియా సరిహద్దులు అప్పర్ హిమాలయాల దగ్గర నుండి ఈశాన్యా అరుణాచల్ వరకు సరిహద్దు ఉంది. ఇందులో చాలా ప్రాంతం మంచుతో కప్పి ఉంటుంది. చైనా ఇండియా తటస్థంగా 1964 మధ్యకాలంలో ఈ రెండు దేశాల మధ్య ప్రధాని రాజీవ్ గాంధీ దౌత్య సంబంధాలు నెలకొల్పారు. ఆ తరువాత నేటి విదేశాంగ మంత్రి జయశంకర్ దౌత్యవేత్తగా పనిచేశారు. 2020కు ముందు నెపాల్ సరిహద్దు ప్రాంతంలో డోక్లాం ఏరియాలో ఇళ్లు, రోడ్లు నిర్మాణాలు చేయడం ఇండియా దాన్ని వ్యతిరేకించి నిలిపివేయగలిగింది. చైనా ఇండియా పట్ల తరచూ సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుటకు కారణం ఇండియా ప్రచ్ఛన్న యుద్ధానంతరం, అలీన విధానాన్ని వదలివేసి అమెరికా అండతో 2వ న్యూక్లియర్ పరీక్షను జరిపింది. 2016 కాలంలో మిస్సైళ్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఇండియా ఏకైక అగ్రరాజ్యమైన అమెరికాకు ఫేవరేట్ నేషన్‌గా మారింది. చైనాను అమెరికా నియంత్రించే భాగంగా ఇండియాకు చేయూతనిచ్చి, ఇండియాను మధ్యవర్తిగా వ్యవహరించుటకు నియమించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా, దక్షిణ పసిఫిక్ సముద్రంలోని దేశాల మీద చైనా దురాక్రమణకు పాల్పడకుండా అమెరికా ఒప్పందంలో చేరింది. ఇండియాను అభివృద్ధి పథంలో వదిలేస్తే చైనాకు ఆసియా దేశాలలో పోటీకి నిలబడుతుందని, ఈపై కారణాల వలన ప్రతిసారి సరిహద్దు సమస్యను లేపి తరచూ అరక్షణను చైనా సృష్టించుతుంది. ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో



శాశ్వత సభ్యత్వాన్ని చైనా గట్టిగా వ్యతిరేకిస్తుంది. ఇప్పుడు ఇండియా చైనాతో వాణిజ్యం మీద షరతులు విధించింది. బిఆర్‌సి రోడ్డు నిర్మాణాన్ని చైనా మొదలుపెట్టలేదు. దానితో చికాకుతో ఇండియాపై సరిహద్దుల ఉల్లంఘనకు పాల్పడుతుంది. మొన్న ఏప్రిల్ నెలలో భారత హోంమంత్రి అమిత్‌షా అరుణాచల్‌ప్రదేశ్ సందర్శించినప్పుడు చైనా అరుణాచల్ మాదేనని క్లెయిమ్‌చేస్తుంది. అంతకుముందు సరిహద్దుల్లోనున్న గ్రామాల పేర్లకు చైనీస్ పేర్లు పెట్టింది. అదేవిధంగా చైనాలోని నదుల మీద పెద్ద ప్రాజెక్టులు కట్టి ఇండియా నది బ్రహ్మపుత్రకు నీరురాకుండా చేస్తుంది. అంతేకాక ఇండియాలోని అరుణాచల్‌ప్రదేశ్ పర్వత ప్రాంతంలో యురేనియం నిక్షేపాలుఉన్నాయి. బొగ్గు,అల్యూమినియం ఖనిజ లవణాలు లభ్యమవుతున్నాయి. దానిపై చైనా ఆశ పెంచుకొని అరుణాచల్ ప్రాంతమే తమదని పదేపదే చెబుతుంది. సరిహద్దులలో అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంది. కాని ఇండియా హోం మంత్రి అరుణాచల్‌ను సందర్శించి సైనికస్థావరాలను కూడా సందర్శించి ఇండియా భూభాగం నుండి కొంచెం స్థలాన్ని కూడా ఇతరులు ఆక్రమించుటకు ఒప్పుకోమని ప్రకటించారు. ఇందుకు చైనా తన నిరసన తెలుపుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని గ్రామాలు దక్షిణ టిబెట్‌లో భాగం అని ప్రకటించింది. చైనా ఇండియాలో తన సైన్యాన్ని యుద్ధసామాగ్రిని సరిహద్దులలో అప్రమత్తంగా ఉంచాయి. ఎప్పుడైనా రెండు దేశాల మధ్య ఘర్షణలు మొదల వ్వొచ్చుననే అనుమానం నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలలో రెండు, మూడు సార్లు తలపడ్డాయి కదా! సరిహద్దుల్లో ఘర్షణలు రాకుండా రెండు దేశాల మధ్య యుద్ధానికి తలపడకుండా 16సార్లు సైనికాధికారులు అంటే లెఫ్టినెంట్ జనరళ్ల మధ్య చర్చలుజరిగాయి. కాని రెండు దేశాల సైన్యం మధ్య అను మానాలు, పొరపొచ్చాలు వైదొల గలేదు. అమెరికా చైనానుండి ఇండియాకు ప్రమాదం వాటిల్లకుండా దక్షిణ పసిఫిక్ సముద్రాన్ని రక్షించుటకు స్క్వాడ్ ఒప్పందం కుదిర్చింది. అంతేగాక జి20 దేశాల గ్రూపుకు ఇండియాను అధ్యక్షత వహించుట వలన ఇండియాకు రక్షణ మద్దతు దొరుకుతుంది. చైనా అమెరికాను తైవాన్ విష యంలో పదేపదే ఛాలెంజ్ చేస్తుంది. తైవాన్ చుట్టుపక్కల సైనిక నౌకవిన్యాసాలు జరిపి తైవాన్ మీద యుద్ధానికి తలపడుతుంది. అమెరికా తైవాన్‌ను కాపాడుతుంది. 6వ దలైలామాను నిర్ణయిం చడంలో టిబెట్‌కు అవకాశం, చైనా ప్రభావం చూపుతుంది. అదే విధంగా ఇండియా మీద కూడా ఏదో ఒక సరిహద్దు ప్రాంతంలో అలజడులు సృష్టించి శాంతికి భంగం కలిగించనున్నది. చైనా, అమెరికా మధ్యనున్న శత్రుత్వంలో ఇండియానుపావుగా అమెరికా వాడుకుంటున్నది. చైనాను ఎదుర్కొనుటకు ఇండియా ప్రభుత్వం సరిహద్దులలో గ్రామాల అభివృద్ధి చేసి కావలసిన అవసరాలను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇండియా తరువాతి దలైలా మాను నిర్ణయించడంలో నిశ్శబ్దాన్ని పాటిస్తుంది. కేంద్రంలోని మితవాదపార్టీ తన సోషల్ వ్యవస్థలు, మహాసభలు సరిహద్దు రాష్ట్రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల విద్య, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించుతుంది.ముఖ్యంగా ఏదిఏమైనా నేటి పాలకులు సరిహద్దు రాష్ట్రాల అభివృద్ధికి, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కౌన్సిల్ ఆరు రాష్ట్రాలలో కేపిటల్ హాబ్‌లు ఏర్పాటు చేసి పలు అభివృద్ధికి ముఖ్యంగా సాంకేతిక సమాచార రంగాలలో చాలాకృషి సల్పుతుంది. ప్రధాని మోడీ ఈశాన్య రాష్ట్రాలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గౌహతి కేంద్రంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుంది. ఏదిఏమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధతో పనిచేస్తూ అటు బర్మా, బంగ్లాదేశ్‌ల నుండిఇన్‌ఫిల్ట్రేషన్‌ను ఆపడానికి ప్రయత్నం జరుగుతూనే ఉంది. అందుకుగాను ఈశాన్య రాష్ట్రాలలో ప్రత్యేక పోలీసు చట్టాలను సస్పెండ్ చేసింది. దానితో అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. ●

# రాజధాని ప్రాంతంలో పేదలు ఉండకూడదా!

బొల్లిముంత సాంబశివరావు

మూడు రాజధానుల అంశం, అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాల కేటాయింపుపై వైసీపీ, టిడిపి మధ్య విభేదాలు, విమర్శలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇందులో ఎవరి రాజకీయాల, ఆర్థికప్రయోజనాలు వారికి ఉన్నాయి. చివరికి పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వవద్దనే స్థాయికి ఈ విభేదాలు చేరాయి. అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం భూములు కేటాయింపుపై టిడిపి నాయకత్వంలోని కొందరు రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు భూములు ఇస్తే సమతుల్యత దెబ్బతింటుందని, అభివృద్ధి కుంటుపడుతుందని వింతగా చెబుతున్నారు. 2021లో రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే చర్యలు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సందర్భంలో రైతులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోయింది. 2022 అక్టోబర్‌లో వైసీపీ ప్రభుత్వం సిఆర్‌డిఏ చట్టం-2014కి మార్పులు చేసింది. చట్టంలోని సెక్షన్ 53(డి) ప్రకారం ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన మొత్తం భూమిలో ఐదు శాతం భూమిని గృహ నిర్మాణాలకు కేటాయించవచ్చన్న అంశాన్ని ఆధారం చేసుకుని రాష్ట్రప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 41లో మార్పులు చేసింది. దీన్నే ఆర్5జోన్ అంటారు. సవరణలపై గవర్నర్ కూడా ఆమోదం తెలిపారు. గుంటూరుజిల్లా మంగళగిరి మండలంలోని కురగల్లు, నిడమర్రు, కృష్ణాయపాలెం, తుల్లూరు మండలంలోని మందడ, ఐనవోలు గ్రామాల పరిధిలోని భూములు 11 వందల ఎకరాలను ఇళ్ల నిర్మాణం కోసం కేటాయిస్తున్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. గత సంవత్సరం చేసిన చట్టాలకు అనుగుణంగా 2023మార్చి 31న జీవోనెం.45 విడుదల చేసింది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో 50వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ జీవోపై స్టే ఇవ్వాలని రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.ఈతీర్పు సందర్భంగా రైతులనుద్దేశించి ఇలా అన్నది. మీకిచ్చిన 35 సెంట్ల భూమి నుంచి పేదలకు స్థలం ఇస్తున్నారా! పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వటం వలన మీకు వచ్చే నష్టం ఏమిటి? అని పిటిషనర్లను సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. మీకు ప్లాట్లు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేస్థలాలను ఎందుకు అడ్డుకుంటు



న్నారని ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. దీంతో తమ పిటిషన్లను, పిటిషన్‌దార్లు ఉపసంహరించుకున్నారు. స్టే కోసం రైతులు హైకోర్టును ఆశ్రయించారు.అందుకు హైకోర్టు కూడా నిరాకరించింది. రాజధానిలో పేదలకు భూములు ఇస్తే అది అభివృద్ధేనని, అన్ని వర్గాల ప్రజలు రాజధానిలో ఉండాలని చెప్పింది. తుది తీర్పుకు లోబడి పేదలకు పట్టాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టు తీర్పుపై రైతులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో రాజధాని రైతుల తరపున న్యాయవాది సూరపనేని హైకోర్టు సిజెకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేందుకు సన్నహాలు చేస్తున్నదని లేఖరూపంలో అనుబంధ పిటిషన్ వేశారు. విచారించిన హైకోర్టు దాన్ని కొట్టివేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఇళ్ల స్థలాల పంపిణీపై స్టే ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా తుది తీర్పుకు లోబడి ఇళ్లస్థలాల ఇవ్వవచ్చని తీర్పుఇచ్చింది.వైసీపీప్రభుత్వం అందుకు లోబడి ఇళ్లపట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజధాని ప్రాంతంలోని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం ఇస్తానంటున్నది. అందుకు రాజకీయ కారణాలు ఏమైనా కావచ్చు. పాలక పార్టీల మధ్య వైరుధ్యాల మూలంగా వాటి వర్గ స్వభావానికి భిన్నంగా కొన్ని సందర్భాల్లో ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడే కార్యక్రమాలు ప్రకటిస్తారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంచేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం అందులో భాగమే. వాస్తవంగా ఇళ్లస్థలానికి ఒకసెంట్ చాలదు. కనీసం రెండు సెంట్లుకావాలి. టిడిపిని దెబ్బకొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం వైసీపీప్రభుత్వం ప్రధాన లక్ష్యంకాబట్టి సెంట్‌భూమిని ఇంటికి పరిమితం చేయడంలో వర్గ స్వభావం ఇమిడి ఉంది. ఇళ్లస్థలాల పంపిణీపై జరుగుతున్న విమర్శల్లోభాగంగా పేదలకు, ధనికులకు మధ్య జరుగుతున్న పోరాటంగా ముఖ్యమంత్రి చెప్పడం వర్గపోరాటాన్ని అవహేళన చేయటమే. ఏ దేశమైనా, ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందడానికి శ్రామికులే మూలం. శ్రామిక శక్తే ఫ్యాక్టరీల నిర్మాణానికి,ఉత్పత్తులకు మూలమై ప్రజల అవసరాలను తీరుస్తుంది. శ్రామికుల శక్తినిదోచుకునే బడా పెట్టుబడిదారులు వేలాది కోట్లకు అధిపతులైనారు.పేదలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. శ్రామికులు లేకపోతే ఉత్పత్తి ఆగిపోయి మానవ మనుగడే స్తంభించిపోతుంది.అంతటి శక్తి కలిగినశ్రామిక పేదలు రాజధాని ప్రాంతంలోఉంటే సమతుల్యత దెబ్బతింటుందనడం పేదల ఎడలవారి స్వభావాన్ని తెలియచేస్తున్నది. రాజధానికి వెయ్యి ఎకరాల కన్నా ఎక్కువ అవసరం లేదని ఆనాడు చంద్రబాబు భూసేకరణకువ్యతిరేకంగా ఆందోళనలు చేసినసిపిఐ, సిపిఎం పార్టీలు నేడు టిడిపి కొమ్ముకాస్తున్నాయి. మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా టిడిపిని మించి ఆందోళనలు చేస్తున్నఈ పార్టీలు పేదలకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను అడ్డుకునే వారికి వ్యతిరేకంగా ఎందుకు ఆందోళనలు చేయడం లేదు. ●

# తొమ్మిదేళ్లలో రైతు ఆదాయం రెట్టింపయిందా?

నీరుకొండ ప్రసాద్

మే 26వ తేదీకి ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తిఅవుతుంది. దేశ ప్రజలకుఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థ, అసంబద్ధ పాలనా విధానాల ద్వారా దేశ ఆర్థిక, సామాజిక జనజీవనాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారు. 2014 ఎన్నికల్లో అభివృద్ధి అజెండాతో కొత్తతరం నేతగా మోడీ తెరపైకి రావడంతో దేశ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.తమ జీవితాల్లో ఏదో అద్భుతమైన మార్పు జరగబోతుందని ప్రజలు ఆశపడ్డారు. రాజకీయ వ్యవస్థను మెరుగుపరచి, ఆర్థికవ్యవస్థను పటిష్టపరిచి అందరి శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకునే సమర్థవంతమైన నేత మన ముందుకువచ్చారని సంబరపడ్డారు. అద్భుత ప్రసంగాలు, అమోఘమైన వాగ్దానాలు, హావభావ విన్యాసాలు, ఆచరణ ఎరుగని ఆదర్శాలతో దేశ ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన మోడీ దేశాన్ని అన్నివిధాలా అధోగతిపాలు చేశారు.2014 ఎన్నికలకు ముందు ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, అవినీతి అంశాలను మోడీ ఎన్నికల అస్త్రాలుగా మలుచుకున్నారు. దేశంలోని అవినీతిపరులు దేశ సంపదను లూటీ చేసి స్విస్ బ్యాంకుల్లో లక్షల కోట్లు దాచుకున్నారని, దానిని దేశ ప్రజలకు పంచితే ఒక్కొక్కరికి 15లక్షల రూపాయలు వస్తాయని ప్రతిఒక్కరి అకౌంట్‌లో వేస్తామని మోడీ వాగ్దానం చేశారు. ప్రతి సంవత్సరం వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఆత్మహత్యలు నివారించడానికి రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు ఆదాయం పెరిగే విధంగా చేస్తామన్నారు. రెట్టింపు మాట దేవుడెరుగు పెట్టుబడి వ్యయాన్ని రెట్టింపు చేశారు. ఉపాధి అవకాశాలు లేక యువత శక్తి వృధా అవుతున్నది. అందువల్ల ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ హామీలను సాధించగలిగే శక్తి, యుక్తి, దేశాన్ని ముందుకు తీసుకుపోయే సామర్థ్యం నరేంద్రమోడీకి మాత్రమే ఉందని ఊదరగొట్టారు కమలనాథులు. దేశంలో అత్యధిక మంది ఆధారపడి ఉన్న వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. ప్రభుత్వ విధానాల వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు భారీగా పెరిగిపోయాయి. రైతుపండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేక రైతులు వ్యవసాయాన్నే మానేసే పరిస్థితి తెచ్చారు. వ్యవసాయ సంక్షోభం తీవ్ర రూపందాల్చింది. వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచారు. వ్యవసాయరంగం స్థితిగతులు మార్చే ప్రయత్నం జరగలేదు. వ్యవసాయాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించే రైతుల ఆత్మహత్యలు నివారించే చర్యలు చేపట్టలేదు. ప్రధాన వ్యవసాయరంగం తిరోగమనంలోకి నెట్టారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్కసారి కూడా మీడియా సమావేశం జరుపలేదు.ఎన్నికలముందు చెప్పింది వేరు, నేడు చేస్తున్నది వేరు. తొమ్మిదేళ్లనాడు చెప్పిన దానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదు. తొమ్మిదేళ్లుగా వాగ్దానాల వరద పారించారు తప్ప అవి వాస్తవ రూపం దాల్చలేదు. ఆకలి, అవిద్య,అనారోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించలేకపోయారు. సమాఖ్య భావనకు తూట్లు, రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు, ప్రశ్నించే గళాలకు సంకెళ్లు నిత్యకృత్యమయ్యాయి. దేశాన్ని తిరోగమన బాటపట్టించారు. కాంగ్రెస్ పార్టీకి 60 ఏళ్లు అధికారం ఇచ్చారు. నాకు 60రోజులు చాలు అచ్చేదిన్ తెస్తాను అని దేశ ప్రజలను నమ్మిం చారు.నేడు అచ్చేదిన్ అంటూ ఆశలు పెట్టి ఆవిష్కరించిన సుందర స్వప్నం కరిగిపోయింది. అక్షరాల మోడీ పాలన మేడిపండును తలపిస్తున్నది. మెక్ ఇన్ ఇండియా ఫెయిల్, డిజిటల్ ఇండియా ఫ్లాప్,స్మార్ట్‌సిటీస్ ఫ్లాప్, స్టార్టప్ ఇండియా ఫెయిల్,స్కిల్ఇండియా ఫెయిల్,ఫసల్ బీమా ఫెయిల్, బ్యాంకుల లూటీ, నల్లధనం వెనక్కి తేవడంపై తెల్ల మొహం, పేదల ఖాతాల్లో 15లక్షలువేయడంమోసం, యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన దగా, ఆర్థిక నేరగాళ్లపై చర్యలు అంటూ ఆర్థిక నేరగాళ్లను అక్కున చేర్చుకోవడం, చట్టాలను చుట్టాలుగా మార్చుకోవడం తప్ప గతాన్ని తవ్వడం తప్ప దేశానికి తానుఏం చేశారో చెప్పలేని దుస్థితి. ఒక సామాన్యుడు దేశ ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తెలిసిన వాడుగా దేశాన్ని పాలిస్తారని ప్రజలు భావించారు. ప్రభుత్వాలు ఉన్నది ప్రజల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికా? లేక వారి జీవన ప్రమాణాలు పణంగా పెట్టి ఆదాయం సమకూర్చుకోవడానికా? నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు మంటలు మండుతున్నాయి.ఆ మంటల్లో సామాన్య,మధ్య తరగతి ప్రజల జీవితాలు మగ్గిపోతున్నాయి. ఒకవైపు పడిపోతున్న నిజ ఆదాయాలు, మరోవైపు ఆకాశాన్ని అంటుతున్న ధరలతో అసంఖ్యాక అభాగ్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. మోడీపాలనకు ముందు వంటగ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1175 అయింది. పెట్రోలు రూ.70 నుండి రూ.110కి, డీజిల్ రూ.55 నుండి రూ.97కు, వంటనూనె రూ.83 నుండి రూ. 175కు పెరిగి పోయాయి.ఈ ధరాభారం మోయలేక సామాన్యుల నడ్డి విరుగుతున్నది. డీజిలు,పెట్రోల్ ధరలు పెరగడంతో వ్యవ సాయ అనుబంధరంగాలు పూర్తిగా దివాలా తీశాయి. రైతులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. కాంగ్రెస్ కన్నా తాము విలక్షణమైన రాజకీయ పక్షంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ కాంగ్రెస్ కంటే ఎక్కువగా రాజకీయాల్లో మునిగితేలారు. దేశ ప్రజాస్వామ్యానికి చీకట్లు కమ్ముకొన్నాయి.నాసిరకం నాయకత్వం దేశానికి పెనుప్రమాదంగా పరిణమించింది. కావునా ఇటువంటి పరిస్థితుల్లో దేశాన్ని ముక్త్ భారత్ చేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పుడే దేశ సమగ్రాభివృద్ధికి బాటలు పడగలవు. ●

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఘన విజయానికి ప్రతీక నూతన సన్సద్ భవన్



**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త**

భారత పార్లమెంటు నూతన భవనం మే 28న ప్రారంభమవుతోంది. 1927 లో నిర్మించిన ప్రస్తుత సన్సదధ భవన్‌కు సమీపంలోని సెంట్రల్ విస్తాలో నిర్మించిన కొత్త భవనంలో పార్లమెంటు ఉభయసభలు రాజ్యసభ, లోక్‌సభ కార్యకలాపాలు ఇక కొనసాగుతాయి. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటును పొరపాటున ఇప్పటికీ చాలా మంది ప్రపంచంలోని పార్లమెంట్లకు మాతృక అని భావిస్తారు. అసలు విషయం ఏమంటే ప్రఖాత బ్రిటిష్ రాజకీయవేత్త, సంస్కర్త జాన్ బ్రయిట్ 1865 జనవరి 18న బర్మింగ్ హామ్ నగరంలో ప్రసంగిస్తూ ఇంగ్లండ్ ప్లామెంటరీ ప్రజాస్వమ్యం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇంగ్లండ్ ఈజ్ ద మదర్ ఆఫ్ పార్ల మెంట్స్ అని అభివర్ణించారు. ప్రాతినిధ్య పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంచుకుని, ఆచరణలో అనుసరిస్తున్న అన్ని దేశాలకు మోడల్ ఇంగ్లండ్ అనే అర్థంలో జాన్ బ్రయిట్ అలా మాట్లాడారు. కాని, యునైటెడ్ కింగ్ డమ్ రాజధాని లండన్‌లోని వెస్ట్ వినిస్టన్ అభిప్రతంలో ఉన్న బ్రిటిష్ పార్లమెంటు భవనాన్ని (అంటే అందులో సమావేశమవుతూ పనిచేసే పార్లమెంటు ఉభయ సభలు హౌస్ ఆఫకామన్స్, హౌస్ ఆఫ్ లార్డ్స్) అన్ని దేశాల పార్లమెంట్లకు మాతృక లనే భావనతో కొందరు బ్రయిట్ లన్న మాటలను వాడుతుంటారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పార్లమెంటు చరిత్రను ఒకసారి గుర్తు చేసుకుందాం. 1707-1800 మధ్య లండన్‌లోని ఈ పార్లమెంటు గ్రేట్ బ్రిటిష్ పార్లమెంటు ఉభయసభలు సమావేశమవుతుండడం వల్ల బ్రిటిష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థను వెస్ట్ మినిస్టర్ మోడల్ అనిక కూడా పిలుస్తారు. గతంలో రెండు సార్లు అగ్ని ప్రమాదాల్లో మిగతా 7లో

## అల్లం అప్పారావుకు నివాళులు అర్పించిన మంత్రి గుడివాడ



7లో

## గడపగడపకు వెళ్ళి అవ్వా తాత అన్నదమ్ములను మనసార అలుముకున్న డిప్యూటీ సీఎం బూడి

**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త**

చీడికాడ మండలంలోని దండి సురవరం గ్రామంలో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీరాజ్ మంత్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని కృష్ణాలయంలో పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలో 2,76,10,347/-కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. భారత రత్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరైన దారి లేకపోవడంతో సరైన దారి ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచన చేశారు. మరో అంగన్వాడీ కేంద్రంలో పరిసరాల ఫ్లోరింగ్ నిర్మాణానికి లక్షరూపాయలు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలో గర్భిణీ మహిళలకు ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని ఆమెను ఆశీర్వదించారు. గ్రామంలో 426 నివాసాలకు సందర్శించి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. పలు రకాల ఆరోగ్య సమస్యలతో మంచానికే పరిమితిమైన వారిని మంరతి స్వయంగా వారి చెంతచేరి వారికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని మాటిచ్చారు పలువురికి ఆర్ధిక సహాయం చేసే దాతృత్వం చాటుకున్నారు. గ్రామంలో జల్ జీవన్‌మిషన్ పథకం ద్వారా 97.88లక్షల రూపాయాలలో ఇంటింటికి 540మంచి నీటి కుళాయిలు త్వరితగతిన ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా 40వేల లీటర్ల మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జగనన్న ఇళ్ళు స్థలాలో భాగంగా 89మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు



చేశారు. విద్యుత్ డ్రైనేజీ, సిసి రోడ్లకు మరమ్మత్తులకు పట్ల గ్రామస్థుల మంత్రికి వినతి చేయగా వాటి ఆధునీకరణకు 20లోల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రాధమిక వ్యవసాయ సహాకార సంఘ కార్యాలయం భవనాన్నిప్రారంభించిన డిప్యూటీ సీఎంమిగతా 7లో

## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై
## చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



7లో

## 6.6 కోట్లకు స్థాయి సంఘం ఆమోదం



**గోపాలపట్నం, మే 25, ప్రభాతవార్త**

మహా విశాఖ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశంలో గురువారం 6.61 కోట్ల రూపాయల ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పనులకు ఆమోదం తెలిపారు. కమిటీ ఛైర్‌పర్సన్ మిగతా 7లో

## వాలంటీర్లు సంక్షేమ వారధులు

**ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు**




**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త**

మరొకసారి వైసీపీ ప్రభుత్వం వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయితే గ్రామ వాలంటీర్లు భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అయిపోతుందని యలమంచిలి శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు మిగతా 7లో

# మెరగైన సేవలు అధునాతన కేథ్‌ల్యాబ్ ప్రారంభం



**-గుండె జబ్బుల చికిత్సకు జిమ్‌సర్ ఆసుపత్రి**

**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త**

గుండె జబ్బుల చికిత్సకు జిమ్‌సర్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అధునాతన కేథ్‌ల్యాబ్ ప్రారంభించారు. నామ మాత్రపు రుసుముతో సామాన్యులకు వైద్యసేవలను అందిస్తున్న గీతం ఆసుపత్రి (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్ అండ్ రీసెర్చి) తాజాగా హృద్రోగులకు మెరుగైన సేవలను అందించడానికి గాను అత్యాధుఇనక కేథ్ ల్యాబ్‌ను (కేథరైజేషన్ ల్యాబోరేటరి) ఏర్పాటు చేసింది. అన్ని రకాల గుండె జబ్బులకు చికిత్స అందించే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో కోట్లాది అనుబంధంగా గల జిమ్‌సర్ ఆసుపత్రికు అనుబంధంగా గల జిమ్‌సర్ ఆసుపత్రిలో సదుపాయాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ గురువారం అపోలో ఆసుపత్రి కార్డియాలజి విభాగం నిపుణులు డాక్టర్ బారువాతో కలిసి ప్రారంభించారు గీతం భోధన ఆసుపత్రిలో పిజి వైద్య విద్యను అభ్యసించే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంతో పాటు సామాన్యులు కూడా గుండె జబ్బుల చికిత్సకు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్ళ నవసరం లేదని ఆయన పేర్కొన్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అంతర్జాతీయ ప్రమాణాలతో జిమ్‌సర్ ఆసుపత్రి గుండె జబ్బులకు చికిత్స అందిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ బారువా మిగతా 7లో



ప్రముఖ విద్యావేత్త జేఎన్టీయూ ప్రధమ వైస్ ఛాన్సలర్ ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అల్లం అప్పారావు మృతి చెందిన నేపధ్యంలో గురువారం ఆయన స్వగృహం నుందు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అల్లం అప్పారావు కు నివాళులు అర్పించారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## అల్లం అప్పారావుకి
## మాజీ మంత్రి గంటా ఘన నివాళి



7లో

# మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం!



7లో

**ఇంట్లో అలిగి వెళ్లిన బాలికను కారెక్కించి అఘాయిత్యం -పిదప బాలికను ఓ మహిళకు అప్పగించిన వైనం... -మరో ముగ్గురిని ప్రోత్సహించిన మహిళ -గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు -పోక్సో కేసు నమోదు -పోలీసుల అదుపులో ఎనిమిది మంది...?**



7లో

## సైబర్ నేరస్తుల ఉచ్చులో
## విద్యావంతులు

**సైబర్ కేసులపై సీపీ త్రివిక్రమ వర్మ స్పెషల్ ఫోకస్ -ఢిల్లీకి ఏడుగురితో కూడిన ప్రత్యేక బృందం -ముగ్గురు సైబర్ నేరస్తుల అరెస్ట్ - ట్రాన్సిట్ వారెంట్‌పై విశాఖకు తరలింపు**

## పాడేరులో భారీ ఎత్తున ఆక్రమణలు తొలగింపు

**పట్టణంలో డ్రైనేజీలు ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం -ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆక్రమణలు తొలగింపులు -ఉద్రిక్తత వాతావరణంలో ఆక్రమణలు తొలగింపు -ముందస్తు సమాచారం లేదంటూ చిరు వ్యాపారులు లబోదిబో -విధ్వంసంగా ఉన్న అంబేద్కర్ సెంటర్, కాంప్లెక్సు రోడ్డు -పాడేరు పట్టణం రూపురేఖలు మారిన దృశ్యం**



11లో

## వ్యాక్సినేషన్ నియమ నిబంధనలు పాటించాలి

**నిబంధనలు ప్రకారం సంబంధిత జిల్లా కలెక్టర్ పూర్తి బాధ్యత తీసుకోవాలి -నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి -ముఖ్య కార్యదర్శికి లేఖ రాసిన జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుడు**

**విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త**

పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సంబంధింత జిల్లాలలో కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని అని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ధేశించిన నియమనిబంధనలు కచ్చితంగా పాటించాలని పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి లేఖ రాసిన జాతీయ మైనార్టీస్ కమిషన్ సలహాదారుడు యం అర్షద్ ఆయుబ్ ఖాన్ గతంలో అవగాహన లోపాల వలన రోడ్లపై మసీదు ఆవరణలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇటువంటి తప్పిదాలు జరుగకుండా భారత ప్రభుత్వం 2023హజ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను నేరుగా సంబంధిత జిల్లాలలో ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి హజ్ యాత్రికులకు పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వాటికి పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ అవగాహన లోపాల వలన కొన్ని జిల్లాలలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రిలలో నిర్వహించాల్సిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఇతర ప్రదేశాలలో నిర్వహిస్తున్నారని ఇమినైజేషన్ ఎస్ఓపి ప్రక్రియను పాటించడం లేదని, పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## ఫారెస్టు అధికారులు కనుసైగల్లో
## అక్రమ కలప వ్యాపారం

**అక్రమ సంపాదనలతో కోట్లకు పడగలెత్తిన వ్యాపారులు -పర్మిట్లు లేకుండానే అడవి దుంగలు మిల్లుల్లో కోతకోస్తున్న వైనం -చోద్యం చూస్తున్న ఫారెస్టు అధికారులు -టాక్సుఎగ్గొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి -లక్షల్లో దోచుకుంటున్న ఫారెస్టు కలపకోత వ్యాపారులు**



7లో

## ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్

### మహానాడు అత్యధికంగా తరలివెళుతున్నాం-వంగలపూడిఅనిత



పాయకరావుపేట, మే 25 ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా గర్వంగా చెప్పుకునే మహావ్యక్తి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మేమందరం ఉండటం ఎంతో ఆనందదాయకంగా టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత అన్నారు. మహానాడు కార్యక్రమం మంచి సుదినంగా చెప్పారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా నలుదిక్కులా చాటిచెప్పిన మహోన్నత ఆశయాలు పుణికిపుచ్చుకున్న నందమూరి తారకరామారావు అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను వేడుకగా మహానాడు జరుపుకోవడం అదృష్టంగా చెప్పారు. ప్రతిఏటా జరిగే మహానాడుకు పాయకరావుపేట నియోజకవర్గంనుండి శ్రేణులంతా అత్యధికంగా ముందుకు సాగడం సంతోషకరంగా ఉందన్నారు. మహానాడుకు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న కార్యకర్తలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. రాష్ట్రానికి దిక్కు తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు సియం అయితేనే రాష్ట్రం బాగుపడతాదన్న ఆశాభావాలను అనిత వ్యక్తంచేసారు.

## మాజీఎమ్మెల్యే అనిత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

పాయకరావుపేట, మే 25 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మంగవరంరోడ్ దాసరిగున్నయ్యశెట్టి కళ్యాణమండపంలో గురువారం తెలుగుమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత ఆధ్వర్యంలో ఉచితకంటివైద్యమెగాశిబిరంలో ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి వందనసమర్పణగావించారు. అనంతరం ప్రారంభమైన ఈశిబిరంలో కంటిపరీక్షలతో న్యూరోకేర్, ఫిజియోథెరఫీ సంభందిత డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారు. పెద్దఎత్తున రోగులు హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వ్యాదులకు తగ్గపరీక్షలు నిర్వహించిన వైద్యులు ఇందుకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీచేసారు. ఈసంధర్భంగా మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత మాట్లాడుతూ వైద్యుని దేవుడుతో పోలుస్తారని ఎందుకంటే దేవుడు జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్థాడని అన్నారు. ఉచితంగా కంటివైద్యపరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన హైమాకంటిఆసుపత్రి వైద్యులు శివరాజప్రసాద్, న్యూరోకేర్‌వైద్యులు ప్రసాద్, ఫిజియోథెరపీ డాక్టర్ సుధీర్‌లను అనిత అభినందించారు. కంటిసమస్యలతో తల్లడిల్లే బాదితులకు హైమాకంటివైద్య డాక్టర్ శివరాజప్రసాద్ ఈతరహా సేవలను ఆరోగ్యశ్రీద్వారా నిరుపేదలకు అందించడం హర్షనీయమని వంగలపూడిఅనిత అన్నారు. ఉచితమెగాకంటివైద్యశిబిరంద్వారా 110మందికి వైద్యపరీక్షలు చేసామని వీరిలో 54మందికి కంటిఆఫరేషన్‌లు అవసరంగా గుర్తించినట్లు హైమాకంటివైద్యులు శివరాజప్రసాద్ తెలిపారు. వీరందరికి పాయకరావుపేట పట్టణ హైమాకంటి సూఫర్‌స్పెషాలటీ ఆసుపత్రి వద్ద ఆఫరేషన్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆఫరేషన్‌లు చేయించుకునేవారు ఆరోగ్యశ్రీకార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. శివరాజప్రసాద్ సేవలను అభినందిస్తూ మెమొంటో అందచేసి అనిత సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపిమండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, ఆకేటిశాంతి, రమాకుమారి, కురందాసుశివ, జూరెడ్డిప్రసాద్, గారాకృష్ణప్రసాద్ బొందుకాశీవిశ్వనాదం, కంకిపాటివెంకటేశ్వరరావు, పల్లావిలియంకేరి, పద్మా, గిరిధర్, చింతకాయలరాంబాబు, వేములపూడిఅప్పారావు, గుల్లానాగరాజు, చిక్కాలశ్రీను, చిరుకూరిపేర్రాజు, పెన్నింటిసూరిబాబు, కీర్తిసీతారామ్, గంపలచినరాజు. ముంజులూరిదుర్గాప్రసాద్, బుద్దాలశ్రీను, ఆది, సన్యాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 29న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి-అప్పలరాజు



నక్కపల్లి, మే 25 ప్రభాతవార్త

జాతీయగ్రామీణ ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారానికి ఈనెల 29వతేదీ అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండలంలో పలుగ్రామాల్లో ఉపాధికూలీలతో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అనకాపల్లి జిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు ప్రచారం నిర్వహించారు. ఈసంధర్భంగా గ్రామాలలో జరిగిన కూలీల సమావేశంలో అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాదిపథకాన్ని నిర్వీర్యం చేసేవిధంగా చట్టంలో ఉన్న సదుపాయాలను తగ్గించేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. దీన్ని కూలీలు అందరూ వ్యతిరేకించాలని ఉపాధిహామీపథకానికి బడ్జెట్‌లో 2లక్షలకోట్లు నిదులు పెంచాలని, సంవత్సరానికి 200రోజులపని, రోజువేతనం 600రుపాయలు చెల్లించాలని డిమాండ్‌చేసారు. గతంలో మాదిరిగా 30శాతం వేసవిఅలవెన్సు మంచినీరుకు పార, గునపంలకు తట్టలకు డబ్బులు, నీడకు టెంట్లు మెఢికల్‌కిట్లు, మజ్జిగపంపిణీ చేయాలని పాతపద్ధతిలో పనులు నిర్వహించాలని ప్లేసిప్పులు ఇచ్చి ప్రతివారం పేమెంట్లు చేయాలని తదితర డిమాండ్లతో జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధికూలీలకు పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లాకమిటీసభ్యులు ఎంనానాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిశిబిరం రికార్డులు పరిశీలించిన కార్యదర్శి

నక్కపల్లి, మే 25 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుశాఖా గ్రంధాలయంలో గురువారం వేసవివిజ్ఞాన శిబిరం పనితీరు, రికార్డులను ఉమ్మడిజిల్లాల గ్రంధాలయసంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీచేసారు. వేసవివిజ్ఞానశిబిరం నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాలు తదితర రికార్డులను పరిశీలించి సంతృప్తివ్యక్తంచేసారు. నక్కపల్లి చినదొడ్డిగల్లు, ఉపమాక,అగ్రహారం గ్రంధాలయ భవనాలు మరమ్మత్తులు చేపట్టడానికి ప్రతిపాదన ఉందన్నారు. వేసవివిజ్ఞాన శిబిరం శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి గ్రంధాలయాధికారి కెజనార్ధన్‌కి అభినందించారు.

## అనిత ఆధ్వర్యంలో చింతకాయల జన్మదిన వేడుకలు



పాయకరావుపేట, మే 25 ప్రభాతవార్త

టిడిపి మాజీమండలపార్టీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు చింతకాయలరాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రతెలుగుమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత చేతులమీదుగా కేక్‌కట్‌చేసి రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాంబాబు సుఖసంతోషాలతో ఉండాలని అనిత ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిడిపిమండల, పట్టణశాఖ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను, రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, వేములపూడిఅప్పారావు, విలియంకేరి, కంకిపాటివెంకటేశ్వరరావు, గుల్లానాగరాజు, పెదిరెడ్డిపండు, దువ్విశ్రీను పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎలమంచిలిలో పిడుగులతో భారీవర్షం



ఎలమంచిలి, మే 25 ప్రభాతవార్త

ఎలమంచిలిలో గురువారం పిడుగులతో భారీవర్షం కురిసింది. భీకరంగా ఉరివిన పిడుగుల శబ్ధాలకు ప్రజలు భీతిల్లి పోయారు. ఉదయం 1 గంటవరకూ తీక్షణంగా ఎండకాసింది. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులుకారణంగా ఉన్నట్లుండి ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో ప్రాంతప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కురిసిన వర్షంనకు ఎక్కడనీరు అక్కడ నిలిచిపోయింది. లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. గాలికిచెట్లు ఊగడంతో ఎక్కడపడిపోతాయోనన్న భయం ప్రజలను వెంటాడింది. కురుస్తున్న వర్షానికి బైటకు రాలేని పరిస్థితులలో ఇళ్ళల్లోనే తలదాచుకున్నారు.



## రైతు భరోసా రాని కొండపోడు రైతులు నమోదు చేసుకోవాలి : ఏఓ రమేష్ నాయుడు

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో రైతు బరోసా లబ్ధి పొందకుండా ఉన్న కొండపోడు సాగు చేసే రైతులు సంబందిత సచివాలయానికి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు తెలిపారు. పోడు పట్టా మ్యాప్, ఆధార్, బ్యాంక్ ఖాతా, పోన్ నెంబరుతో వెళ్ళి నమోదు చేయించుకోవాలని ఏఓ తెలియజేస్తున్నారు

## కిడ్నీ సమస్యతో వైద్యసేవలు పొందుతున్న గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులను పరామర్శించిన పోలీసులు

రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిలో గురువారం కిడ్నీ సమస్యతో వైద్యసేవలు పొందుతున్న గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావును జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ తమ సిబ్బందితో వెళ్ళి రామారావును ఫలాలను అందించి పరామర్శించారు. రామారావుకు అందిస్తున్న వైద్యసేవలుపై వైద్యాధికారిణి డా.సుజిని ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. అత్యవసరమైతే తమ సిబ్బంది ప్రక్కనే అందుబాటులో ఉంటారని ఎస్ఐ వైద్యాధికారిణికి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.షరీప్, హెడ్‌కానిస్టేబుల్‌లు విశ్వా కిషోర్, కేశవ్, గంగాధర్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## వంతెన గోడ కూలి రాకపోకలకు అంతరాయం : పోలీస్‌ల భద్రతా చర్యలు



రాజవొమ్మంగి, మే 25, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో 100 సం. చరిత్ర గల వంతెన గోడ కూలడంతో గురువారం సాయంత్రం ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వైపు వెళ్ళే బారీ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ తమ సిబ్బందితో వంతెన ప్రాంతానికి చేరుకుని వాహన రాకపోకలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు వారు ప్రొక్లయిన్‌తో వంతెన గోడ పుననిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీప్, కానిస్టేబుల్ కిషోర్, ప్రసాద్‌రెడ్డి, వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ స్థానికులు పాల్గొని ప్రయాణికులు పాల్గొన్నారు.

## విద్యావికాశానికి విజ్ఞాన శిభిరం

గొలుగొండ మే 25, ప్రభాతవార్త



వేసవి విజ్ఞాన శిభిరం విద్యా వికాశానికి తోడ్పాటుగా నిలుస్తుదని వక్తలు అన్నారు. గొలుగొండ గ్రందాలయంలో 18వరోజు కోనసాగుతున్న వేసవి విజ్రాన శిభరంను పలువురు సందర్పించి విద్యార్ధులకు పుస్తక పఠనంపై అవగాహన కలిగించారు. కంబైండ్ స్థడీలో ఒకరికి ఒకరు తమ సందేహాలను వ్యక్తపరచుకోనే అవకాశం ఉంటుదన్నారు. అలాగే మఖ్యంగా గ్రందాలయాల్లో చరిత్రను తెలియజేసే విజ్ఞాన దీపికలు ఉంటాయని వాటిగూర్చి అధికారి తెలియజేయాలన్నారు. చిట్టికథలు,పురాణగాదలే తెలుసుకోవాలన్నారు. అనతరం శిబిరంలో విద్యార్దులకు బుక్‌రీడింగ్‌తో పాటు,డ్యాన్సు కాంపిటేషన్ నిర్వహించారు. తమ విజ్రానాన్ని పెంపోందించుకోవాలని విద్యను అభ్యసించే విధానం అవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ అధికారి రాజుబాబు,విద్యార్ధులు పాల్గోన్నారు.

## వర్షానికి తోడు ఈదురు గాలులు..ప్రధాన రోడ్డు తెగిపడిన చెట్లు..

గొలుగొండ మే 25, ప్రభాతవార్త



గురువారం మద్యాహ్నం కురిసిన వర్షానికి భారీ ఈదురు గాలులు తోడుకాండంతో చెట్లు తెగిపడి విధ్యులైన్లు నేలకు వరిగాయి. చినుకులకు భారీగాలులు జతకట్టడంతో ప్రధాన రహదారిలో జానకిరామపురం నర్సింగపల్లి గ్రామాల మద్య తాడిచెట్లు విరిగా రాకపోకలు నిలిచిపోయాయి. విధ్యుత్ స్థ ంబాలు విరిగి వైర్లు మెత్తం నేలపై పడ్డాయి. అలాగే జోగంపేట నుండి సాలికమల్లవరం వెళ్ళే రోడ్డులో స్థంబాలు విరిగిపోవడంతో విధ్యుత్ సరఫరా నిలిచింది. గింజర్తి,పప్పుశెట్టిపాలెం గ్రామాలో ఇదే పరిస్థితి ఏర్పడింది. దీంతో విధ్యుత్ అధికారులు అప్రత్తంగా వ్యవహరించి కోన్ని గ్రామాలో లైన్లు సరిచేసారు. మరికోన్ని గ్రామాల్లో పనులు కోనసాగిస్తున్నారు. రోడ్లుపై పడినచెట్లును పోలీస్ సిబ్బంది జోగ్యం చేసుకోని తోలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేపారు.

## హమాలీల అందోళన

గొలుగొండ మే 25, ప్రభాతవార్త



జిసిసి గోదాముల వద్ద దిగుమంతి ఏగుమతి చేస్తున్న హమాలీ కూలీలు అంధోళన చేపట్టారు. పాడేరు,రంపచోడవరం డివిజన్‌లో పనిచేస్తున్న హమాలీలు గురువారం కృష్ణాదేవిపేట జిసిసి గోదాములు వద్ద నల్ల భ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసారు. గత 13నెలలుగా ఏరియల్సు అందడం లేదని తమ కష్టాలను గుర్తిం వుంటనే తమకు అందాల్సి అల్వెన్సు ఇవ్వాలని సంఘం అధ్యక్షుడు అగుడు సీతయ్యనాయుడు డిమాండ్ చేసారు. ఏన్ని సార్లు విన్నవించినా ఏరియల్సు విడుదల చేయలేదన్నారు. అలాగే పెండిగ్‌లో ఉన్న సమస్యలను తక్షణం పరిస్కారం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తానారి రాజు, చల్లా అశోక్‌కుమార్,సన్యాసినాయుడు,సత్తిబాబు,నాగేశ్వరరావు,రమణ,రాజ్‌కుమార్,సతీష్,నారాయణమూర్తి పాల్గోన్నారు.

## ఇది మండపమా.. లేక మందుబాబులకు అడ్డానా?

### అధికారులకు తెలియకుండానే మందుబాబులు లోపలకు ఎలా వెళ్లారు-ప్రశ్నిస్తున్న స్థానికులు



చోడవరం, మే 25, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని స్థానిక పూర్ణ సినిమా ధియేటర్‌కు సమీపంలో వున్నటువంటి శ్రీ నూకాంబికా కల్యాణ మండపంలో వికృత దృశ్యాలు కనిపించాయి. స్థానిక వార్డుమెంబరు నేమాల ధనలక్ష్మి స్థానిక వార్డు ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మండపంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని కోరారు. క్యాంపు ఏర్పాటులో భాగంగా మండపం తెరిచాక మండపం గదుల నిండా మందు సీసాలతో కవర్లతో చెత్తబుట్ట కన్నా అధ్వాన్నంగా కనిపించింది. దీన్ని చూసిన చోడవరం సిపిఐ మండల కార్యదర్శి నేమాల హరి, పరిసర ప్రాంత ప్రజలు పంచాయతీ వారిని ప్రశించగా వారు తమకు ఏమీ తెలియదని చెప్పారు. బయటకు మండపంలా కనించినా మండపం లోపల మాత్రం మందుబాబులకు అడ్డాగా మారడం చూసిన ప్రజలు అధికారులకు తెలియకుండా మందుబాబుల ఆటలు సాగుతాయా అని ప్రశ్నించారు. సీపీఐ మండల కార్యదర్శి నేమాల హరి మాట్లాడుతూ ఇటువంటి పనులకు నిలయంగా మారకూడదనే ఉద్దేశ్యంతో మొదట్లో చాలా సార్లు హెచ్చరించామన్నారు. ఆయినా అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఇకనైనా ఇలాంటి పనులకు కాకుండా అందరికీ ఉపయోగపడే విధంగా నిర్వహిచాలంటే మండపం బాధ్యతను స్థానిక వార్డు మెంబరు నేమాల ధనలక్ష్మికి అప్పగించాలని కోరారు.

## 10వేల విక్రయాల మార్కును అధిగమించిన ఎంజి మోటార్

ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త

ఎంజిమోటార్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన జడ్ ఎస్

ఇవి భారతదేశంలో 10వేల విక్రయాల మార్కును అధిగమించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రారంభించినప్పటి నుండి ఎంజడ్‌ఎస్‌ఈవి భారతదేశపు మొట్టమొదటి స్వచ్ఛమైన - ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్‌మ, ఎస్యూవి భారతదేశంలోని ఈవి ఔత్సాహికులలో ప్రముఖ గ్రాన్-ప్లేట్‌గా మారిందన్నారు. జడ్ ఎస్‌ఈవి 6 ఛార్జింగ్ ఎంపికలతో వస్తుందిని ఇది 176 పిఎస్ యొక్క అత్యుత్తమ పవర్‌ను అందించే కొత్త శక్తివంతమైన మోటార్‌తో అమర్చబడిందని, కేవలం 8.5 సెకన్లలో 0 నుండి 100 కిమీ గంటకు వేగాన్ని అందుకుంటుందని ప్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ ఎస్యూవి ప్రిస్మాటిక్ సెల్ బ్యాటరీతో ఇది మెరుగైన శ్రేణి మరియు లైఫ్ ను అందించే అధిక శక్తి సాంద్రతను కలిగి ఉంటుందన్నారు.

## ఢిల్లీలో రాజ్యాంగ ప్రతులను కాల్చిన వారికి అదే రాజ్యాంగం విధించిన శిక్ష

జగదాంబ, మే 25, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం చిరకాలం జీవించాలి న్నిటి రోజు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాజ్యాంగవ్యతిరేక శక్తులకు కనువిప్పు కలిగేలా చేసింది న్యాయస్థానం, న్యాయమూర్తులకు డిహెచ్‌పిఎస్ తరుపున దన్యవాదాలు . ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యాంగాన్ని తగులబెట్టిన వ్యక్తి దీపక్‌గౌడ్‌ను దేశద్రోహిగా కోర్టు ప్రకటించి భారత పౌరసత్వాని రద్దుచేయడం విశేషం. టెర్రరిస్టుల కంటే తొమ్మిది రెట్లు తీవ్రమైన నేరమనికోర్టు పేర్కొంది. అందుకే అలాంటిచర్యలని ఏ భారతీయుడైనా చేసే ముందు, చేయించే ముందు వెయ్యిసార్లు ఆలోచిస్తాడు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే దుర్మార్గులందరికిఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. న్యాయస్తానం, న్యాయమూర్తులకు చాలా ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ అనుచరులంతా ఈ పోస్టని వీలైనంత ఎక్కువ మందికి షేర్‌చేసి రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు కనువిప్పు కల్గించాలన్నారు.

## జివిఎంసిలో కారుణ్య నియామకాలు

గోపాలపట్నం, మే 25, ప్రభాతవార్త



మహావిశాఖ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పొరుగు సేవ పారిశుధ్య కార్మికులుగా 77 మందిని కారుణ్య నియామక నియమావళిలో భర్తీ చేసేందుకుగాను జిల్లా కలక్టరు, అప్కాస్ ఛైర్మెన్‌కు నివేదిక పంపినట్టు సంస్థ కమీషనరు సిఎం.సాయికాంత్ వర్మ గురువారం ఒక పత్రికా సమావేశంలో వెల్లడించారు. కారుణ్య నియామక నియమావళిలో భాగంగా 482 మంది కార్మికులను నియమించుకునేందుకు గాను గత సంవత్సరం డిసెంబరులో నోటిఫికేషన్ జారి చేసినట్టు తెలిపారు. మొత్తంగా 5217 ధరఖాస్తులు అందాయన్నారు. అయితే జివిఎంసిలో విధులు నిర్వహిసూ మరణించిన కార్మికులపై ఆధారపడిన అభ్యర్ధులకు ప్రాధాన్యత నివ్వాల్సిందిగా మేయర్ రూలింగ్ ఇచ్చారని, ఆ మేరకు 146 మంది కుటుంబ సభ్యులు ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారిలో అన్ని వివరాలు సమర్పించిన 77 మందిని గుర్తించి వారి నియామకం కొరకు జిల్లా కలక్టరుకు నివేదిక పంపామన్నారు.

**జీవిత భీమా కల్పన:**

క్షేత్ర స్థాయి ఉద్యోగులకు ఆర్ధిక ప్రయోజనం చేకూరేలా భీమా సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు కమీషనరు తెలిపారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా మోజన పథకంకు అర్హులైన వారికి 436 రూపాయలు, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకము కింద 20 రూపాయలు జివిఎంసి భరిస్తుందన్నారు. దీంతో జీవిత భీమా 2 లక్షలు, ప్రమాద భీమా 2 లక్షల రూపాయలు వర్తిస్తుందని పేర్కొన్నారు.

## మనస్థాపంతో మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య

విశాఖ క్రైం - ప్రభాతవార్త



మనస్థాపంతో ఓ మహిళ ఉరి వేసుకుని ఉసురు తీసుకుంది. పోలీసులు సమాచారం మేరకు గ్రంధి కృష్ణారావు (71) తన భార్యతో కలిసి దండు బజారు ఎస్.ఎస్. ప్లాజాలో నివాసం ఉంటున్నారు. గత కొద్ది కాలం క్రితం తన కుమారుడు అనారోగ్యంతో చనిపోయాడు. దీంతో అతని భార్య అయిన గ్రంధి పార్వతి దేవి (64) కూడా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వచ్చింది. ఈ మేరకు బుధవారం రాత్రి 10 గం. నుంచి గురువారం ఉదయం ఏడు గంలకు ఇంట్లో ఫ్యాన్ ఉక్కుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయింది. తనకు గల అనారోగ్యం వలన అలాగే తన కొడుకు చనిపోయాడని మనస్థాపంతో తన భార్య ఆత్మహత్య చేసుకుందని భర్త ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశారు. ఫోర్త్ టౌన్ ఉమెన్ ఎస్సై పి.లక్ష్మి శవ పంచనామా జరిపించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భర్తకు అప్పగించారు.

## ఈనెల 31న అమ్మవార్ల తొలిదర్శనం ప్రారంభం

గాజువాక, మే25, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో గత 20ఏళ్లగా ఉన్న ముగ్గురమ్మవార్ల ఆలయాల పున: స్ధార ప్రతిష్టా మహోత్సవాలు ఈనెల 29, 30, 31వ తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తుంగ్లాం గ్రామాభివృద్ధి యువజన సేవా సంఘం ప్రతినిధులు గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఆలయ పున: నిర్మాణానికి గ్రామస్థులంతా కొంత ఆర్ధిక సాయం చేశారని కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పర్యవేక్షణలో కేవలం 90రోజుల్లోనే ఆలయ పున: నిర్మాణాలు జరిగాయని చెప్పారు. ఆలయాల నిర్మాణ శిల్పి యర్రా రాముచే సుందరంగా నిర్మాణం అయిందన్నారు. 29వ తేదీన శృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు, ప్రవచన నిధి బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రిచే దేఊవీ వైభవం పై ఆధాత్మిక ప్రవచనాలు సాయింత్రం 6గంటల నుండి ఉంటుందని, అలాగే 30వ తేదీ మంగళవారం సాయింత్రం 6గంటల నుండి ఏ గ్రేడ్ టీవీ అండ్ రేడియో ఆర్టిస్ట్ విజయనగరం శ్యామ్ నీలాద్రిరావుచే భక్తి సంగీత విభావరి, 31వ తేదీబుధవారం ఉదయం 8.15నిలకు కుర్తాళం పీఠశజ్కరాచార్య విశాఖ శ్రీ లలిత పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి చేతుల మదుగా యంత్ర స్ధిర ప్రతిష్ట విగ్రహావిష్కరణ జరుగుతుందని రమ్యానంద భారతీ స్వామి కూడా పాల్గొంటారని తెలిపారు. మూడు రోజుల పాటూ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలతో పాటూ అల్పాహారం, అన్నసమారాధన ఏర్పాటు చేసామని పరిసర ప్రాంత భక్తులంతా పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని గోవిందరెడ్డి కోరారు. కార్యక్రమంలో నావాన సింహాచలం, కొల్లి అప్పలరెడ్డి, కొల్లి కుంచారావు, సలాది అచ్చిబాబు, మజ్జి రాజు, వాకాడ రామిరెడ్డి, పెట్లు అర్జున్, బల్లంకి అప్పారావు, కాకి రామిరెడ్డి, గిడుతూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాతయ్యపాలెం బంగారమ్మ అమ్మవారి పండగ



గాజువాక, మే25, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. వేకువ జాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తు లు అమ్మవారిని దర్శించి మొక్కులు



చెల్లించుకున్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయి డైరక్టర్ బోగాది సన్యాసిరావు, ఇతర గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## ఆటో కార్మికులపై ఫైన్లు మోత అపాలి ఆటో కార్మికుల యూనియన్ డిమాండ్




ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త

ఆర్టీవో అధికారులు ఆటో కార్మికులపై గత మూడు నెలలుగా అక్రమ దాడులు చేస్తూ భారీ పెనాల్టీలు వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఆరిలోవ జోన్ ఆటో కార్మికుల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులపై 5వేల నుండి 25వేల రూపాయలు వరకు భారీ పెనాల్టీలు వేస్తున్నారని, ముఖ్యంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లకు టార్గెట్లు పెట్టి ప్రభుత్వం దాడి చేయిస్తుందని, రాబోయే వాహన మిత్ర పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కూడాపెడుతుందా అని ప్రశ్నించారు. అంతేకాక ఆటోనే జీవనోపాధిగా ఎంచుకొని బ్రతుకుతున్న మాపై ఇలాంటి దాడులు అపాలని లేనిపక్షంలో ఆర్టీవో ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్‌ల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. సత్తిబాబు పెంకి, సత్తిబాబు గాడ్స్ సూరిబాబు, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో 'బడి పిలుస్తుంది'

ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో గురువారం డా॥ బి. ఆర్. అంబేద్కర్

గ్రామ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో 'ప్రభుత్వ పాఠశాలలో విద్య - భవిష్యత్తుకి వెలుగు' అనే నినాదంతో బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరై కొత్త అడ్మిషన్ కొరకు ప్రతి ఇంటికి వెళ్ళి పిల్లల తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో తమ తమ పిల్లలను జాయిన్ చేయాలని కోరారు. నాడు-నేడు కార్యక్రమంతో ప్రైవేట్ స్కూల్‌కి దీటుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని తెలియజేసి కరప్రతాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు అమ్మిరాజు, గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, కాకర గోవింద్, గడ్డం నాయుడు, నల్ల వీరబాబు, కాండ్రేగులు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, మే 25, ప్రభాతవార్త

విమ్స్ ఆసుపప్రతికి సంబంధించిన సబ్ స్టేషన్ 11కెవి

ఇందిరానగర్ ఫీడర్ నిర్వహణ, చెట్ల కొమ్మలను తొలగింపు పనులు చేపట్టనుండడంతో శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలగనుందని జోన్-3ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇందిరానగర్, విశాలాక్షినగర్, ఆదర్శనగర్, రవీంద్రనగర్, రాజీవ్‌నగర్, బీఎస్ఆర్ నగర్, తోటగరువు, హనుమంతవాక కొండ, కైలసగిరి రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌కుఅంతరాయం కలగనున్నట్లు తెలిపారు.

## గడపగడపకు వెళ్ళి అవ్వా తాత అన్నదమ్ములను మనసార అలుముకున్న డిప్యూటీ సీఎం బూడి

5వ పేజీ తరువాయి...

చైర్‌పర్సన్ నందారపు రమణబాబు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తియిన నాడు-నేడు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కురచ జయమ్మ, ఎమ్మార్వో, ఎంపిడిఓ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లం అప్పారావుకు నివాళులు అర్పించిన మంత్రి గుడివాడ

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

ప్రముఖ విద్యావేత్త జేఎన్టీయు ప్రథమ వైస్ ఛాన్సలర్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా చేసిన అల్లం అప్పారావు మృతి చెందిన కారణంగా వారి ఇంట్లో వారి మృతదేహానికి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ నివాళులర్పించారు.

## అల్లం అప్పారావుకి....

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు గురువారం ప్రముఖ విద్యావేత్త జేఎన్టీయూ ప్రథమ వైస్ ఛాన్సలర్ మరియు ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా చేసిన అల్లం అప్పారావు మృతి చెందిన కారణంగా వాకి ఇంట్లో వారి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త ఎందరికో స్ఫూర్తిదా యకమైన అల్లం అప్పారావు మరణం తనను బాధించిందని అన్నారు. అల్లం అప్పారావు కాపులు అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో కాపులకు ప్రాముఖ్యత పెరిగే విధంగా అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా తెలియజేసారన్నారు. ఈసందర్భంగా అల్లం అప్పారావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అధునాతన కేథ్‌ల్యాబ్ ప్రారంభం

5వ పేజీ తరువాయి...

మాట్లాడుతలూ గుండె జబ్బుల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విశాఖలోని గీతం బోధన ఆసుపత్రి అత్యాధునిక కార్డియాలజీ విభాగాన్ని నెలకొల్పడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గోతమ్‌రావు, జిమ్‌సర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వివిఎల్ నరసింహరావు జిమ్ సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ, గీతం కార్డియాలజీ నిపుణులు డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 6.6 కోట్లకు స్థాయి సంఘం ఆమోదం

5వ పేజీ తరువాయి...

గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో 47 అంశాలు, 15 టేబుల్ అంశాలు, రెవెన్యూ విభాగా నికి చెందిన లీజుల పొడిగింపు తదితర అంశాలను అమోదించారు. సమావేశంలో సభ్యులతో పాటు డిసి ఫణిరాం, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమీషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, మల్లయ్యనాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ పాల్గొన్నారు.

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఘన విజయానికి ప్రతీక నూతన సన్సద్ భవన్

5వ పేజీ తరువాయి...

పార్లమెంటు భవనాలు ధ్వంసం కావడం, మళ్లీ నిర్మించడం జరిగింది. లండన్ థేమ్స్ (టెమ్జ్) నది తీరాన ఉన్న పార్లమెంటు భవనాలను ఇప్పుడు మళ్లీ ఆధునికీకరించే పనిచేపడుతున్నారు. 2025లో ప్రారంభమయే సవీకరణ ఆరేళ్ల పాటు సాగుతుందని అంచనా.

**ప్రారంభం తర్వాత 100 ఏళ్లు నిండక ముందే కొత్త భవనంలోకి భారత పార్లమెంటు**

మారిన పరిస్థితులు, సాంకేతికత, పెరుగుతున్న అవసరాల దృష్ట్యా భారత పార్లమెంటు ఉభయ సభలకు కొత్త భవనం అవసరం ఏర్పడింది. 1927లో నిర్మాణం పూర్తయి నాటి ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కార్యకలాపాలతో ప్రారంభమైన ప్రస్తుత సన్సద్ భవన్ ను ఆలాగే ఉంచి దగ్గర్లో కొత్త పార్లమెంటు భవనం నిర్మించడం, ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా కొత్త సన్సద్ భవన్ ప్రారంభించడం నేడు చర్చనాయాంశాలయ్యాయి. భారత రాజ్యాంగ రచనకు వేదికగా ఉపకరించిన పార్లమెంటు భవనంలో తొలి సర్వత్రిక ఎన్నికల తర్వాత పర్లమెంటు ఉభయసభల నిర్వహణకు వీలు కల్పించారు. 1952 ఎన్నికల తర్వాత ఇప్పటి వరకూ 15మంది ప్రధానమంత్రులు (రెండుసార్లు 13 రోజులు చొప్పన ప్రధానిగా ఉన్న జీఎల్ నందాతో కలిపి), 15మంది రాష్ట్రపతులు ఈ పార్లమెంటు భవనంలో తమ విధుల్లో భాగంగా ప్రసంగించారు. 14 మంది ఉపరాష్ట్రపతులు (సర్వేపల్లి రాధాకృష్ణన్ నుంచి జగదీప్ ధన్‌ఖడ్ వరకూ) రాజ్యసభ అధ్యక్షుల హోదాలో ఎగువసభ సమావేశాలు నిర్వహించారు. అలాగే, 17 మంది స్పీకర్లు (జీవీ మావలంకర్ నుంచి ఓం బిర్లా వరకూ) అధ్వర్యంలో లోక్ సభ సమావేశాలను ఈ భవనంలోనే జరిపించారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న పాత సన్సద్ భవన్ నుంచి ఇక ఉభయ సభల సమావేశాలు, కార్యకలాపాలు కొత్త భవనంలోకి మారడం నిజంగా 21 వ శతాబ్దం మొదటి పాతికేళ్లలో గిప్ప పరిణామం. భారత రాజ్యాంగం 73 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చినప్పుడు అనేక మంది ఇతర దేశాల మేధావుల వ్యతిరేక అంచాలకు భిన్నంగా ఇండియాలో ప్రాతినిధ్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కాలపరీక్షను తట్టుకుని నిలిచింది. విజయవంతమైంది. ఈ విజయానికి నూతన సన్సద్ భవన్ ప్రతీకగా నిలుస్తుంది.

## ఫారెస్టు అధికారులు కనుసైగల్లో....

పాయకరావుపేట, మే 25 ప్రభాతవార్త

ఫారెస్టు అధికారుల కనుసైగల్లో పాయకరావుపేటలో కలప అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోందని అనకాపల్లిజిల్లా పాయకరావుపేట అక్రమ కలప వ్యాపారానికి తెరలేపి మొదటిస్థానంలో నిలిచినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పైస్థాయి నుంచి క్రింది స్థాయి వరకూ ఫారెస్టు అధికారులంతా ఏమైన అక్రమ కలప వ్యాపారాలను అక్రమ కలప దుంగలు కోస్తున్న సామిల్లుల యజమానులను ప్రోత్సహిస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫారెస్టు అధికారుల పర్మిషన్ పొందిన కలపకు దుంగలకు ప్రథమభాగంలో స్కెచ్‌తో ఒకమార్కు నెంబరు అదేవిధంగా స్టాంపు సుత్తితో మరోనెంబర్ వేయాల్సి ఉండగా ఈకలపను ఫారెస్టు పరిమితి ఉన్న కలపను గుర్తిస్తారని అయితే సామిల్లులకు తెచ్చే వ్యాపారులు ఫారెస్టు అధికారుల పర్మిషన్ పొందిన కలపతో పాటు పర్మిషన్లు లేని కలపకూడా తెచ్చి సామిల్లులకు లంచాలు ఇచ్చి అక్రమకలప కోయించుకుంటున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి కలపకోసేటప్పుడు సామిల్లు యజమానులు ఫారెస్టు అధికారి ఇచ్చిన పర్మిషన్ బుక్‌మీద ఎంత కలపకోస్తున్నామో నమోదు చేయాల్సి ఉండగా కలపకోసిన తర్వాత ఎంతకలప వచ్చిందో కూడా పర్మిషన్ బుక్ మీద నమోదుచేసి అప్పుడు కలప బైటకు పంపాల్సి ఉండగా అయితే సామిల్లులు కూడా నిభందనల ప్రకారం చేస్తే అనుకున్న లాభాలు రావనే ఉద్దేశ్యంతో దొడ్డిదారులు త్రొక్కి ఫారెస్టు అధికారులు పర్మిషన్ లేని అక్రమ కలప ఊహించని రీతిలో కోస్తున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టేకు, గుమ్మడి, నల్లమద్ది ఇతరజాతిరకాల కర్రలకు ఎక్కువ డిమాండ్ ఉండటంతో ఈ డిమాండ్ ఉన్న కర్రల పేరుతో సామిల్లు యజమానులు ఇటు ఫారెస్టు డిపార్ట్మెంట్ అధికారులు ప్రజలనుంచి తమకు వచ్చినట్లు దోచుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. పర్మిషన్‌లేని కలపను బైటకు పంపేటప్పుడు ముఖ్యంగా బొలోరో వాహనాలలో కలపను తరలిస్తున్నా రని ఈకలప అక్రమంగా తరలిస్తున్నప్పుడు ఒక్కొక్క వాహనం నుంచి ఫారెస్టు అధికారులు రూ.4వేలు వసూళ్ళు చేస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలారోజుకు 4నుండి 5వాహనాలు పాయకరావుపేటలో సామిల్లుల నుండి తరలివెళుతున్నట్లు భోగట్టా ఉండగా ఈవిధంగా ఫారెస్టు అధికారులు రోజుకు వాహనాల ద్వారా 16 నుంచి 20వేల ఆదాయం వస్తున్నట్లు తెలియ వస్తోంది. ఫారెస్టు అధికారులు సామిల్లు వ్యాపారులు చేస్తున్న అక్రమవ్యాపారం వల్ల ప్రభుత్వానికి రావలసిన లక్షలాది టాక్సు ప్రభుత్వానికి రాకుండాపోతుందని వినిపిస్తుంటే వీళ్ళే తినేస్తే ఇంక ప్రభుత్వానికి ఏంమిగులు తుందని అదిలా ఉండగా సామిల్లు వ్యాపారులు దుంగలు కోయడమే కాక దుంగలను కోయగా వచ్చిన కలపను కూడా అమ్ముకుంటూ ప్రభుత్వ లైసెన్సు లేకుండా దొంగతనంగా వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరికొంతమంది వ్యాపారులు టింబర్ డిపోలకు పర్మిషన్లు ఉన్నప్పటికీ అక్రమ కలపను దీనినే లెవు సరుకు అంటారని ఈకలపను దొంగతనంగా సీక్రెట్ ప్రదేశాల్లో భద్రపరుస్తారని ఇవన్నీ ప్రభుత్వ లెక్కల్లోకి రావు, ఇలాంటి సీక్రెట్ గొడౌన్ పాయకరావుపేట ఎలిటికోలనీలో 30కిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రక్క జిల్లాలో ఉన్న తునికి చెందిన వ్యాపారులు కూడా ఈజిల్లాలోగల ఎలిటి కోలనీలో లెవుసరుకును నిల్వలు చేస్తున్నట్లు తెలిసింది. ఈలెవు సరుకు ఎక్కడెక్కడ ఉన్నదో విషయం ఫారెస్టు అధికారులకు తెలిసినప్పటికీ వ్యాపారులతో కుమ్మక్కై వాటిపైన దాడులు నిర్వహించడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఫారెస్టు డిపార్టుమెంటులో ఉండే స్క్వాడ్ ఒక్కోసారి ఈఅక్రమకలప ఇళ్లకు తరలింపబడుతున్నట్లు ఇట్టే దగ్గరకు వెళ్లి దాడులు చేస్తున్నారని ఇదంతా ఒకపెద్దనాటకంగా ప్రచారం జరుగుతోంది. స్క్వాడ్ అధికారులకు వ్యాపారులకు ఉన్న అక్రమ వ్యాపార సంబంధం కారణంగా స్క్వాడ్ అధికారులకు సంవత్సరానికి ఇన్నిసార్లు దాడులు చేయాలని టార్గెట్. ఆటార్గెట్ పూర్తి చేయడానికి ఈఅక్రమకలప వ్యాపారులు సహకరిస్తున్నట్లు తెలిసింది. అక్రమకలప వ్యాపారులు అమ్మి మళ్ళీతిరిగి ఈవ్యాపారులే అక్రమకలప కొన్నవాళ్ళను పట్టిస్తున్నట్లు తెలిసింది. ఈవిధంగా ఫారెస్టుఅధికారులకు వ్యాపారులకు మధ్య పాయకరావుపేటలో కలప మూడుపువ్వులు ఆరుకాయలుగా అక్రమవ్యాపారం సాగుతోందని తెలిసింది. పోలీస్, ఎక్సైజ్ ఏడిపార్టుమెంట్లో లేనంత ఆదాయం ఫారెస్టుడిపార్టుమెంట్లో వారికి వస్తుందని వీరిమీద ప్రభుత్వనిఘా కూడా కొరవడిందని తెలిసింది. ఉన్నతస్థాయి అధికారులు తక్షణమే స్పందించి పాయకరావుపేటలో సామిల్లుల్లో జరుగుతున్న అక్రమ దుంగలకోతలు టింబర్‌డిపోలలో అమ్ముతున్న లెవుసరుకు సామిల్లుల్లోని పర్మిషన్లు లేకపోతే అమ్ముతున్న కలప తరలి వాటిపై ఉన్నతస్థాయి అధికారులు నిఘావేసి వాస్తవాలు వెలికితీసి టాక్సు రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## జూన్ 12లోగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ చేసుకోవాలి

మాధవధార, మే 25, ప్రభాతవార్త



జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున స్కూల్ బస్సులను ఫిట్నెస్ పరీక్షలను ఈ లోగా పూర్తి చేసుకోవాలని స్కూలు, కళశాల యాజమాన్యాలకు తెలియజేయడమైనదని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. స్కూలు, కళాశాల బస్సులలో డ్రైవర్లుకు కనీసం 5సం.లు సంబంధిత కాలనీకి అనుభవంతో పాటు 60సం.లు మించకుండా ఉండాలని డ్రైవర్లకు విధిగా కంటి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అంతేకాకుండా మెమోనెంబర్ 10236/12/2003, తేది 3.9.2003లోని నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాలని వాహనాలకు గడువులోగా ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 500 పైగా స్కూల్ బస్సులకు సర్టిఫికేట్ జారీ చేయడమైనదని తెలిపారు. స్కూల్లో, పాఠశాలలో బస్సులపై జున్ 12 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ చేయని బస్సులను సీజ్ చేయడంతో పాటుగా పాఠశాల, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోనుబడునని కాబట్టి యాజమాన్యులు ఎట్టి పరిస్థితులలో వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందిన తర్వాతనే వాహనాన్ని నడపాలని ఆయన తెలిపారు.

## మెదడుకు ముప్పు - ప్రపంచ స్కిజో ఫ్రీనియా దినముపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, మే 25, ప్రభాతవార్త



స్కిజొ ఫ్రీనియా మెదడుకు సంబంధించిన తీవ్రమైన మానసిక వ్యాధి. ఇది ఇది స్త్రీ పురుషులు ఇద్దరికీ వస్తుంది. ముఖ్యంగా 16 నుండి 30 సంవత్సరాల మధ్యలో వస్తుంది. పురుషులకు చిన్న వయసులోనే వచ్చే అవకాశం ఉంది. దీనికి వైద్యం ట్రీట్మెంట్ అవసరము. ఇందులో దీర్ఘకాలం ఇంచుమించు రెండు సంవత్సరాలు మందులు వాడాలి. ఇందులో ముఖ్యంగా ఆలోచనలు భావోద్వేగాలకు ఆటంకం కలగడము కనిపిస్తుంది. లక్షణాలు ఏమనగా లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం, అనుమానాలు, దీని మీద అవగాహన లేక పోవడం, ఒంటరిగా ఉండి నలుగురితో కలవలేకపోవడం, అందరూ తన గురించే మాట్లాడు తున్నారని ఊహించుకోవడం, ఆత్మహత్య ప్రయత్నం, ఎటువంటి స్పందన లేకుండా ఉండడం, జ్ఞాపకశక్తి లోపించడం, తను ఎవరో బెదిరిస్తున్నారు తిడుతున్నారు అని అనడం.. అనుమానం ఉన్న వారిపై దాడి చేయడం, వాడికి ఏమో చెవుల్లో మాటలు వినపడుతున్నాయని చెప్పడం, ఎక్కువగా ఆసందర్భంగా మాట్లాడడం, భోజనంలో విషం కలిపారని అనడం, శరీరం మీద ఏదో పాకినట్టు ఉందన్న అనడం, కళ్ళ ముందు ఏమీ లేకుండా వాళ్లకు ఏదో కనిపిస్తుంది, ఈ లక్షణాల్ని గ్రామాలలో చేతబడి అని నీ మూఢనమ్మకాలతో ఉండటం మొదలైనవి... కారణాలు ఏమనగా - కచ్చితంగా కారణం అంటూ తెలి యదు, కానీ మెదడులోని న్యూరో ట్రాన్స్మిటర్ అసమతుల్యత వలన, డోపమైన్ అనే న్యూరో ట్రాన్స్ మీటర్ అతిగా స్పందించడం వలన నరాలు అధిక స్పందించి ఈ లక్షణాలు కనబడతాయి, జన్యుపర మైన కారణాల వలన కుటుంబంలో ఒక్కరికి ఉంటే 8 నుండి 10 శాతం కుటుంబంలో ఇద్దరికి ఉంటే 20 నుండి 30% ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంది. వైద్యం ఏమనగా- ఈ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి చికిత్స చేస్తే ఇదేం ప్రాణాంతకమైన వ్యాధి కాదు, కాకపోతే మందులు దీర్ఘకాలం వాడాలి చాలామంది మందులు ఒకరోజు వేసి మరొక రోజు వేయకపోవడం అలా చేస్తుంటారు, కచ్చితంగా మానసిక వ్యాధి నిపుణుల పర్యవేక్షణలో ఉండాలి కనుకనే ప్రతి సంవత్సరం ఈ స్కిజో ఫ్రీనియా వ్యాధిపై అవగాహన కొరకు జబ్బు పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడానికి ఈ జబ్బు ఉందంటే చుట్టుపక్కల వాళ్ళు ఏమి అనుకుంటారేమోనని వైద్యం ఇప్పించకపోవడం వలన ఈ స్క్రీజ్ ఫ్రినియవ్యాధి ముదురుతోంది. ఈ స్కిజో ఫ్రీనియా దినము జరుపుతున్నారని ప్రజలలో పూర్తి అవగాహనకు ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ జిల్లా - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు సమాజ సేవలో భాగంగా పూర్తిగా ఈ వ్యాధిపై అవగాహన కలిగించారు.

## వాలంటీర్లు సంక్షేమ సారధులు.. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

5వ పేజీ తరువాయి...

అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల అవార్డు సత్కారాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ నేటి వైసిపి పాలనలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయి అంటే అదంతా వాలంటీర్ కృషి వలనే జరుగుతుందని, పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించడంలోనూ ప్రజలకు సేవలు అందించడంలోనూ వాలంటీరు వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామాకుమారి మాట్లాడుతూ ప్రతి వాలంటీరు సేవాభావంతో నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలు అందించడంతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ వలన ఎవరైతే పథకాలకు అర్హులో వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడంలో వీరి పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదేపు గోవిందు, పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యా దొర, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరెపు గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మల్ల కొండబాబు, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ డి ప్రభాకర్ రావు, వైసిపి నాయకులు దాసరి కుమార్, పిల్ల త్రినాథ్, ఎల్లపు శ్రీరాములు, సర్పంచ్ చందక శ్యామల, కో ఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, బాలికోన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, మున్సిపల్ అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వరుస అత్యాచార ఘటనల పరంపర పలు ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఓ ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకుంటోంది. ఎన్ని కేసులు పెట్టినా.. శిక్షలు వేసినా కీచకుల్లాంటి మృగాల్లో మార్పు రావడంలేదు. తాజాగా విశాఖలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఇంట్లో నుంచి అలిగి వచ్చిన మైనర్ బాలికను గోపాలపట్నం మెయిన్ రోడ్డులో కారెక్కించుకొని ఓ యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. తన అవసరం తీరిన తర్వాత ప్రహ్లాదపురంలో ఒక మహిళకు ఆ బాలికను అప్పజెప్పాడు. తరువాత ఆ మహిళ బాలికపై అత్యాచారనికై మరో ముగ్గురిని ప్రోత్సహించింది. వివరా ల్లోకి వెళ్తే. పాత గోపాలపట్నానికి చెందిన 15 ఏళ్ల బాలిక ఇంట్లోనుంచి అలిగి బయటకు వెళ్ళింది. ఆ సమయంలో గోపాలపట్నం మెయిన్ రోడ్‌లో ఓ యువకుడు బాలికను కారెక్కించుకొని ఆగాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం ఆ మైనర్ బాలికను ఈ నెల 22వ తేదీ రాత్రి పెందుర్తిలోని భారత్ నగర్ ప్రాం తానికి చెందిన ఓ మహిళకు అప్పగించాడు. ఆశ్రయం ఇవ్వాలంటూ అప్పగించినా ఆ మహిళ మాత్రం బాలికను మరో ముగ్గురికి అప్పగించించినట్టు సమాచారం. ఇదే సమయంలో తమ కుమార్తె ఇంట్లోంచి అలిగి వెళ్లిపోయిందని, ఆమె ఆచూకీ కనిపెట్టాలని బాలిక తల్లితండ్రులు గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారించగా ఈ నెల 23న ఆమె ఆచూకీ బయట పడింది. దీంతో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టగా వీరందరి బండారం బయట పడింది. బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితులపై పొక్సో చట్టం నమోదు చేశారు. ఈ ఘటనకు సంభందించిన ఎనిమిది మందిని పోలీసులు అదువులోకి తీసుకున్నట్టు తెలుస్తుంది.

## సీలేరు కాంప్లెక్స్ జెన్ కో-వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సతీష్ కుమార్ ఎన్నిక

మోతుగూడెం, మే25, ప్రభాతవార్త



ఏపిఇఈ 1104 యూనియన్ రాష్ట్ర స్థాయి జెన్ కో నూతన కార్యవర్గం ఎన్నికలు డాక్టర్ నార్ల తాతరావు థర్మల్ విద్యుత్ కేంద్రం ఇబ్రహీంపట్నం విజయవాడలో బుధవారం సాయంత్రం నిర్వహిం చారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖ ర్, కార్యదర్శి గణపతి నాయకత్వంలో జరిగిపిం చారు. ఈ ఎన్నికల లో లోయర్ సీలేరు కాంప్లెక్స్ నుండి జెన్ కో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్.సతీష్ కుమార్‌ను ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుతం ఈయన పొల్లూరు ఒఅండ్ఎం స్టార్లో గ్రేడ్ ఒన్ ఫోన్ మ్మెన్‌గా విధి నిర్వహణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే దానికి 1104 యూనియన్ ముందుంటుంది అని ప్రస్తుతం ఉన్న సమస్యల్లో ప్రధానంగా విద్యుత్ ఉద్యోగుల పే రివిజన్ పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సీలేరు కాంప్లెక్స్ రీజనల్ కమిటీ శుభాకాంక్షతో ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీలేరు కాంప్లెక్స్ రీజనల్ ప్రెసిడెంట్ వై.సత్తిబాబు కార్యదర్శి కిరణ్ బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై...

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం (1902) కార్యక్రమాన్ని గురించి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించాల్సి న బాధ్యత పంచాయితీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు వాలంటీర్లపై ఉందని ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం జగనన్నకు చెబుదాం, విద్య, వైద్య, గడపగడపకు మన ప్రభుత్వంకు సంబంధించిన అంశాలపై ముఖ్య కార్యదర్శి అన్నిజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు 1902 కి ఫోన్ చేసి వారి వ్యక్తిగత ప్రభుత్వ సంక్షేమ పథకాలకకు అర్హత ఉండి కూడా అందలేదన్న సమస్యలను కూడా జగనన్నకు చెబుదాం 1902 కు కాల్ చేసి చెప్పే విధంగా వారికి పూర్తి అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటివరకు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. కొన్ని పాఠశాలలకు వచ్చిన టాయిలెట్ సామాగ్రి టైల్స్ ఎలక్ట్రికల్ సామాన్లు డోర్లు తదితర మెటీరియల్ వచ్చిన వాటికి వెంటనే ఆ పనులు పూర్తిచేసి ఆన్‌లైన్‌లో కంప్లీషన్ నమోదు చేయాలని సూచించారు. అన్ని బోధనాసుపత్రుల్లో సాయంత్రం ఔట్ పేషెంట్లను నిర్వమించాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయాన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో సమీక్షించాలని వారికి సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లిఖార్జున మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి సర్వే నిర్వహించగా విశాఖ జిల్లా 64శాతం లో ఉందని శత శాతం సాధించుటకు కృషి చేస్తామన్నారు త్వరలో వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి టెక్నికల్ అంశాల మీద అభిప్రాయాలు సేకరించి ప్రతిపాదనలు పంపుతామన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో జివిఎంసి కమిషనర్ సియం సాయికాంత్ వర్మ డిఎల్ డి ఓ పూర్ణిమదేవి, విద్యా వైద్య శాఖ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## మండుటెండలో విలవిలలాడుతున్న ఉపాధి కూలీలు



హుకుంపేట, మే 26, ప్రభాతవార్త

మండలంలో భానుడు భగభగ మండు టెండలో ఉపాధి కూలీలు విలవిలలా డుతూ పనిచేస్తున్న వారికి సేద తీర్చే టార్పన్లు అత్యవసర ప్రథమ చికిత్స కిట్లు మంచినీటి సౌకర్యం పంపిణీ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. కూలీల ప్రాణాల సైతం లెక్క లేకుండా వారిపై సీత కన్ను చూపడం శోచనీయం. మండలంలో సుమారు 500కు పైగా ఉపాధి కూలీల గ్రూపులలో కుమారు 17వేల మంది ఉపాధి పనులు చేస్తున్నారు. మైదాన ప్రాంతాలకు దీటుగా ఈ సంవత్సరం ఏజెన్సీ ప్రాంతాలలో ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉంది. ఈ సమయాలలో పరాయి ప్రాంతాలకు వలస వెళ్లి కూలీ పనులు చేయలేక ఉన్న ఉపాధి పనులు చేద్దామంటే భాను ప్రతాపం తీవ్రంగా ఉంది. ఉదయం 10 నుండి ఎండ తీవ్రత ఎక్కువగా మండు ఎండలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీలు పొట్టకూటి కోసం పనులు చేస్తూ అనేక అనారోగ్యాలు తెచ్చుకుంటున్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో షేర్ తెచ్చుకోవడానికి కూలీలకు కనీస వసతినిచ్చే టార్పన్లు అత్యవసరంగా గాయాలు తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి తగినంత కిట్లును గతంలో అధికారులు పంపిణీ చేశారు. అయితే సుమారు 8సం.ల నుండి కూలీలకు టార్పాన్లుగాని అత్యవసర ప్రథమశిక్షకిట్లుగానే పంపిణీ చేయలేదు. మండు ఎండలో అనే ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉపాధి పనులు చేస్తున్న ఏదైనా రోగం వస్తే డాక్టర్ వద్దకు వెళ్లి చూపించుకుని మందులు ఖర్చుకు ఈ మొత్తం సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధి కారులు మాత్రం ఏసీ గదుల్లో కూర్చుని ఫ్యాన్ల కింద కూర్చుని పనులు నిర్వహిస్తుంటే మేము మాత్రం పొట్టకూటి కోసం కూలి పనులు చేస్తున్న మాకు సేద తీర్చడానికి టార్పాన్లు ఇవ్వాలన్నా ఆలోచన రాకపోవడం ఎంతవరకు సమంజసమని అధికారుల ప్రాణాలకు విలువఉంటుందని మా ప్రాణాల కైతే అధికారులకు లెక్కలు లేవని కూలీలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో ఉపాధికూలీ పనులు చేస్తున్న కూలీలకు సేద తీర్చే కనీస వసతి కల్పించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

## హమాలీలు చెస్తున్న సమ్మెకు పరిష్కారం చెయ్యాలి

### సి.ఐ.టి.యు అధ్యక్షుడు బొనంగి చిన్నయ్యపడాల్

చింతపల్లి, మే 25, ప్రభాతవార్త



జిసిసి హమాలీలు చేస్తున్న సమ్మెను సివిల్ సప్లై కమిషనర్, ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. గురువారం చింతపల్లి జిసిసి ఎదురు గా సమ్మె చేస్తున్న హమాలీలు (కళాసిల) వద్దకు సిఐటియు మండల కార్యదర్శి వేములపూడి రామకృష్ణ తో కలిసి వెళ్లి మద్దతును ప్రకటించారు. హమాలీలుగా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిఐటియు మీ వెన్నుదన్నుగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. 13 నెలలుగా బకాయి పడ్డ ఏరియర్సను విడుదల చేసి ఇవ్వాలని అన్నారు. డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసా గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఆవగడ్డ సత్తిబాబు, కోట వరప్రసాద్, కొరుప్రోలు అప్పలనాయుడు, రుత్తల అప్పలరాజు, డి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటిని తాగి జ్వరాల బారిన పడ్డ బాధితులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ



### మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

చింతపల్లి, మే 25, ప్రభాతవార్త

జీకే వీధి మండలం వంచుల, చరపల్లి గ్రామలకు చెందిన గ్రామస్తులు కలుషితనీరు తాగి 60 మంది జ్వరాల బారిన పడ్డారు. వీరంతా చింతపల్లి సీహెచ్‌సీలో చికిత్స నిమిత్తం చేరారు. ఈ విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గురువారం చింతపల్లి సీహెచ్‌సీకి వెళ్లి బాధితులను పరామర్శించారు. జ్వరాల బారిన పడడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా 24గం. ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ ఆనంద్, పీఎసీఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు లక్ష్మణ్, అంజి, రామకృష్ణ, చింతపల్లి ఎంపీపీ అనూషా దేవి తదితరులు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అరకులోయ మండల నూతన జేఏసీ కార్యవర్గం ఎంపిక

అరకులోయ, మే 25, ప్రభాతవార్త



అరకులోయ గిరిజన ఉద్యోగుల భవనంలో గురువారం మండల నూతన జేఏసీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయ్యింది. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి నందో ఆధ్వర్యంలో జరిగిన నూతన జేఏసీ కార్యవర్గంలో అధ్యక్షులుగా పి రాము, జేఏసీ కన్వీనర్‌గా సమర్జి గోపాల్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా కో కన్వీనర్లుగా కిల్లో ఆనందరావు, కొర్రా ప్రసన్నకుమార్, మాదల సహదేవ్, కిల్లో బుద్ధు, కిల్లో రామచందర్‌లను ఎన్నుకున్నారు. అలాగే నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా శెట్టి అశోక్, జాయింట్ కార్యదర్శిగా కె మోహన్‌ను ఎన్నుకోగా, కోశాధికారిగా సాగరరాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎంపిక కాగా మరో 12 మంది సభ్యులతో నూతన కార్యవర్గమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మండల సర్వసభ్య సమావేశం

ముంచంగిపుట్టు, మే 25, ప్రభాతవార్త



మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ ఆధ్వ ర్యంలో మండల ఎంపీడీవో నిర్వహిం చారు. సమావేశంలో విద్యాశాఖపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఉత్తీ ర్ణత శాతం 51 విద్యాశాఖ అధికారుల కు హెచ్చరించారు. వైద్యశాఖలో వైద్యులు సిబ్బంది కొరతను పూర్తిస్థాయి లో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. త్రాగునీటి సమస్యపై గిరిజన సంఘం, గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో సంతబాయాలు వీధి ప్రజలతో నిరసన ర్యాలీ చేపట్టారు. అధికారులు సమాధానం చెప్పే వరకు మందిర ఆవరణంలో బయట ఇచ్చారు. రాయి క్వారీ బినామీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నల్లరాయి క్వారీ మైదాన ప్రాంతం నుండి వచ్చి నిర్వహిస్తున్న హనుమంతరావును ఎస్టీఆర్ కేసు చీటింగ్ కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు. అనంతరం అన్ని శాఖల వారికి సమీక్ష నిర్వహించారు. మండల సర్పంచులు ఎంపిటిసిలు వినతి ఇచ్చి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే పదవులకు రాజీనామా చేస్తామని ప్రజా ప్రతినిధులు తెలిపారు.

## సైబర్ నేరస్తుల ఉచ్చులో విద్యావంతులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఇటీవల నగరంలో సైబర్ క్రైమ్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎక్కువగా సాఫ్ట్వేర్ ఇంజనీర్స్, డాక్టర్స్, గృహిణులు, చదువుకున్నవాళ్ళు మోసపోతున్నారు. దీంతో పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ ఇటువంటి కేసులు నియంత్రించడానికి ప్రత్యేక దృష్టి సారించి సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే.భవానిప్రసాద్ ఆధ్వర్యంలో ఏడుగురు సిబ్బందితో కూడిన ఒక బృందాన్ని డిల్లి పంపించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురు ముద్దాయిలని అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై విశాఖకు తీసుకొచ్చారు. అనంతరం విశాఖ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కి తరలించారు.

**కేసులు, అరెస్ట్ వివరాలు ఇలా ఉన్నాయి..**

తాజాగా నగరంలో ఒక గృహిణి వద్ద క్రిస్టమస్ కానుక పేరు మీదుగా రూ.20,00,000లను కొల్ల కొట్టడం జరిగింది. గాజువాక పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన ఒక వివాహిత సంవత్సరం క్రితం యూకేకి చెందిన మైక్ పాల్ స్పెన్సర్ అనే పేరుతో ఒక వ్యక్తి డాక్టర్‌గా ఫేస్‌బుక్ ద్వారా పరిచయమ య్యాడు. తరచూ మెసేజ్‌లు చేస్తుండేవాడు, ఆ తరవాత వాట్సాప్ నెంబర్‌తో చాట్ చేసేవాడు, గత సంవత్సరం నవంబర్ నెలలో క్రిస్టమస్ గిఫ్ట్ పంపిస్తున్నానని చెప్పాడు, తరవాత రోజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కస్టమర్ ఆఫీసు నుంచి అంటూ ఫోన్ కాల్ వచ్చింది. మీకు పార్సిల్ వచ్చిందని దాని నిమిత్తం రూ.27,500లు చెల్లించమనగా వెంటనే పాల్‌కి మెసేజ్ ద్వారా తెలియపరచడంతో అతను నేనే పంపించానని చెప్పాడు. బాధితరాలు నిజమని నమ్మి ఆ మొత్తాన్ని పంపించడం జరిగింది. మరలా అదే నెంబర్ నుంచి కాల్ చేసి మీ పార్సిల్ స్కాన్ చేయగా అందులో నగదు ఉందని అందుకుగాను రూ.97,500లు పంపించమన్నారు. అలాగే పౌండ్స్‌ని ఇండియన్ కరెన్సీగా మార్చాలనీ, కస్టమర్ క్లియరెన్సీ అంటూ, టాక్స్ అంటూ, దపదపాలుగా రూ.20,00,000లు సైబర్ నెరగాళ్లు దోచుకోవడం జరిగింది. బాధితరాలు మోసపోయిన గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించగా కేసు ఫిర్యాదుని స్వీకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భవాని ప్రసాద్, బెన్ఫిషనరి అకౌంట్స్ అన్నీ డిల్లీకి చెందిన వ్యక్తుల పేరులపై ఉన్నట్లు గుర్తించారు. డిసిపి విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో 7 సభ్యులతో కూడిన టీం ఢిల్లీ రాష్ట్రంకి వెళ్ళడం జరిగింది. బ్యాంక్ కే.వై.సి ఫోన్ నెంబర్ల టవర్ లొకేషన్ ఆధారంగా అరుణ్ కుమార్ జా(48), చందన్ కుమార్(26), రోహిత్ కుమార్ పంజా(32) లను డిల్లీ సమీపంలో ఈ నెల 21న అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా విశాఖపట్నంకి తీసుకురనున్నారు. ఈ నెట్వర్క్ వెనుక వున్న ప్రధాన ముద్దాయి నైజీరియెన్‌గా గుర్తించారు, ప్రధాన ముద్దాయి కోసం లోతయిన దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## రైతులకు సబ్సిడీ వరి విత్తనాల పంపిణీ



ముంచంగిపుట్టు, మే 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముచ్చంగి పుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ బోంద్రుగూడా గ్రామంలో గౌరవ సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో రైతు సోదరులకు వరి విత్తనాలను, సంబంధించిన ఎరువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ రైతులకు అండగా ఉన్న ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా సబ్సిడీ విత్తనాలను అందించి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దోర నీలకంఠం, ఎంపీటీసీ బాజంగి కమల, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భగత్‌రం, ఆర్టికల్చర్ అసిస్టెంట్ మోహన్ రైతు సోదరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పెళ్లిరాట కార్యక్రమం



మాడుగుల, మే 25, ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజేపురం జంక్షన్లో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 7-30గంటలకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి పెళ్లి రాట వేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాలయం వ్యవస్థాపక చైర్మన్ రాపేటి రామ కొండారావు మాస్టర్, దేవాలయం కమిటీ ఉపాధ్యక్షులు కాళ్ల అప్పలనాయుడు, కోశాధికారి పుట్టాబలరామ్మూర్తి, కాళ్ల నర్సింగరాజు, ఆడారి శ్రీను మాస్టర్, రాపేటి బాబూరావు, ఎల్లపు రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 30న మంగళవారం జరిగే అంకురార్పణ, నిజరూప దర్శనం, 31న ఉదయం జరిగే కళ్యాణం, మధ్యాహ్నం 12-00గంటల నుండి జరుగు అన్నదానం కార్యక్రమంలో భక్తులు, దాతలు, ప్రజలు యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి 50వేలు విరాళం



మాడుగుల, మే 25, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం, పెదగోగాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి ఆలయ పునర్నిర్మాణం కోసం కె.కోట పాడు మండలం, రొంగలి నాయుడుపాలెం గ్రామ వాస్తవ్యులు కొల్లి ఈశ్వరరావు లక్ష్మిల కుమారుడు నరేష్, కుమార్తె మమత మనుమరాళ్ళు రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని గురువారం గ్రామా సర్పంచ్ పైల వెంకటరావు, హెడ్ మాస్టర్ బత్తి వెంకటరమణ, బత్తి శ్రీను, గొర్లి ఈశ్వరరావు సమక్షంలో విరాళంగా అందజేశారు. వీరు వ్యాపారరీత్యా గోపాలపట్నంలో స్థిరపడినప్పటికీ స్వగ్రామంపై మమకారంతో, అమ్మవారి మీద ఉన్న భక్తితో విరాళం అందజేసి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు అభినందనలు తెలియజేస్తూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత సహకారం అందించాలని కోరారు.

## భోగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



చోడవరం, మే 25, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం చోడవరం మండలం భోగాపురం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మండల పొందుతున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తికి రానున్న రోజుల్లో అండగా నిలిచి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పన అత్యవసర పనులు చేపట్టేందుకు తక్షణ నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అలాగ సంక్షేమ పథకాలపై విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, మాజీ జెడ్పిటిసి బి.సుర్యన్నారాయణ, గణేష్, భూలోకనాయుడు, వెంకట్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆర్థిక సుస్థిరతే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

**గడపగడపకు పర్యటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యటన**



గూడెంకొత్తవీధి, మే 25, ప్రభాతవార్త

పేదల ఆర్థిక సుస్థిరత సాధించడమే జగనన్న లక్ష్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం రింతాడ సచివాలయం-2 పరిధిలో గల జంగంపాడు, పెదపాడు, పొరిక, దుచ్చరపాలెం గ్రామాలలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా 270 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం మొత్తం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. విద్యాభివృద్ధి ప్రాథమిక అవసరమని అందుకే విద్యా విధానంలో విప్లవాత్మ సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు కూడా లభించాయని, సంస్కరణ ప్రభావంతోనే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ సత్కారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం నిరక్షరాస్యత అనేది లేకుండా ఉంటే అభివృద్ధి ఖచ్చితంగా సాధ్యమని, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం బలంగా నమ్ముతుందన్న విషయాన్ని పునరుద్ఘాటించారు. అనూహ్యంగా తొలగించబడుతున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాల రూపంలో ఇదివరకు ఎన్నడూ చూడని విధంగా నాలుగు నుంచి ఐదు లక్షల వరకు ఒక్కొక్క కుటుంబం లబ్ధి పొందిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా వస్తున్నటువంటి లబ్ధితో కొంతవరకు ఆర్థిక వెసులుబాటు పేదల్లో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, సర్పంచులు బొబ్బిలి లక్ష్మి, కొర్ర సుభద్ర, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, పాంగి కృష్ణారావు,వైస్ ఎంపీపీలు సప్పగ్గ ఆనంద్, లోత వేను, ఎంపీటీసీ డైరెక్టర్ త్రిమూర్తులు, కిల్లో ఈశ్వరమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కె నారాయణ, అంజి, ప్రసాద్, రాజేష్, సాంబమూర్తి, రాజులమ్మ, లోవ లక్ష్మి, వైస్ సర్పంచ్ సోమేశ్, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మత్స్యరాజు, నారాయణ, పీసీసీఎస్ చైర్మన్ వసవరి ప్రసాద్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గిరిప్రసాద్, అంజి, రామకృష్ణ, లింగమూర్తి, లింగన్నపడాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ బాధిత యజమానుల సమావేశంలో కీలక నిర్ణయాలు



నర్సీపట్నం, మే25, ప్రభాతవార్త

నర్సీపట్నం రోడ్డు విస్తరణ బాధితుల యజమానుల సమావేశం స్థానిక కృష్ణా ప్యాలెస్‌లో అందరూ సమావేశం అయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది నారాయణరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రోడ్డు విస్తరణ బాధితుల యజమానులు తమ సందేహాలను అనుమానాలను నారాయణరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో తమ నష్ట బాధలను స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కి, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌కి మరోసారి తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. కొందరు యజమానులు మాట్లాడుతూ తమకి మున్సిపల్ అధికారులు ఇచ్చిన నోటీసులలో చాలా సందేహాలు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ నుండి మాస్టర్ ప్లాన్, గజట్, ఎఫ్ఎంబి పూర్తి వివరాలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణరావు మాట్లాడుతూ తమ సందేహాలు పూర్తిగా నివృత్తి చేయవలసిన బాధ్యత అధికారులకు ఉందని న్యాయం కోసం ఎప్పుడైనా న్యాయ స్థానాన్ని ఎప్పుడైనా ఆశ్రయించొచ్చని, న్యాయస్థానం న్యాయమే గెలుస్తుందని ఆయన తెలిపారు. కొంతమంది యజమానులు మాట్లాడుతూ ప్రభుత్వానికి మేము వ్యతిరేకం కాదని కానీ మా అనుమానాల్ని అధికారులు ఎప్పుడు పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రోడ్డు విస్తరణ బాధిత యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజి టెండర్ దారులు బివిలకు సరుకుల సరఫరా టెండర్లు ఖరారుపై సమావేశం



పాడేరు, మే 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో గల 11 కెజిబివిలకు అవసరమైన సరకుల సరఫరాకు పిలిచిన టెండర్ల ప్రక్రియ జిల్లా కలెక్టర్, ఎపిఎస్ఎస్ చైర్మన్, సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ టెండర్ల ప్రక్రియలో దరఖాస్తు చేసిన పది మంది టెండర్ దారులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులైన జిల్లా రెవెన్యూ అధికారి పి అంబేద్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా, విద్యా శాఖ పరిపాలనాధికారి సి.హెచ్ రామారావు, టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు ఓపెన్ చేసారు. టెండర్లను పరిశీలించిన కమిటీ రెండు టెండర్లను వివిధ కారణాలతో తిరస్కరించింది. కేజీబివిలకు సరఫరా చేయవలసిన ఐటంల సరఫరాకు టెండర్ దారులు కోట్ చేసిన ధరలను ప్రస్తుత మార్కెట్ ధరలతో పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కలక్టర్ స్పష్టం చేశారు. కమిటీ నిర్ణయం మేరకు తదుపరి సమావేశంలో సరఫరా చేసే బ్రాండులు ధరలు, ఐటంలు పరిశీలించి తుది నిర్ణయం శనివారం జరుగనున్న సమావేశం లో తీసుకుని వారికి కేజీబివిలను కేటాయించటం జరుగుతుందన్నారు. కమిటీ నిర్ణయం మేరకు మూడు నెలల పాటు సరఫరాను పరిశీలించి అవసరమైతే వారిని కొనసాగించుటకు లేదా కొత్త వారికి కేటాయించుటకు నిర్ణయం తీసుకుంటామన్నారు. వారికి సంబంధించిన ఐటంలను ఆయా టెండర్ దారులు కెజిబివి లకు సరఫరా చేయాలని, చూపించిన నాణ్యతల మేరకు రాజీ పడకుండా సరుకులు సరఫరా చేయాలని కలక్టర్, చైర్మన్ ఆదేశించారు. అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘిస్తే వారి టెండర్‌ను రద్దు చేయటం జరుగుతుందని హెచ్చరించారు.

## గ్రామ వార్డు వాలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రధానోత్సవం



పద్మనాభం, మే 25, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో లక్ష్మివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై ఆయన చేతుల మీదుగా సేవ వజ్రా బి2, సేవా రత్న బి5, సేవా మిత్రా బి264 మొత్తం బి271 మంది వాలంటీర్ల కు సన్మానం చేసి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా వాలంటరీ వ్యవస్థను రాష్ట్రంలో తీసుకువచ్చి సామాన్య ప్రజలకు ఇంటి వద్దకే పరిపాలన తెచ్చే విధంగా ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు తెలియపరిచి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేటట్టు చేసే ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా ఉండేటట్లు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా తెలిపారు. పద్మనాభం మండల అధ్యక్షులు కె.రాంబాబు, జడ్పీటిసి సభ్యులు ఎస్.గిరిబాబు ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, ఎం.పీ.డి.ఓ ఎం.విజయ్ కుమార్ ఎన్.శ్రీవల్లి, ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

## మద్యం మత్తులో స్నేహితుడిపై కత్తితో దాడి

**ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి -పరారీలో నిందితుడు**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జీకేవీధి పోలీసులు**



గూడెంకొత్తవీధి, మే 25, ప్రభాతవార్త

మండలంలో జర్రెల పంచాయితీ పరిధిలో కొండకించం గి గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. తన భార్యతో గొడవపడ్డాడనే నెపంతో మద్యం మత్తులో ఇద్దరు స్నేహితులు మధ్య వాగ్వాదం మొదలైంది. క్షణికావేశంలో మద్యం మత్తులో కోపద్రేకుడైన పూజారి మల్లన్న అనే యువకుడు తన స్నేహితుడైన అదే గ్రామానికి చెందిన గెమ్మెలి చిన్నారావు(22)పై అమా నుషంగా ఎడమ చెవి క్రింద మెడపై కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న అతనిని స్థానిక కుటుంబ సభ్యులు గమనించి చింతపల్లి సిహెచ్సికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దాంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే హత్యపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మృతి చెందిన వ్యక్తి కులాంతర వివాహమే హత్యకు దారితీసిందని సందేహాలు వినిపిస్తున్నాయి. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలోనే పట్టుకొని మీడియా ముందు హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు. శవపంచనమా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఏఓబి సరిహద్దు సీలేరు నదిలో నాటు పడవ బోల్తా

**ఒక్కరు గల్లంతు సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు -గాలింపు చర్యలు చేపట్టిన బృందాలు**



గూడెంకొత్తవీధి, మే 25, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లోని మల్కన్‌గిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీలేరు నదిలో నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ఒకరు గల్లంతు కాగా మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మల్కనగిరి జిల్లా చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని డైక్-3 గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు నాటు పడవలో చేపల వేటకు వెళ్లారు. విపరీతంగా గాలులు వీచి వర్షం కురుస్తుండడంతో ఒడ్డుకు చేరుకోవడానికి తిరిగి ప్రయాణమవుతుండగా నాటు పడవ బోల్తా పడింది. దీంతో ముగ్గురు నదిలో మునిగిపోయారు. వీరిలో హరి, కైలాస్ అనే ఇద్దరు ఈత కొట్టి నది ఒడ్డుకు చేరుకున్నారు. మూడవ వ్యక్తి కనిపించకుండా పోవడంతో గల్లంతయినట్టు గమనించిన ఇద్దరూ సహాయ బృందాలకు సమాచారం అందించారు. దీంతో కోరుకొండ పాలకవర్గం, చిత్రకొండ బలగాలు, పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఇటీవల కాలంలో సీలేరు నదిలో నాటు పడవ మునిగిపోయి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపల వేటకు వెళ్లేవారు జాగ్రత్తలు వహించాలని సహాయ బృందాలు పోలీసులు తెలిపారు. మృతదేహం జాడ ఇంకా తెలియాల్సి ఉంది.

## పండుగ వాతారణంలో వాలంటీర్లకు వందనం



మాడుగుల, మే 25, ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వాలంటీర్లను ప్రభుత్వ ఆనందిస్తూ వారిని సత్కరించే వాలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో పండగ వాతావరణంలో జరిగింది. మండలంలో గల అన్ని సచివాలయం పరిధిలో అవార్డులు పొందిన 352 మంది వాలంటీర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీపీ రామధర్మజ అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవ రత్న అవార్డు లభించగా మిగిలిన వారికి సేవ మిత్ర అవార్డులు అందజేశారు. మాడుగుల మండలం శ్రీరాంపురం సచివాలయం పరిధిలో గల వాలంటీర్ గణేష్ నాయుడుకు సేవ వజ్ర అవార్డు రమేష్‌గా, ఎల్ కొండవోలుగు చెందిన బంతు కొండమ్మ, ఎం కే వల్లాపురానికి చెందిన కరణం శివలక్ష్మి, మాడుగులకు చెందిన కుంచ హైమా, పరిగి భూషణం, జి అగ్రహారం చెందిన సయ్యపరెడ్డి గణేష్ లకు సేవ రత్న అవార్డులు లభించాయి. వీరందరినీ సాలువులతో సత్కరించి ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం సచివాలయల వారిగా ఆయా సర్పంచ్లు కార్యదర్శులు సమక్షంలో సేవా మిత్ర అవార్డులను వాలంటీర్లకు అందజేశారు. ఎండిఓ పిఎస్ఎల్వీ మీనా కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి రామధర్మజ మాట్లాడుతూ ప్రభుత్వానికి మీరే దీక్షితులని మీ పనితీరు మీదే రేపటి విజయం ఆధారపడి ఉందని కాబట్టి మరింత కష్టపడి రానున్న రోజుల్లో ప్రభుత్వానికి మరింత మంచి జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన వాలంటీర్లు అందరిని అభినందించారు. అలాగే మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టి వి రాజారాం కూడా వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కే రమణమ్మ, మండల అదనపు ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, మండల సచివాలయం కన్వీనర్ బి శ్రీనివాసరావు, ఎం కోడూరు, ఎం కోటపాడు, ఎంకే వల్లాపురం తదితర గ్రామాల సర్పంచులు గొల్లవిల్లి సంజీవరావు, సేనాపతి గంగాధర్ రావు, కరణం రాము వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేషన్ డిపోలు తనిఖీ చేసిన డీఎస్ఓలు



మాడుగుల, మే 25, ప్రభాతవార్త

జిల్లా పౌరసరఫరాల అధికారి సుబ్బరాజు గురువారం సాయంత్రం మాడుగుల మండలంలో వివిధ రేషన్ డిపోలను సందర్శించి తనిఖీ చేశారు. సందర్భంగా రేషన్ అందుతున్న పరిశీలించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలైన తాటిపర్తి, శంకరం, జలంపల్లి, రావిపాలెం రేషన్ డీపోల ద్వారా రేషన్ ఎండియు వాహనంపై ఎలా జరుగుతుందిని అడిగి తెలుసుకున్నారు. సిగ్నల్ ప్రాబ్లం, వర్షం వచ్చినప్పుడుమట్టిరోడ్ మీద వెళ్ళలేకపోతున్నామని వాహనదారులు వివరించారు. ముఖ్యంగా వాహనాల ద్వారా రేషన్ సరుకులు సరఫరా చేస్తున్నారా, లేదా, అన్న విషయాలపై ప్రధానంగా డీఎస్ఓ ఆరో తీశారు. డిఎస్ఓతో పాటు స్థానిక సిఎస్డిటి ఈశ్వరరావు, మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా వెంకట నారాయణ మూర్తి పాల్గొన్నారు.

## పుస్తక సమీక్షలపై అవగాహన కలిగి ఉండాలి : ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు

**చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకసమీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ -నూతన విద్యావిధానంలో పుస్తకసమీక్షల ప్రాధాన్యతను వివరించిన ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు -విద్యార్థులు చేత పుస్తక సమీక్షలు చేయించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేసిన ఆచార్యులు**



నక్కపల్లి/చినదొడ్డిగల్లు, మే 5, ప్రభాతవార్త

మండలంలో చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో రోజు రోజుకూ విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన వేసవి శిబిరం మరింత ఉత్సాహాన్ని అందిస్తుంది. గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలులో భాగంగా గురువారం నక్కపల్లి హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు పాల్గొని చిన్నారులకు పుస్తక సమీక్షలు రాయడంపై శిక్షణనిచ్చారు.నూతన విద్యా విధానంలో పుస్తక సమీక్షల ఆవశ్యకతను వారికి తెలియజేశారు. పుస్తకంపేరు, రచయిత, పుస్తక సమీక్షకుడు, ప్రక్రియ, తరగతి, నివేదిక వంటి నియమాలను అనుసరించి పుస్తక సమీక్షలు ఎలా నిర్వహించాలో పిల్లలకు ఆచార్యులు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ సమీక్షలు రెండు పేజీలకు మించకుండా ఒక పేజీకి తగ్గకుండా ఉండాలని, ప్రతీనెలా ఒక పుస్తకం సమగ్రంగా చదివి సమీక్షలు రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థీ పుస్తకసమీక్షలను చేసి ఈ వేసవి శిబిరంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో ఉపాధ్యాయులకు చూపించి తరగతి గదిలోలి ప్రదర్శించాలని ఆచార్యులు పేర్కొన్నారు. దీనికోసం పాఠశాల గ్రంథాలయాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజుకొక అంశంపై ఇటు విజ్ఞానంతో పాటు అటు వినోదాన్ని పంచే అంశాలపై శిక్షణ కల్పిస్తున్న గ్రంథాలయాధికారి కె.జనార్ధన్‌ను ఆయన అభినందించారు. విద్యార్థులు మండు వేసవిలో నీడపట్టున ఉండి ఈ తరగతలను సద్వినియోగం చేసుకోవడానికి సహకరిస్తున్న తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

మండలంలోని ఉప్మాక శివారు కొర్రవానిపాలెం గ్రామం నందు వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురు వారం పరిశీలించారు. అక్కడున్న వైద్యులతో ఏఏ వ్యాధులకు సంబంధించి ప్రజలు వచ్చి చూపించుకుంటున్నారు. వారికి ఏ విధమైన సూచనలు ఇస్తున్నారనేది అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణమైన ఆరోగ్యాలు పొందేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలని ఎండిఓ సీతా రామ రాజు కోరారు. అక్కడున్న కొంతమందితో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా పొందుతున్న సంతృప్తి ని అడిగి తెలుసుకున్నారు. ఈవోపీఆర్డీ వెంకటనారాయణ నక్కపల్లి ఈవో పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

## నాడు నేడు పనులు పరిశీలన



నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి జడ్పీ హైస్కూల్ పరిధిలో జరుగు తున్న నాడు నేడు పనులను ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు గురువారం ఎంఈఓ డివిడి ప్రసాద్‌తో కలిసి పరి శీలించారు. ఈ మేరకు పాఠశాల ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలని నిర్మానికులకు ఆదేశించారు. హైస్కూల్లో ఉన్న పాఠ్యపుస్తకాలు భద్రపరిచే స్టోర్ను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

### అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన..

## చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి : ఎండిఓ సీతారామరాజు



నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సచివాలయం పరిధిలో ఉన్న మూడు అంగన్వాడి సెంటర్లను గురువారం ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు పరిశీలించారు. అంగన్వాడి సెంటర్‌కి వెళ్లిన ఆయన చిన్నారులతో కొంతసేపు గడిపారు. వారికి ఎటువంటి ఆహారం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పిఓ సూపర్ వైజర్లు సెంట్రల్‌కు సంబంధించి పలు విషయాలు తెలియజేశారు. ప్రధానంగా చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కేంద్రంలోని పెట్టే ఆహారం కాకుండా ఇంటి వద్ద కూడా పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టేటట్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ నిర్వాహ కులకు సూచించారు. మూడు అంగన్వాడి సెంటర్ల నిర్వాహకులను సెంట్రల్ నిర్వహణపై అభినందించారు.

## అంగన్వాడీ సెంటర్‌కు పరికరాలు పంపిణీ.....

**బ్యాంక్ అధికారులను అభినందించిన ఎండిఓ దెందుకూరి**



నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక అంగన్వాడి కేంద్రం బి1 నందు ఉపమాక ఎస్బిఐ బ్రాంచ్ ఆ కేంద్రానికి ఉపయో గపడే పరికరాలను గురువారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, పిఓ, అంగన్వాడి సూపర్‌వైజర్లు సమ క్షంలో అందజేశారు. సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ఈ కేంద్రానికి టీవీ, వాటర్ ప్యూరిఫైడ్, ట్యాబ్, బుక్స్ పెట్టుకొని అలమరలు రీజనల్ మేనేజర్ కే.జగదీశ్వర రావు, అనకాపల్లి చీఫ్ మేనేజర్ ఎం.పీ.లత, మేనేజర్ పి.సతీష్‌లు అందజేశారు. జిల్లా బ్యాంక్ అధికారు లు ఆదేశాల మేరకు ఈ పరికరాలతో పాటు అంగన్వాడి భవనానికి పెయింట్స్ కూడా వేయిస్తున్నామని బ్రాంచ్ మేనేజర్ సతీష్ తెలిపారు. ఈ విధంగా అంగన్వాడీ సెంటర్‌కు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పరికరాలను అందజేసిన ఉపమాక ఎస్బిఐ బ్రాంచ్ అధికారులను ఎండివో దెందుకూరి సీతారామరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు కార్యకర్తలు మహిళా పోలీసు ఉన్నారు.

## ఆ బంకు నిండింది.... ఉచితంగా పెట్రోల్ .... బార్లు తీరారు.... అదుపు చేసిన పోలీసులు....



నక్కపల్లి, మే 25, ప్రభాతవార్త

ఉచితంగా రెండు లీటర్లు పెట్రోల్ అనే బోర్డు మండలంలోని నక్కపల్లి పోలీస్ వెల్ఫేర్ బంకు వద్ద కనిపించింది. అంతే ఆ బంకు మొత్తం కొద్ది క్షణాల్లో నిండిపోయిన సంఘటన! వివరాల్లోకెళ్తే నక్కపల్లికి చెందిన జిసిఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పెట్రోల్ కేవలం 150 మందికే అనే బ్యానర్ కట్టారు. అసలు ఎందుకు కట్టారు.. దీని వెనకతలు చరిత్ర ఏంటి.. అనేది తెలుసుకోకుండా కూపన్ల కోసం ఎగబడ్డారు. కొద్ది క్షణాల్లోనే ఈ కూపన్లతో నిండిన బంకును చూసిన స్థానికులు పరిశీలించిన పోలీసులు ఉచితం అని చెబితే ఇంత మంది జనాల అంటూ ఆరా తీశారు. ఉచితంగా పంపిణీ గల కారణాలను పరిశీలిస్తే ఆ సంస్థకు సంబంధించిన ఒక వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా ఈ అవకాశం కల్పించారని తెలియడంతో అవ్వకయ్యారు. ఎవరైనా పుట్టినరోజు అంటే పేదలకు భోజనాలు పెట్టడం గాని, ఏదో సేవా కార్యక్రమాలు గాని చేస్తారనే మాట విన్నాం గానీ ఇలా పెట్రోలు ఉచితం అనే మాట వినలేదని అవక్కయ్యారు. ఇది ఇలా ఉండగా పెట్రోల్ కోసం వచ్చిన జనాలను సరిచేయడానికి ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద్ రంగంలో దిగారు. బంకుపై ఎగబడి జనాలను నివారించే ప్రయత్నం చేశారు. బంకు వద్ద ఏదో జరిగిపోయింది. అనుకుంటూ స్థానికులు బంకు వద్దకు పరుగులు తీశారు. చివరికి 150 మందికి సరిపడిన టోకెన్లు అయిపోవడంతో ఉచిత పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులు వెనకకు తగ్గారు.

## శ్రామిక రంగానికి మోడీ చేయూత

**ఈ లోడ్ రిక్షా కిలోమీటర్కు పది పైసలు ఖర్చు -కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ -మొదటిసారిగా బ్యాంకు లోనింగు**

మాడుగుల, మే 25, ప్రభాతవార్త

శ్రామిక రంగానికి కేంద్ర ప్రభుత్వం భరోసా ఇచ్చింది. కేవలం కిలోమీటర్కు పది రూపాయలు ఖర్చుతో ఈ లోడింగ్ రక్షాను సబ్సిడీ రుణంపై అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆటో, రిక్షా వాళ్లకు ఎంతో ఉపయోగకరమైనది. డీజిల్ వాడకంతో ఉన్న లోడింగ్ రిక్షాకి మార్కెట్లో నాలుగున్నర లక్షల రూపాయలు పైగా ధర ఉంటే, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఈ లోడింగ్ రిక్షా కేవలం రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే. ఈ మొత్తంలో ప్రభుత్వం రూ.24 వేలు సబ్సిడీ రూపంలో అందిస్తుండగా లబ్ధిదారుడు 460000 చెల్లిస్తే బ్యాంకు లక్ష యాభై వేల రూపాయలు రుణంగా అందిస్తాది. ఈ మొత్తాన్ని నెలకు రూ.5వేలు చొప్పున బ్యాంకుకు చెల్లించుకుంటే సకాలంలో అప్పు తీరి వాహనం సొంతమవుతుంది. అంతేకాకుండా ఈ రిక్షాకు రిజిస్ట్రేషన్, భీమా సౌకర్యం, పన్ను చెల్లింపు వంటివి ప్రభుత్వం అందించే సబ్సిడీ రూపంలో వీటిని లబ్ధిదారునికి ఉచితంగా సమకూరుస్తారు. 2019 నుంచి ఈ లోడింగ్ రిక్షాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ బ్యాంకు ద్వారా రుణం పొందడం ఇదే మొదటిసారి. ఈ రిక్షా మూలంగా పర్యావరణానికి విఘాతం కలగకుండా ఉండడమే కాకుండా ఖర్చు తగ్గి డబ్బు ఆదా కాగలదు. టన్నున్నర బరువు సామర్థ్యం గల ఈ వాహనం శ్రామికులోకానికి ఎంత ఉపయోగకరమని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దీంతో గురువారం మాడుగుల గ్రామానికి చెందిన గల్లా నాయుడుకు మొదటిసారిగా యూనియన్ బ్యాంక్ ద్వారా ఈ లోడ్ రిక్షాకు రుణ సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకు జిల్లాలో ఏ కంపెనీ కూడా బ్యాంకు రుణం ద్వారా ఈ లోడ్ రిక్షాకు సౌకర్యం కల్పించలేదు. కానీ మొదటిసారిగా రావికమతానికి చెందిన అంకిత ఆటోమొబైల్స్ వారు ఈ సౌకర్యాన్ని కల్పించడంతో పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. అలాగే డీజిల్‌తో కూడిన లోడింగ్ రిక్షాలు కొనుగోలు చేసుకోవడం ద్వారా రోజుకి 200 నుంచి 300 వరకు ఖర్చు కాకుండా పర్యావరణానికి ముప్పు వాటిలో అవకాశం ఉందని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం కేవలం కిలోమీటర్కు ఒక రూపాయి ఖర్చుతో పర్యావరణానికి హాని కలగాకుండా ఉండగలదని భావించారు. చిరు వ్యాపారులకు శ్రామిక లోకానికి ఇదొక వరమనీ బ్యాంకర్లు, ఆటోమొబైల్స్ వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ బ్యాంకు ద్వారా మాడుగుల్లో మరి కొంతమంది ఈ లోడింగ్ రక్షణ పొందేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా మాడుగుల యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి.విశ్వనాథం మాట్లాడుతూ బ్యాంకు నిబంధనలు ప్రకారం అర్హులైన వారికి ఈ లోడింగ్ రిక్షాకి రుణ సౌకర్యం కల్పిస్తామని అవసరమైన వారు సంప్రదించవచ్చున్నారు.

# నేలరాలిన మామిడి.. ఆందోళనలో రైతులు



**వేపాడ, మే 25 ప్రభాతవార్త:**
వేపాడ మండలంలోని పలు గ్రామాల్లో బుధ, గురువారాల్లో కురిసిన భారీ వర్షానికి, పెనిగాలుల తాకిడికి మామిడి కాయలు నేల మట్టమయ్యాయి. దీంతో లక్షల రూపాయల పెట్టుబడి రాక నష్టాల పాలయ్యామని పలువురు వ్యాపారులు, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మామిడి తోటలు పూత రాకముందే లక్షల రూపాయల పెట్టుబడి పెట్టామని, ఈ ఏడాది కొంతవరకు పంట బాగుందని ఆశించామని తీరా అకాల వర్షం, ఈదురు గాలులు దాటికి తమ ఆశలన్నీ అడియాశలు అయ్యాయని పలువు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మామిడికాయలు పెరుగుతున్న సమయంలో వడగండ్ల వాన పడి కాయలు పై మచ్చలు రావడంతో తక్కువ ధరకు విక్రయిస్తున్నామని వాపోయారు. ఈ పరిస్థితుల్లో రెండు రోజులు కురిసిన వర్షాలకు, పెనుగాలులకు మామిడికాయలన్నీ నేల రాలి పోయాయని, దీంతో లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# నాడు-నేడు పనులకు సిమెంట్ సరఫరా చేయాలి




**పార్వతీపురం, మే 25 ప్రభాతవార్త :**
నాడు-నేడు పనులకు సిమెంట్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నాడు-నేడు పనులకు తక్షణం 2,300 మెట్రిక్ టన్నుల సిమెంట్ అవసరం ఉందని, మొత్తం 4,500 మెట్రిక్ టన్నుల సిమెంట్ సరఫరా చేయాలని అన్నారు. నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని శాయశక్తులా కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా వాతావరణ పరిస్థితులు పరిగణనలోకి తీసుకుని జిల్లాకు అవసరమగు సిమెంట్ సరఫరా చేయాలని కోరారు. ఆసుపత్రుల్లో ప్రసూతి గదులను ఆధునిక వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరణ చేయుటకు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంజూరు చేయడం జరిగిందని, వాటి పనులు నిలిపివేస్తూ ఎపిఎంఎస్ఐడిసి ఉత్తర్వులు జారీ చేసిందని పనులు మధ్యలో ఉన్నాయని దానిని పునరాలోచించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్.ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. ప్రేమ్ కుమార్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి బి.సూర్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వేసవి విజ్ఞాన శిబిరంలో

# విద్యార్ధులకు క్విజ్ పోటీలు నిర్వహణ



**రామభద్రపురం, మే 25 ప్రభాతవార్త :**
రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన స్థానిక మండల విద్యా శాఖాధికారి ఎ.తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా దేశనాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన వివిధ రకాలైన కథలకు సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైంది. తరువాత విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించిన ప్రశ్నలతో క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వినియోగించుకొని విజ్ఞానవంతులవ్వాలని ఎంఇఒ, లైబ్రేరియన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 38 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన : బీజేపీ



**వంగర, మే 25 ప్రభాతవార్త :**
వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటం చేస్తుందని విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహన రావు అన్నారు. వైసీపీ పాలనలో అవినీతి పెరిగిపోయి రాష్ట్రాన్ని నాశనం చేసేసారని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని తెలిపారు.గురువారం వంగరలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ అద్యర్యంలో కేంద్ర ప్రభుత్వం మే 26తో తొమ్మిది సంత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయంచింది. ఈ సమావేశంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షుడు వియ్యాపు లక్ష్మి నాయుడు, గడసాన దుర్గారావు పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్పస్వామివారి

# పంచాలయం వార్షికోత్సవ వేడుకలు



**విజయనగరం టౌన్, మే 25 ప్రభాతవార్త :**
పట్టణంలోని ఉడా కాలనీలో వేంచేసియున్న ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి పంచాలయం 12వ వార్షి కోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం 6నుండి స్వామి వారికి ఆలయ అర్చకులు జయంతి శ్రీనివాస్ పంచామృత అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోట్ల సుగుణాకర రావు, కందాళ సాయిబాబా గురుస్వామి, శ్రీను గురు స్వామి, జె. రామచంద్ర రాజు, రజనిరాజు, వాసుస్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. రాత్రికి పడి పూజ నిర్వహిస్తామని కమిటీ అధ్యక్షుడు సుగుణాకరరావు తెలిపారు.

# ముగిసిన సుపద జ్ఞాన విజ్ఞాన తరగతులు



**ఎల్.కోట, మే25 (ప్రభాత వార్త) :**
మండల కేంద్రంలో గల సుఫద ఆశ్రమం ద్వారా శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో మే 10 నుంచి ఆశ్రమ నిర్వాహకులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుఫద జ్ఞాన విజ్ఞాన తరగతుల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 15 రోజుల పాటు విద్యార్థులకు తెలుగు భాషపై పట్టు సాధించే విధంగా శిక్షణ ఇవ్వడంతో పాటు శ్లోకాలు దేశ భక్తి గీతాలు సూర్య నమస్కారాలు, యోగాసనాలు మొదలగు వాటిపై పలువురు నిపుణులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించారు. విద్యార్థులకు వారు నేర్చుకున్న విద్యపై పలు పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికీ ముఖ్యఅతిధిగా పాల్గొన్న సూఫద ఆశ్రమ వ్యవస్థాపకులు యూ.వి.ఎన్.రాజు మాస్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా రాజు మాస్టర్ మాట్లాడుతూ సూఫద ఆశ్రమం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం విద్యార్థులను సంస్కారవంతులుగా తయారు చేయడమే లక్ష్యమన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఆశ్రమం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ధార్మిక, నైతికత, భారతీయ సంస్కృతి సంప్రదాయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సంస్కారం లేని విద్య వ్యర్థమన్నారు. మరో ముఖ్య అతిధి ఎల్.కోట ఎంఈఓ సి.హెచ్. కూర్మారావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లి దండ్రులు పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. వారి ఆశీస్సులు తీసుకుంటే మనలో అహంకారం నశించి సంస్కారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సాయినాన్న, ఉపాద్యాయులు పెంటపల్లి వాసు, పతివాడ సతీష్ కుమార్, అల్లం మహేష్, దొడ్డి నాగార్జున, ప్రకాశం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని

# సందర్శించిన ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మే 25 ప్రభాతవార్త :**
ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మే ఒకటి నుండి మే 31 వరకు జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్, యోగా శిక్షణ శిబిరాన్ని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, శాసన మండల సభ్యులు సందర్శించారు. ఇక్కడ క్రీడాకారులు చేస్తున్న సాధనను పరిశీలించి క్రీడల వలన ఉపయోగాలు గురించి క్రీడాకారులు తెలియజేసి అనంతరం యోగా సాధన చేస్తున్న క్రీడాకారుల యోగాసనాలు తిలకించి చిన్నారులు చేస్తున్న యోగాసనాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రఘురాజు వారికి ప్రనాయామం, సూర్య నమస్కారాలు, ఆసనాలపై సూచనలు చేశారు. అనంతరం యోగా నేర్పుతున్న కోచ్ కళ్యాణిని అభినందిస్తూ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు ఎక్కడ ఉంటే అక్కడ కడాకారులు కోకొల్లలుగా తయారవుతారని కొనియాడారు. వెంటనే వీరికి టోర్నమెంట్ కండక్ట్ చేసి వారికి బహుమతులు అందించాలని దానికయ్యే 15 వేల రూపాయల ఖర్చు నేనే భరిస్తానని తెలియజేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరానికి లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని దానిని దాతలు సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం గుడ్డు, పాలు అందజేస్తున్నామని పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి క్రీడాదుస్తులు అందిస్తున్నామన్నారు.ఈ శిక్షణ శిబిరం ఈనెల 31వ తేదీ వరకు జరుగుతుందని 26వ తేదీ నుండి వీరందరికీ వివిధ గ్రూపులుగా విభజించి సింగిల్స్, డబుల్స్ టోర్నమెంట్ నిర్వహిస్తామని, అలాగే యోగా డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహిస్తామని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు జడ్పిటిసి ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు స్థానిక నాయకులు బుజ్జిబాబు విశ్రాంత ఉపాధ్యాయులు మండా జోగారావు, అల్లు గోవింద తానవరపు గోవింద పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ విశ్రాంత ఆర్మీ పి.వెంకట్రావు కె.సతీష్, బ్యాడ్మింటన్ కోచ్‌లు బి.హారిక, పి.మౌనిక, జాన కేశవ ,యోగా కోచ్ కళ్యాణి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు



**సాలూరు, మే25 ప్రభాత వార్త :**
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయాలు ఏర్పాటు చేసి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఉదయం స్థానిక సీతారామ కళ్యా ణ మండపంలో డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ చూపెట్టిన వాలంటీర్లకు సేవమిత్ర, సేవ రత్న ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ఎన్నో పథకాలు సేవా కార్యక్రమాలు అందుతున్నాయని, ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఇది వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్ రెడ్డి అందించడంతో ప్రజలు జేజేలు పలుకుతున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తెలియజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, జర్జాపు ఈశ్వరరావు, రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె జగన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రాంబాయి పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

### - టిడిపి నేత కరణం శివ రామకృష్ణ పిలుపు



**గజపతినగరం, మే 25 ప్రభాతవార్త :**
ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరగనున్న మహానాడు వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏటా తమ పార్టీ ప్రతిష్టాత్మంగా ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈ ఏడాది ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా మహానాడు మరింత ప్రత్యేకం కానున్నదన్నారు. నాయకులు, కార్యకర్తలు సౌకర్యార్థం నియోజకవర్గం నుంచి బస్సులు, కార్లు మహానాడుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్తిరెడ్డి వెంకటరమణ, లంక సత్యనారాయణ, లంక చిన్నమనాయుడు, కర్రి సత్యనారాయణ, పైడిరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో శిక్షణా తరగతులకు విశేష స్పందన



**దత్తిరాజేరు, మే 25 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన దత్తిరాజేరు గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు విద్యార్థులు నుండి మంచి స్పందన లభిస్తుందని గ్రంథాలయ శాఖాధికారి శ్రీనివాస్ రాజు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు చందమామ కథలు అక్బర్ బీర్బల్ కథలు వంటి వినోద దాయకమైన కథలు చదివించడం విద్యార్థులకు గణితంలో మెలకువలు గురించి నేర్పించడం వారి చదివే పుస్తకాల కోసం ఒక్కొక్కరిని తిరిగి అడగడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులు వల్ల విద్యార్థులకు వేసవి సెలవులు ఎంత ఉపయోగమన్నారు. పిల్లలు గ్రంథాలయానికి వెళ్లి చదువుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాసేవలో వాలంటీర్ల పాత్ర కీలకం



**గరివిడి, మే 25 ప్రభాతవార్త :**
ప్రజాసేవలో వలంటీర్ల పాత్ర కీలకమని చీపురుపల్లి ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు చేరవేయడంలో వలంటీర్ల కీలక భూమిక పోషిస్తున్నారని మీసాల, వాకాడ పేర్కొన్నారు. మండలం లోని కోనూరులో అర్తమూరు, కోనూరు, దేవాడ, తోండ్రంగి, శివరాం పంచాయతీలకు చెందిన వాలంటీర్లకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలను ప్రదానం చేసిన విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావులు అనంతరం మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ వారు అభ్యున్నతే ధ్యేయంగా పురోగమిస్తున్న ముఖ్యమంత్రి పాలన చూసి పొరుగు రాష్ట్రాలు ఎంతో సంబర పడుతూ పథకాలు అమలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించే వలంటీర్లు సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు. వలంటీర్లు రాబోయే రోజుల్లో నేతలుగా మారే అవకాశం ఉందన్నారు. వలంటీర్లు లబ్దిదారుల నేస్తాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు, వైస్ ఎంపిపిలు గణపతిరాజు, వెంకట అప్పలరాజు, గుడివా వెంకట శ్రీరాములునాయుడు, కోనూరు సొసైటీ అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు తదితరులు పాల్గొని వలంటీర్ల సేవల్ని కొనియాడారు. వలంటీర్లు నిజాయితీగా సేవలందించి ప్రభుత్వానికి ఖ్యాతి తేవాలని, నిరుపేదల మదిలోని నిలవాలని వక్తలు ఆకాంక్షించారు.

# చెట్టు కొమ్మ విరిగిపడి ఇరువురికి గాయాలు



**దత్తిరాజేరు, మే 25 ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల కోమటిపల్లి రైల్వే స్టేషన్‌లో చెట్టు కొమ్మ విరిగి ఇనుముల పార్వతికి తీవ్ర గాయాలయ్యాయి. రాజేశ్వరి స్వల్ప గాయాలు తగిలాయన్నారు. రాయగడ నుండి విశాఖపట్నం వెళ్లే పాసింజర్ రైలు కోమటిపల్లి రైల్వే స్టేషన్‌లో దిగి వెళుతుండగా గురువారం సాయంత్రం ఈదురు గాలులకు చెట్టు కొమ్మ విరిగి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టి.బూర్జవలస గ్రామంలో మేనల్లుడు మరణించాడని చూడడానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. గ్రామస్తులుకు ఫోన్ చేయగా ఎంపిటిసి మంత్రి అప్పలనాయుడు వచ్చి తీవ్ర గాయాలుతో ఉన్న వ్యక్తిని దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం. 108 ద్వారా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 26 మే 2023

# ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోండి

### - గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

### - డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.వి.రమణకుమారి



**విజయనగరం, మే25 (ప్రభాత వార్త) :**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోవాలని, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్.వి.రమణకుమారి కోరారు. తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ సేవల గురించి వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 21 నుంచి, ప్రతీ పిహెచ్‌సి వైద్యులు 104 వాహనాల ద్వారా నెలలో రెండుసార్లు గ్రామాలకు వెళ్లి, వారి ఊరిలోనే వైద్యాన్ని అందించడం జరుగుతోందని చెప్పారు. దీనికోసం గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యులు ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాధారణ పేషెంట్లను చూస్తున్నారని, మధ్యాహ్నం నుంచి బాలింతలు, మంచానికే పరిమితమైన రోగులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లలోని పిల్లలకు ఆరోగ్య తనిఖీలను నిర్వహిస్తున్నారని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 2.23 లక్షల మందికి వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఉచితంగా మందులను అందించడమే కాకుండా 14 రకాల వ్యాధి నిర్ధారణా పరీక్షలను కూడా అక్కడే చేస్తున్నారన్నారు. ఇసిజి, హీమోగ్లోబిన్, గర్భ నిర్ధారణకు యూరిన్ టెస్ట్, ర్యాండమ్ గ్లూకోజ్ టెస్ట్ (షుగర్), మలేరియా టెస్ట్, హెచ్‌ఐవి టెస్ట్, డెంగ్యూ టెస్ట్, మల్టీపారా యూరిన్ స్ట్రిప్స్, ఆయోడిన్ టెస్ట్, వాటర్ టెస్టింగ్, హెపటైటిస్-బి పరీక్ష, ఫైలేరియాసిస్ పరీక్ష, సిఫ్లిస్ ర్యాపిడ్ టెస్ట్, విజువల్ ఇన్స్‌ఫెక్షన్, స్పూటమ్ తదితర పరీక్షలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ పరీక్షలవల్ల గుండె పోటు, టిబి, కేన్సర్ లాంటి వ్యాధులను ముందుగానే పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేయడం, చేయాలని కోరడం కూడా నేరమని డిఎంఅండ్‌హెచ్ఓ స్పష్టం చేశారు. దీనికి పాల్పడిన వారికి పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం 35 ఏళ్ల జైలు శిక్ష, రూ.50 వేలు నుంచి లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 15 ప్రభుత్వ, 81 ప్రయివేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. ప్రతీ స్కానింగ్ సెంటర్‌లో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపే ఫ్లెక్సీలను విధిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కానింగ్ సెంటర్లు ఇచ్చే బిల్లులు, రిపోర్టులపైనా ఈ విధంగానే ముద్రించాలని సూచించారు. అలాగే వివిధ రకాల స్కానింగ్ ఛార్జీలను తెలిపే బోర్డులను తెలుగు, ఇంగ్లీషు భాషల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఇలా రెండు రకాల బోర్డులను ఏర్పాటు చేయని స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ప్రతీ స్కానింగ్ సెంటర్‌లో ఫారంఎఫ్ రిపోర్టులను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, ప్రతీనెలా వాటిని తమ కార్యాలయంలో అందజేయాలని డిఎంఅండ్‌హెచ్ఓ సూచించారు.

# కూలిన విద్యుత్ స్తంభాలు.. అంధకారంలో గ్రామాలు



**వేపాడ, మే 25 ప్రభాతవార్త :**
వేపాడ మండలంలోని పలు గ్రామాల్లో బుధ, గురువారాల్లో వీచిన ఈదురు గాలుల బీభత్సానికి విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. దీంతో పలు గ్రామాల్లో రెండు రోజులుగా అంధకారం అలముకుందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది విద్యుత్ సమస్యలను పరిష్కరించి కొన్ని గ్రామాలకు సరఫరాను పునరుద్ధరించినా, మరికొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట పిల్లలు, వృద్ధులతో, దోమల బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి సచివాలయానికి సిబ్బందిని నియమించినప్పటికీ, రెండు రోజులైనా సరే పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సంబంధిత అధికారులు స్పందించి పగటిపూట ఎలా ఉన్నా రాత్రిపూట విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, సిబ్బందిని అప్రమత్తం చేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అదించే విధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### - బొబ్బిలి కోటలో అభిమానులను సన్మానించిన యువరాజు బేబినాయన





**బొబ్బిలి, మే 25 ప్రభాతవార్త :**
ఆంధ్రుల అభిమాన నటుడు, నవరస నటనా సార్వభూముడు, స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని గురు వారం బొబ్బిలి కోటలో ఎన్టీఆర్ వీరాభిమానులను బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బేబినాయన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరి మధ్య ఘనంగా సన్మానించారు. ఎన్టీఆర్ అభిమానస్తులుగా ఉండటమే కాకుండా తెలుగుదేశం పార్టీ పెట్టిన నుండి వీరందరూ ఈనాటివరకు కూడా అన్న నందమూరి ఆశయాల కోసం తెలుగుదేశం పార్టీకి నిబద్ధతగా కట్టుబడి ఉంటూ నందమూరి వంశ అభిమానులుగా కొనసాగుతున్నందున వీరందరి సేవలను గుర్తించి వారికి ఈవిదంగా సన్మానం చేయడం చాలా గర్వకారణంగా ఉందని బొబ్బిలి యువరాజా బేబినాయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు చేసిన ఎస్ఐ



**రామభద్రపురం, మే 25 ప్రభాతవార్త :**
మండలం హెడక్వార్టర్‌లో బైపాస్ రోడ్ జంక్షన్‌లో గురువారం ఎస్ఐ బి. సురేంద్ర నాయుడు, సిబ్బంది ముమ్మరంగా వాహనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఈ జంక్షన్ నుంచి నాలుగు వైపులా వాహన ప్రయాణం సాగుతున్నందున అక్రమంగా తరలిస్తున్న గంజాయి గానీ అనుమతి లేని నిషేధిత వస్తువులు గానీ, మత్తు పదార్థాలు గానీ ప్రభుత్వ అనుమతి లేని, చట్ట విరుద్ధమైన పత్రములు కలిగి ఉన్న ఏ వాహనం మినహాయింపు లేకుండా, తగిన శిక్ష, జరిమానా విధించడం జరుగుతుంది. ఇటీవల మండల పరిధిలో కొన్ని గ్రామాలలో జరిగిన గ్రామ దేవత పండుగలు నిర్వహిస్తున్న సందర్భంగా మత్తు పదార్థాలను నాటు సారాలను తరలించకుండా నియంత్రిస్తున్నాం అని చెప్పారు.

## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి



**పార్వతీపురం, మే 25 ప్రభాతవార్త :**
ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు (రెట్రో ఫిట్టేడ్ మోటార్ త్రీ వీలర్స్) మోటార్ వాహనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మోటార్ వాహనాల సహాయంతో వ్యాపారం చేసుకొని స్వయం ఉపాధితో జీవన ప్రమాణాలు పెంపొందించుకునే విధంగా ప్రభుత్వం వారిలో ఆత్మస్థైర్యం నింపుతుందని తెలిపారు. అనంతరం నియోజక వర్గంలోని అర్హులైన పది మంది విభిన్న ప్రతిభావంతులకు మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ యూనిట్ విలువ లక్షా 20 వేలు గల మోటార్ వాహనాలను జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని 40 మంది అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, ఎమ్‌పిడిఓ మజ్జి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధం



**వేపాడ,మే 25 ప్రభాతవార్త:**
వేపాడ మండల పశు వైద్య కేంద్రంలో 75% రాయితీపై ఒక టన్ను పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల పశువైద్యాధికారి బి.సింహాచలం నాయుడు తెలిపారు. 5 కిలోల ప్యాకింగ్‌లో రైతులకు విత్తనాలను సరఫరా చేస్తున్నామని, ఒక్కొక్క కిట్టు ధర 115 రూపాయలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున అదును చూసుకొని సకాలంలో విత్తనాలు వేసుకొని పశుగ్రాసం కొరతను నివారించుకోవాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల్లో కూడా పశుగ్రాస విత్తనాలు సిద్ధంగా ఉంచామని రైతులందరూ వారి పరిసరాల్లో ఉన్న కేంద్రాలకు వెళ్లి విత్తనాలను తీసుకోవాలని ఆయన కోరారు.

## గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా

### – ఎస్ఈబి సీఐ ధర్మారావు



**శృంగవరపుకోట, మే 25 ప్రభాతవార్త :**
గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్.కోట ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మారావు తెలిపారు. గురువారం ఎస్ఈబి సీఐ ధర్మారావు ఆధ్వర్యంలో మండలంలోని బొడ్డవరలో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చిన వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ధర్మరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక నిఘాతో పాటు విశృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మత్తు పధార్థాలు, మాధకద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 11న మహా ర్యాలీ : ఆమ్ ఆద్మీ



**విజయనగరం టౌన్, మే 25 ప్రభాతవార్త :**
ఢిల్లీ పాలనాధికారంపై కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ను నిరసిస్తూ జూన్ 11 న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో శాంతి భద్రతలు, పోలీస్, భూములకు సంభందించి మాత్రమే లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారం ఉంటుందని, అధికారుల పోస్టింగ్స్, బదిలీలు, సంక్షేమ పథకాలతో సహా సర్వాధికారం అక్కడ ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికే ఉంటుందని సుప్రీం కోర్ట్ ఇటీవల స్పష్టమైన తీర్పు నిచ్చిందన్నారు. దీనిని జీర్ణించుకోలేని కేంద్రం సుప్రీం కోర్ట్ తీర్పును అపహాస్యం చేసేలా పాలనాధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, ఈ ఆర్డినెన్స్ గానీ బిల్లుగా మారితే దేశానికే ప్రమాదమన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్రం వాటిని కాలరాసేలా వ్యవహరించడం దేశానికి మంచిది కాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్ధతు కూడగడుతున్నామని, రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యువజన నాయకులు టీవీ నర్సింహులు, నయీమ్, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చింతాలమ్మ పండగలో పాల్గొన్న గొంప క్రిష్ణ



**శృంగవరపుకోట, మే 25 ప్రభాతవార్త :**
మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ రాజీపేట గ్రామంలో గురువారం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు ఆహ్వానం మేరకు ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ పాల్గొన్నారు. గొంపక్రిష్ణ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనురాజు నివాసంలో ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందిన వారికి ఆఫర్ లెటర్స్ అందజేత



**గుమ్మలక్ష్మీపురం, మే 25 ప్రభాతవార్త :**
ఆంధ్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన స్కిల్ హబ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కురుపాం నియోజికవర్గంలో గవర్నెంట్ పాలిటెక్నిక్ కళాశాల, గుమ్మలక్ష్మీపురంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో 29 మంది గిరిజన మహిళలు శిక్షణ పొందారు. గురువారం 2050 హెల్త్ కేర్ సంస్థతో జరిగిన జాబ్ డ్రైవ్‌లో 20 మంది గిరిజన మహిళలు ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ విష్ణు చరణ్ చేతుల మీదుగా ఉద్యోగా అవకాశం పొందిన మహిళలకు ఆఫర్‌లెటర్ ఇవ్వడం జరిగింది. ఉద్యోగం పొందిన అభ్యర్థులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి యు.సాయికుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం మే 25 ప్రభాతవార్త :**
ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని గల గిరిజన సహకార సంస్థ మెయిన్ గోదాంలో పనిచేస్తున్న కళాసీలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు కళాసిలు కొద్ది గంటల సేపు తమ పనులను నిలిపివేశారు దీంతో జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ కలుగజేసుకొని పౌర సరఫరాల శాఖ అధికారులతో చర్చించారు. అధికారులు పెంచిన వేతనాలను అమలు చేసేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇవ్వడంతో కళాసిలు తమ నిరసనను విరమించు కున్నారు. అనంతరం కళాసిలు తమ పనులను యధావిధిగా కొనసాగించారు. ఈ నిరసనలో కళాసి యూనియన్ నాయకులు గోపాల్, ప్రసాద్, ప్రకాష్ కళాసిలు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలు అమలు చేయాలి

### – గిరిజన సంఘం డిమాండ్



**పాచిపెంట, మే 25 ప్రభాతవార్త :**
గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేశారు. మండలంలో గురువారం జీలికివలస చిట్టెలభ సిల్లమామిడి జంక్షన్ వద్ద గిరిజన సంఘం నాయకులు శిల్పజన్ని శ్రీరాం కొర్ర కళ్యాణ్ ఆధ్వర్యంలో గిరిజన చట్టాలు అమలు చేయాలని గ్రామ సభలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పీసా చట్టం అమల చెయ్యాలని నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన చట్టాలను తుంగలో తోస్తూ రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీలో పెట్టి గిరిజనులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులు బెంతు వరియాలను గిరిజన జాబితాలో చేర్చడాన్ని విరమించుకోవాలని తక్షణమే అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే రద్దుచేసి గిరిజనులకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మౌలిక సదుపాయాలు లేక గిరిజనులు విద్యా వైద్యానికి దూరం అవుతున్నారని వారికి ఎటువంటి భరోఇ వ్వని ప్రభుత్వాలు మరల గిరిజనులకు ఈ విధంగా ద్రోహం చేయడం సరైంది కాదని గిరిజన నాయకులు తెలిపారు. దీనిపైన గిరిజనులంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు . గిరిజనులకు మద్దతుగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలను గిరిజన చట్టాలను కాపాడాల్సిన బాధ్యత పాలకులకు ఎంతైనా ఉందని 1956 నాటి అప్పటి రాష్ట్రపతి ఆమోదించిన పంచాయతీరాజ్ వ్యక్తులు గ్రామసభలను ప్రాధాన్యత ఇచ్చి గిరిజన హక్కులను కాపాడాలని రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. గిరిజనులంతా చేస్తున్న న్యాయమైన పోరాటానికి అన్ని ప్రజా సంఘాలు ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా అండగా నిలబడాలని నాన్ షెడ్యూల్ గ్రామాలన్నీ షెడ్యూల్ గ్రామాల్లో చేర్చి గిరిజన భూములకు రక్షణ కల్పించాలని అల్లూరి కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## దిబ్బగుడ్డివలస గ్రామ క్షేత్రసహాయకురాలు సస్పెన్షన్

**బొబ్బిలి: మే26 ప్రభాత వార్త :**
మండలంలో దిబ్బగుడ్డివలసగ్రామ జాతీయ ఉపాధి హామీ క్షేత్ర సహాయకురాలు సి శ్రీదేవిని సస్పెన్షన్ చేసినట్లు జిల్లా డ్వామా పీడీ జి.ఉమాపరమేశ్వరి తెలిలియజేసారు. ఇటీవల ఆమె క్షేత్రస్థాయిలో ఆనేక ఆరోపనులు ఎదుర్కోనడంతో విచారణ చేసి ఆమెపై వచ్చిన ఆరోపణలు నిజమయ్యాయని, ఈమెపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, ఏపిఓ జనార్ధన రావు ఆదేశాలు జారీచేసారు. ఈలా ఎవరైనా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి : ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, మే 25 ప్రభాతవార్త :**
నాలుగేళ్ళ పాలనలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం రామభద్రపురం మండలం కొత్త రేగ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా?సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల సంతోషంగా ఉన్నారా లేదా అని ప్రజలను ఆరా తీశారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్సీపి అని కొనియాడారు.ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి చేకూరిన లబ్ధిని వివరిస్తూ ప్రభుత్వం ముద్రించిన బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ,సర్పంచ్ గొట్టాపు రాజు,ఎంపీటీసీ పెద్దింటి రామి నాయుడు, మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామమణి, వైసీపీ నాయకులు పెద్దింటి పైడిపునాయుడు, గొట్టాపు పైడిపునాయుడు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న

## మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట, మే 25 ప్రభాతవార్త :**
మండలంలో రాజీపేట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు, గురువారం గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారి జాతరలి సందర్భంగా ముఖ్య అతిథిగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో శ్రీ చింతాలమ్మ తల్లి అమ్మవారి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి, క్లస్టర్ కోఆర్డినేటర్ ఇందుకూరి శ్రీను రాజు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర సెక్రటరీ చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పల రాజు (సాయిరాం), వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయుడు, టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు గొర్రుపోటు రోహిణీ కుమార్, సిముసిరి కొండలరావు, మౌళి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తారాడలో వాలంటీర్లకు ఘన సన్మానం



**సంతకవిటి, మే 25 ప్రభాతవార్త :**
మండలంలో తారాడ గ్రామంలో గల సచివాలయం పరిధిలో వాలంటీర్లు అందరికీ గురువారం సన్మానం చేసి వందన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తాలడ సర్పంచ్ కనకాల సన్యాసినాయుడు చేతుల మీదుగా వాలంటీర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ ఆచారి కూడా పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లాలని సూచించారు. ప్రజల నుంచి మనకి ఫిర్యాదులు రాకుండా ఉండాలని చెప్పారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

### – ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి



**వీరఘట్టం, మే 25 ప్రభాతవార్త :**
మండలం తూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. వీరఘట్టం మండలం తూడి గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కళావతి పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న 350 ఇళ్లకు వెళ్లి గత నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి కుటుంబంకు ఎంతెంత లబ్ధి చేకూరింది. ఏయే పథకాల ద్వారా ఎంత మొత్తం వారి బ్యాంకు ఖాతాలో జమ అయ్యిందో క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న ఏకైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వారి సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి వెంటనే అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పత్రి విజయకుమారి, సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, ఏఎంసి వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి లీలాప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డిజిటల్ మోసాలు,

## రుణ యాప్‌లపై అప్రమత్తం చేయాలి

### – విజయనగరం డిఎస్‌పి గోవిందరావు



**నెల్లిమర్ల, మే 25 ప్రభాతవార్త :**
డిజిటల్ మోసాలు, రుణ యాప్ లపైన ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మహిళా సంరక్షణ కార్యదర్శులదేనని విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు సూచించారు. నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌ను ఆయన తొలిసారిగా గురువారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఎస్ఐ నారాయణరావుతోనూ, సిబ్బందితోనూ మాట్లాడారు. రికార్డుల నిర్వహణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. మండలంలోని వివిధ వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడారు. అనధికార చిట్టీలు, పప్పుల చిట్టీల వల్ల ప్రజలు మోసపోతున్నారని, ఈ విషయాల్లో ప్రజలకు అప్రమత్తం చేయడంలో మహిళా కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలన్నారు. రుణ యాప్‌ల గురించి కూడా అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

## టీడీపీ శ్రేణులు మహానాడుకి తరలిరావాలి



### మాజీ ఎమ్మెల్యే కోళ్ల పిలుపు

**లక్కవరపుకోట, మే 25 ప్రభాతవార్త :**
రాజమహేంద్ర వరంలో జరగబోయే టీడీపీ పార్టీ మహానాడుకు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పిలుపు నిచ్చారు. గురువారం ఎల్.కోటలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం (వేమనగిరి)లో ఈ నెల 27,28 తేదీల్లో జరగనున్న మహానాడు సభలకు ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాంప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి సారథ్యంలో నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి తెలుగుయువత, తెలుగు మహిళా తెలుగు రైతు, విశాఖ పార్లమెంటరీ, రాష్ట్ర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ శ్రేణులంతా అధిక సంఖ్యలో తరలి వచ్చి మహానాడు సభలను విజయంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంసెట్‌లో పదవ ర్యాంకు సాధించిన శ్రీజ



**గుర్ల, మే 25 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన గుర్ల గ్రామానికి చెందిన మీసాల ప్రణతి శ్రీజ ఎంసెట్‌లో స్టేట్ పదోర్యాంకు సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన శ్రీజ జెఈఈలో కూడా 99వ ర్యాంకు సాధించి సత్తా చాటిందిఆ. తల్లి అన్నపూర్ణ, తండ్రి అప్పలనాయుడులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఉన్నత చదువులు చదవి తన కల నెరవేరే వరకు పట్టుదలంతో ఉన్నానని చెప్పారు.

## వాలంటీర్ల సత్కార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నాం

### – 3వ వార్డు మొయిద శ్రీనివాసరావు



**నెల్లిమర్ల, మే 25 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల వార్డు సచివాలయంలో 26న సోమవారం జరుగునున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు అధికార వైసిపి పార్టీకి చెందిన నగర పంచాయితీ 3వ వార్డు కౌన్సిలర్ మొయిద శ్రీనివాస రావు స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తన 3వ వార్డులో పనిచేస్తున్న ఐదుగురు వాలంటీర్లు తమ వార్డు వారు కాదని, వేరే ప్రాంతానికి చెందిన వారని, అందువల్ల వారు కేవలం ఫించను సొమ్ము పంపిణీ మాత్రమే చేసి మిగిలిన సమయాల్లో వార్డు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ విషయంపై నగరపంచాయితీ అధికారులకు ఫిర్యాదుచేసినా అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. అందువల్ల వలంటీర్లకు వందనం పేరిట వలంటీర్లకు జరిగే సత్కార కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. తనతో పాటు 2వ వార్డు కౌన్సిలర్ పైల భారతి కూడా బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇద్దరం కార్యక్రమానికి హాజరు కాబోమని ప్రకటించారు.

### డిప్యూటీ స్పీకర్ జన్మదినం సందర్భంగా

## 28న పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ




**విజయనగరం టౌన్, మే 25 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ నెల 28న నగరంలో వైసీపీ శ్రేణులు, యువజన విభాగం ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు వెల్లడించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆసపు వేణు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన అభిమాన నాయకుడు, అందరి ఆశాజ్యోతి అయిన కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవ వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా 27వ తేదీన రక్తదాన శిబిరాలు, 28వ తేదీన సేవాహిత కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. 27వ తేదీన మొత్తం ఆరు జోన్లుగా విభజించి జోన్ల వారీగా రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. 28వ తేదీ ఉదయం కోలగట్ల నివాసంలో కేకును కట్ చేసిన అనంతరం సేవా కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. 11 గంటలకు ప్రకాష్ సిల్క్ ప్యాలెస్ వద్ద పేదలకు చెప్పులు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. 12 గంటలకు కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద ఫుడ్ బ్యాంక్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించినున్నట్లు చెప్పారు. రక్తదాన శిబిరాలను నిర్వహించి విరివిగా రక్తాన్ని బ్లడ్ బ్యాంకులకు అందజేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సర్వజన ఆస్పత్రి, ఘోషాసుపత్రి, ప్రేమ సమాజం, అందుల పాఠశాలలో వితరణ కార్యక్రమాలను, వివిధ వీధులలో గ్రామాల్లో ఉన్న దేవాలయాలలో అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో జోనల్ వారీగా యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారునాయుడు, జోనల్ ఇన్‌ఛార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలి



**సీతంపేట, మే 25 ప్రభాతవార్త :**
రెండవ విడత మంజూరైన నాడునేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల ఎంపీడీఓ సత్యం సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పిఆర్, మంచినీటి విభాగం, విద్యుత్‌శాఖ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభం నాటికి నాడు-నేడు పనులు పూర్తి చేయాలన్నారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వచ్చే వినతులు, ఎస్టీమేట్‌లపై అలసత్వం వహించరాదన్నారు. సమావేశంలో ఎంఇఓ ఆనందరావు ఉన్నారు.

## క్రైస్తవుల సమస్యలపట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న
# సిఎం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞత కలిగి ఉండాలి

**-ముఖ్య అతిథి బొల్లవరపు జాన్‌వెస్లీ -జీవిత సమస్యలకు పరిష్కారం పుస్తకావిష్కరణ**

జగదాంబ, మే 25, ప్రభాతవార్త



రాజోలులోని పీనియల్ చర్చిలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో కెపిడబ్ల్యుఎ అధ్యక్షులు బిషప్‌శ్రావణ్‌కుమార్ ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో పాస్టర్లు చేసిన సేవలను కొనియాడుతూ కెపిడబ్ల్యుఎ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది ఈ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండే విధంగా మంచి పేరు తేవాలని సూచించారు. అందరూ కలిసి ఐక్యమత్యంతో పనిచేయడం వల్లే ఈ రోజు ఈకెపిడబ్ల్యుఎ ద్వారా ఇన్ని మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం డాక్టర్ మేరీ అనిత అనువదించిన పరిశుద్ధగ్రంథం నుండి 'జీవిత సమస్యలకు పరిష్కారం' అనే పుస్తకాన్ని కెపిడబ్ల్యుఎ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ కెపిడబ్ల్యుఎ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవుల సేవల పట్ల సమస్యలపట్ల ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని, గౌరవ వేతనం భారతదేశంలో ఎక్కడా లేని విధంగా క్రైస్తవులకు ఆంధ్రప్రదేశ్‌లోఅందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వ్యలు చేపడుతుందన్నారు. జెరూసలేం వెళ్ళే యాత్రికులకు ఇస్తున్న 60 వేల రూపాయల రాయితీని అర్హులైన వారు అందరూ సద్వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే నవరత్నాల రూపంలో క్రైస్తవులకు రూ.300 కోట్లు లబ్ది అందించడం జరిగిందన్నారు. క్రైస్తవుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న జగన్మోహనరెడ్డిపట్ల క్రైస్తవులు కృతజ్ఞతకల్గి ఉండాలన్నారు.ఈ కార్యక్రమం అనంతరం రూ.2 వేల రూపాయలవిలువచేసే బైబిళ్లను రెండు వందల మంది పాస్టర్లకు జాన్‌వెస్లీ చేతుల మీదుగా శాంతి సదన్ మినిస్ట్రీస్ అధినేత ఈద సిరిల్ జామువా ఆర్థిక సహాయంతో అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శరత్‌భూషణ్ ముఖ్య ప్రసంగీకులుగా వాక్యసందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరీ అనిత ,సంధ్య కోనసీమ జిల్లాక్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబూరావు, కెపిడబ్ల్యుఎ వైస ప్రెసిడెంట్ జి.యేసురత్నం గోడిపాలు, ప్రసాద్ కుంచె పేతురు వివిధ సంఘాల క్రైస్తవ నాయకులు మతపెద్దలు సంఘ కాపరులు కెపిడబ్ల్యుఎ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాడేరులో భారీ ఎత్తున ఆక్రమణలు తొలగింపు

పాడేరు,మే 25,ప్రభాతవార్త



పాడేరు పట్టణంలో భూకంపం వచ్చిందా? భూకంపం వస్తే ఏవిధంగా నివాషాలు, దుకాణాలు, షాపులు ధ్వంసం అవుతాయే అదే విధంగా గురువారం పాడేరు పట్టణంలో ఆక్రమణలు తొలగింపుతో అదే మాదిరిగా మారింది. అంబేద్కర్ జంక్షన్ నుంచి సినిమాహాలు,కాంప్లెక్సు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించడంతో ఎటుచూసినా శిధిలాలు కనిపిస్తూ భయంకరం ఈప్రదేశం అంతా దర్శనం ఇస్తున్నాయి.వివరాల్లోకి వెళితే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉద్యోగి వందేమాతరం శ్రీను పాడేరు పట్టణంలో ఇరువైపులా డ్రైనేజీలు,రోడ్లను ఆక్రమించి వ్యా పారులు ఉన్నారని దీంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య తీర్చాలని జిల్లా ఎస్పీ,పిఒ, సభకలెక్టర్, తహ శీల్దార్, ఆర్అండ్‌బి అధికారులను గత



కొంతకాలంగా ఫిర్యాదులు చేస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి పట్టణంలో ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలపై ఫిర్యాధులు చేసారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ ఈనెల 25వ తేదీ(గురువారం) నుంచి పాడేరు పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలను ఆక్రమించుకొని ఉన్నవాటిని తొలగించాలని సంబందిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.దీంతో గురువారం ఉదయం పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్,ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెవెన్యూ,పోలీస్,ఆర్అండ్‌బి అధికారులు,గ్రామ సచివాలయం వాలంటీర్లు,పంచాయితీ కార్యదర్శులతో పంచాయితీకి చెందిన మినీ జెసిబితో ముందుగా పాడేరు పాతబస్టాండ్ (అంబేద్కర్ జంక్షన్) వద్ద నుంచి డ్రైనేజీలు ఆక్రమణలో ఉన్న టీ దుకాణాలు,కూరగాయలు దుకాణాలను,టీ.హోటళ్లను,హోటళ్ల రేకుల దుకాణాలను,పాన్ షాపులను,కిరాణా షాపులను నెట్ షాపులను మినీ జెసిబితో తొలగిస్తూ పనులను ప్రారంభించారు.దుకాణాలు యజమానులు టైె ఇవ్వమంటున్నా ససేమిరా అంటూ ఆక్రమణలను తొలగించారు.ముందుగా సమాచరం ఇవ్వకుండా చిరు వ్యాపారంపైనే ఆధారపడి జీవిస్తున్న మమ్మిల్ని రోడ్డున పడేసారంటూ మహిళలు కన్నీరు మున్నీరుగా విలపించారు.అయితే ముందుగా సమాచారం ఇచ్చామని రెవెన్యూ సిబ్బంది తెలుపుతున్నారు.కిరాణా దుకాణాలు,టీ,హోటళ్లు ముందుగా బాగం వేసిన రేకులు షెడ్డులను,చిన్నపాటి దుకాణ షెల్టర్లను మినీ జెసిబితో తొలగించారు. అయితో ఆక్రమణలు తొలగించే సమయంలో ఉద్రుక్తత వాతావరణం చోటు చేసుకుంది.అంబేద్కర్ జంక్షన్ చట్టు ప్రక్కల ప్రదేశం అంతా తొలగించడంతో చిరు వ్యాపారులు.కిరాణా,హోటళ్ల యజమానులు,నెట్ షాపుల యజమానులు తీవ్ర మనో వేధన చెందారు.వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవడానికి అవకాశంలేక తిలగించే సమయంలో షాపుల్లో ఉన్న సామాన్లు బయటకు తీయడానికి సమయం లేక నానా అవస్థలు పడ్డారు.ఏ మాత్రం ఆలస్యం అయినా జెసిబితో షెడ్డులను కూల్చివేస్తూ వస్తున్నారు.నష్టం వాటిల్లకుండా విటిని తొలగిస్తామని వ్యాపారులు సమయంఅడిగినా పట్టించుకోకుండా ఆక్రమణలను పోలీసులు తొలగిస్తూ వచ్చారు.అంబేద్కర్ జంక్షన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లే టిఫిన్ హోటల్ షెడ్‌ను మొత్తం తొలగించి ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసారు.అలాగే అన్ని కిరాణా,పాన్ షాపులు,కూల్ డ్రిక్స్ దుకాణాన్ని,టీ దుకాణాన్ని,పోస్టు ఆఫీసు కార్యాలయానికి ఆనుకొని ఉన్న బడ్డీలను తొలగించారు.అలాగే పాతబస్టాండ్ నుంచి కాంప్లెక్సు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలను ఆక్రమణలకు గురైె ఉన్న షాపులను, దుకాణాలను, బడ్డీలను జెసిబితో తొలగించారు.కారు మజమానుల షెడ్ ను సైతం పూర్తిగా జెసిబితో తొలగించారు.అలాగే అంబేద్కర్ జంక్షన్ నుంచి సాంబ పెట్రోల్ బంక్ వరకూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పండ్ల దుకాణాలను,కొబ్బరి బోండాల దుకాణాలను వరుణ్ షోరూంకు సంబందించిన ఫోల్స్‌ను జెసిబితో తొలించారు.అలాగే జూనియర్‌కాలేజీకి రోడ్డుకు సమీపంలో ఉన్న దుకాణాలను,షెడ్‌లను జెసిబితో తొలగించారు.అక్కడ నుంచి కాలేజీ కాంప్లెక్సు రోడ్డు,సినిమా హాలు సెంటర్‌కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పెద్ద జెసిబితో తొలగించారు.అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్నబడ్డీలను పూర్తిగా తొలగించారు.చిరు వ్యాపారం చేసుకుంటూ రోజు వారీ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల దుకాణాలు,బడ్డీలు పూర్తిగా తొలగించడంతో కుటుంబాలు రోడ్డున పడ్డాయి.పాడేరు పాత బస్టాంట్ నుంచి కాంప్లెక్సు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను,ఆమ్రణలను తొలగించడంతో భూకంపం వస్తే ఎలా శిధిలాలు ఉంటాయో అదే మాదిరిగా కాంప్లెక్సు రోడ్డంతా ఇదే మాదిరిగా దర్శనం ఇస్తున్నాయి.డ్రైనేజీపై ఉన్న ఒక బడ్డీని జెసిబి కి తాడుతో కట్టి పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో తీసుకువచ్చి ఉంచారు.సినిమా హాలు సెంటర్ వద్ద బట్టలు షాపులు,ఫర్నేచర్ షాపులు ముందు వేసిన షెట్‌లను నేమ్ బోర్డులను జెసిబితో తొలగించారు.పోలీసులకు వ్యాపారులు ఎంత బ్రతిమాలినా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆక్రమణలు తొలగిస్తున్నామంటూ స్పష్టం చేస్తున్నారు.ఇదిలా ఉండగా ట్రాఫిక్ సమస్యపై అలాగే డ్రైనేజీలు ఆక్రమణలపై ఉన్నతధికారులకు ఫిర్యాదులు చేసిన వందేమాతరం శ్రీను పోలీసులతో దగ్గర ఉండి ఆక్రమణలు తొలగిస్తూ ఉన్నారు.పాడేరు పట్టణంలో ఆక్రమణలు తొలగించడంతో పట్టణం రూపురేఖలు మారిపోయాయి.

### వేయి మందికి పైగా నిరాశ్రయులైన చిరు వ్యాపారులు

పాడేరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య కారణంగా డ్రైనేజీలపై ఆక్రమణలు తొలగించే కార్యక్రమం మొదటి రోజు పూర్తయింది. అయితే పాడేరు పట్ణంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించడంతో రోడ్డు ప్రక్కన దుకాణాలు,షెడ్‌లు,బడ్డీలు,కాయగూరలు,నెట్ షాపులు కిరాణా షాపులు తొలగించడంతో సుమారు వేయి మందికి పైగా చిరువ్యాపారులు నిరాశ్రయులయ్యారు. ఆక్రమణలు తొలగించడంతో వ్యాపారులు అంతా రోడ్డున పడ్డారు.ఆక్రమణలు తొలగించడంతో పాడేరు పట్టణం రూపురేఖలు మారిపోయాయి.చిరు వ్యాపారులు ఎక్కడ ఉండాలో ఎక్కడ వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.రెండవ రోజు శుక్రవారం పాడేరు మెయిన్ రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు పోలీసులు,రెవెన్యూ .సచివాలయం,ఆర్అండ్‌బి అధికారులు సన్నంధం అవుతున్నారు.ఆక్రమణలు తొలగింయచడంతో చిరువ్యాపారులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తూ మా కుటంబాలకుదిక్కెవరంటూ రోధిస్తున్నారు. తొలగింపులతో తామంతా ఎక్కడకి పోవాలంటూ ఆవేధన చెందుతున్నారు.పాడేరు పట్టణంలో ఆక్రమణలు తొలగిస్తున్నా మేమున్నామంటూ ఏ రాజకీయ పార్టీలకు చెందిన వారు రాకపోవడం గమనార్హం.

# ఆజాది కా అమృత్ మహోత్సవ్ సమరయోధుల సేవలను స్మరించుకుందాం

## -ప్రధాని మోడీ పాలన స్వర్ణయుగం : ఎంపీ జీవిఎల్ నరసింహారావు



విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

రుపాకుల విశాలక్షి చారిటబుల్ ట్రస్ట్ శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము సంయుక్త నిర్వహణలో బర్లపేట గ్రామము పాంద్రంగి పంచాయితీ పద్మనాభ మండలం లో జరిగిన ఆజాదిక అమృత్ మహోత్సవ్ సమరయోదులైన స్వర్గీయ రూపాకుల విశాలాక్షి క్యాంస విగ్రహాలకు పూలమాల వేసి సుబ్రహ్మణ్యం విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి మోడీ 9సంవత్సరాల సుపరిపాలన దేశానికి స్వర్ణ్ణయుగం అని అన్నారు. 2022ఏప్రిల్ 19న ఆనాటి మాజీ భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు, మిజోరం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు చేతుల మీదుగా ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ గ్రామమునకు విచ్చేసి సమరయోధుల కాంస్య విగ్రహాలను ప్రారంభించము మరపురాని ఘట్టం అని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజా ఆరోగ్య ప్రాణ సంరక్షణ దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ వ్యవధిలో 63వేల కు పైగా వెంటిలేటర్లను ఆసుపత్రిలకు పంపిణీ చేశారు. ఆధునిక వసతులతో కూడిన అత్యవసరమైన 3200కు పైగా పడకలను అందుబాటులోకి తెచ్చారు. ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆక్సిజన్ నిల్వల ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా చిరువ్యాపారుల కోసం సీఎం స్వనిధి పథకమునకు రూ. 5వేల కోట్లకు పైగా బడ్జెట ని కేటాయించారు. ప్రజా ఆరోగ్య సంరక్షణకై అందరికీ అందుబాటులో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎయిమ్స్ ఆసుపత్రల నిర్మాణం చేపట్టి పది రూపాయలకే వైద్యం అందిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఏపీ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, పద్మనాభ మండల బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, యువ మోర్చా జాతీయ సభ్యులు వంశీయాదవ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రసాద్ పట్నాయక్, కంటు భుక్తా రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.


### బహిరంగ ప్రకటన

నా క్లయింట్ మెసర్స్ సస్ వెంచర్స్ & ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న డైరక్టర్ శ్రీ గుంటూరు శ్రీనివాస శివకుమార్, నెం. 10-58-84/సి, సస్ టవర్స్, వాల్తేరు మెయిన్‌రోడ్, విశాఖపట్నం వారి సూచనలు ప్రకారం నేను ఈ బహిరంగ ప్రకటన జారీచేయుట ద్వారా తెలియచేయునది ఏమనగా, ఇటీవల నా క్లయింట్ తమ కార్యాలయంను 3వ ఫ్లోర్ నుండి 4వ ఫ్లోర్ లోనికి మార్చు సమయంలో ఈ దిగువ తెలిపిన డాక్యుమెంట్లు కనిపించక పోవటం గుర్తించటమైనది. కనుక ఈ క్రింద తెలిపిన డాక్యుమెంట్ల ఆచూకి ఎవరికైన తెలిసినచో దయచేసి వాటిని క్రింది సంతకందారుని చిరునామాకు వెంటనే అందచేయవలసినదిగా యావన్మంది ప్రజానీకమును నా క్లయింట్ అభ్యర్థిస్తున్నారు. ఇంకను దిగువ తెలిపిన డాక్యుమెంట్లకు సంబంధించి ఎవరైననూ, లావాదేవీలు జరిపినచో అందుకు నా క్లయింట్ ఎలాంటి బాధ్యత వహించరు మరియు సదరు లావాదేవీలు నా క్లయింట్‌ను బంధింపజాలవు అనికూడ నా క్లయింట్ సూచిస్తున్నారు.

1. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1790/1995, తేది 11.07.1995, విస్తీర్ణం 210 చ.గజాలు
2. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1804/1995, తేది 11.07.1995, విస్తీర్ణం 200 చ.గజాలు
3. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1805/1995, తేది 11.07.1995, విస్తీర్ణం 160 చ.గజాలు
4. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1806/1995, తేది 11.07.1995, విస్తీర్ణం 160 చ.గజాలు
5. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 2357/1995, తేది 18.09.1995, విస్తీర్ణం 200 చ.గజాలు
6. రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 2360/1995, తేది 18.09.1995, విస్తీర్ణం 495 చ.గజాలు

**రాయవరపు ప్రదీప్,** అడ్వకేట్
నెం.57-28-1, శేషాద్రి 102, హేపీ హోమ్స్, ఐ.టి.ఐ.జంక్షన్, విశాఖపట్నం-530008. ఫోన్: 9985617892, 9052222102


# దేశంలో సంక్షేమ పధకాల ఘనత అన్న ఎన్టీఆర్ దే

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, నాగజగదీష్



అనకాపల్లి, మే 25, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థకుల తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ పాల్గొన్నారు. అంతకుముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పధకాల ఘనత అన్న ఎన్టీఆర్ దే. తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ కార్యక్రమంలో వంగలపూడి అనిత,భారత్ పప్పల చలపతిరావు, దువ్వారపు రామారావు, వేపాడు చిరంజీవి రావు పీలా గోవిందసత్యనారాయణ, బత్తుల తాతయ్య బాబు, పివిజి కుమార్, చింతకాయలవిజయ్ లాలం కాశీనాయుడు రాష్ట్ర కమిటీ సభ్యులు పార్లమెంట్ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంక్యలో పాల్గొన్నారు. నియోజకవర్గం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం జగనన్న పాలన ఎంపీ డాక్టర్ బివి సత్యవతి



అనకాపల్లి, మే 25, ప్రభాతవార్త

పరిపాలనా వికేంద్రీకరణతో గ్రామాభ్యుదయానికి పెద్దపీట వేస్తూ సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలించిందని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీ ఫెసిలిటేషన్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. వినాయక పూజ చేసి రూ 60లక్షల ఎంపీ నిధులతో ఎలమంచిలి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల దస్తంపై తొలి సంతకం చేశారు సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పధకాలు ప్రజల వద్దకే తీసుకువెళ్తూ రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ సెంటర్లు గ్రామాలలోనే ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల తోపాటు రాష్ట్రం అందించే వివిధ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ఆందిస్తున్న ముఖ్యమంత్రి పేదలకు వారి ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు రెండు కీలకమైన మంత్రి పదవులు ఇచ్చి జిల్లా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేసిన పథకాలను అమలు చేసే క్యానిర్వహాక కేంద్రమైన కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు తన కార్యాలయం ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ. 10కోట్లు ఖర్చుపెట్టి వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు పూర్తి చేసామన్నారు. నీటిపారుదల రోడ్లు సౌరశక్తి, శ్రీజల, భవన నిర్మాణం మొదలైన పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 20దత్తత గ్రామాలలో సోలార్ లైట్లు వేయడం జరిగిందన్నారు. జిల్లా రరెవెన్యూ అధికారి పి వెంకటరమణ, ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, మాట్లాడారు. ఎంపీ వివిధ శాఖల అధికారులను సనా ్మనించగా వారు ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, పి ఆర్ ఈ ఈ వీరం నాయుడు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, మత్స్య శాఖ జెడీ లక్ష్మణరావు ఈఈ ఆర్డబ్ల్యూఎస్ తదితరల శాఖల జల్లా అధికారులు పాల్గొన్నారు.

# హృద్రోగులకు జిమ్‌సర్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

## అధునాతన కేథ్‌ల్యాబ్ ప్రారంభం



రుషికొండ, మే 25, ప్రభాతవార్త

నామ మాత్రపు రుసుముతో సామాన్యులకు వైద్య సేవలను అందిస్తున్న గీతం ఆసుపత్రి (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి) తాజాగా హృద్రోగులకు మెరుగైన సేవలను అందించడానికి గాను అత్యాధునిక కేథ్ ల్యాబ్‌ను (కేథరైజేషన్ ల్యాబోరేటరి) ఏర్పాటు చేసింది. అన్ని గుండె జబు ్బలకు చికిత్స అందించే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలో కోట్లాది రూపాయల వ్యయంతో గీతంకు అనుబంధంగా గల జిమ్‌సర్ ఆసుపత్రి లో ఈ సదుపాయాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ గురువారం అపోలో ఆసుపత్రి కార్డియాలజి విభాగం నిపుణులు డాక్టర్ బారువాతో కలిసి ప్రారంభించారు. గీతం బోధన ఆసుపత్రి లో పిజి వైద్య విద్యను అభ్యసించే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంతో పాటు సామాన్యులుకూడా గుండె జబ్బుల చికిత్సకు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదని ఆయన పేర్కొన్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అంతర్జాతీయ ప్రమాణాలతో జిమ్‌సర్ ఆసుపత్రి గుండె జబ్బులకు చికిత్స అందిస్తుందని ఆయన తెలిపారు డాక్టర్ బారువా మాట్లాడుతూ గుండె జబ్బుల కేసులు పెరుగుతున్న నేపధ్యంలో విశాఖలోని గీతం బోధన ఆసుపత్రి అత్యాధునిక కార్డియాలజి విభాగాన్ని నెలకొల్పడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి గీతాంజలి ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వివిఎల్ నరసింహరావు, జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ, గీతం కార్డియాలజి నిపుణులు డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ గ్రాండ్ ఫినాలేలో విష్ణుమూర్తి వేషధారణలో విజేతగా నిలిచిన వైనం

జగదాంబ, మే 25, ప్రభాతవార్త

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన జూనియర్‌మోడల్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ఫినాలేలో నగరంలోని డాబాగార్డెన్స్‌కు చెందిన ఏడేళ్ళ విహాన్ శాస్త్రా విజేతగా నిలిచాడు.స్టార్‌కిడ్స్ క్లాసిక్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విహాన్ ఎపి నుంచి ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 48 మంది పాల్గొనగా, ఫైనల్ రరౌండ్‌లో ఫాంటసీ కాస్ట్యూమ్స్ విభాగంలో మనసంస్కృతి, సంప్రదాయాలను ప్రస్తావిస్తూ చక్రాన్ని తన భుజాలపై మోస్తూ విష్ణుమూర్తివేషధారణలో అలరించిన విహాన్ విజేతగా నిలిచారు. తల్లి దండ్రులు కిరణ్‌కుమార్ మార్గాన ప్రోత్సాహంతోనే తాను మన సంస్కృతి సాంప్రదాయాలపై మక్కువ పెంచుకున్నానన్నారు.

# భారతదేశంలోని పాఠశాలల నుంచి 65,157 ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి

విశాఖపట్నం, మే 25, ప్రభాతవార్త

మార్చి 2023పరీక్షల సిరీస్ కోసం భారతదేశంలోని పాఠశాలల నుంచి 65,157కన్నా దరఖాస్తులు వచ్చాయి. భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా 5నుంచి 19ఏళ్ల వయసులో ఉన్నవారికి అంతర్జాతీయ విద్యను అందించే అతిపెద్ద సంస్థ కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఏఎస్అండ్ ఏ లెవెల్ కోసం మార్చి లో నిర్వహించిన పరీక్షా సిరీస్ ఫలితాలను ప్రకటించింది. 25,539కన్నా ఎక్కువ దరఖాస్తులలో 6శాతం వృద్ధి మొత్తం దరఖాస్తులలో భారతదేశంలోని విద్యార్థులు ఈ సబ్జెక్టు ల పట్ల మొగ్గు చూపుతున్నారు. కేంబ్రిడ్జీ ఇంటర్నేషనల్ దక్షిణాసియా ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ మార్చిలో మా విద్యార్థులు సాధించిన ఫలితాలను ప్రకటించడం కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్‌కు గర్వకారణం గా ఉంది. ప్రతి ఏడాది మూడు పరీక్షా శ్రేణుల ఎంపికతో అందిస్తుంది. ఈ సౌలభ్యం మరియు ఎంపిక భారతదేశంలోని 650కన్నా ఎక్కువ పాఠశాలలకు కేంబ్రిడ్జ్ ప్రోగ్రామ్‌లు అర్హతలను ప్రాధాన్య ఎంపికగా చేస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో 650కి పైగా కళాశాలలు కేంబ్రిడ్జ్ ప్రోగ్రామ్ లు అర్హతలను అందిస్తున్నాయి.


## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
### అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### స్థిరాస్థుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు : **(1) మెసర్స్ శ్రీజ మెటల్ శాండ్ LLP,** 15-7-8, బాలాజీ కాస్టల్, ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్స్ హాస్టల్ ఎదురుగా, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణానగర్, విశాఖపట్నం-530002. **(2) శ్రీ పిల్లా వెంకట రమణబాబు,** తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (డిజిగ్నేటడ్ పార్టనర్) **(3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు,** తండ్రి లేటు పడమటయ్య నాయుడు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్) **(4) శ్రీ పిల్లా వీర శివకిషోర్,** తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్), **(5) శ్రీమతి కర్రి లలిత శివజ్యోతి,** భర్త అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభ పావని అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్టనర్) **(6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు,** భర్త జయకృష్ణ, డోర్ నెం. 11-4-7/4, దస్‌పల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం (పార్టనర్) **(7) శ్రీమతి పిల్లా రామ లక్ష్మి,** భర్త పిల్లా వెంకటరమణబాబు, తండ్రి సూర్యజనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (హామీదారు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు **తేది.30-04-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 13,92,27,412.80 పై॥ (అక్షరములా పదమూడు కోట్ల తొంబై రెండు లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల పన్నెండు రూపాయల ఎనబై పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.27.06.2023** న ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

**స్థిరాస్థి వివరములు :** 1) విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, రావికమతం మండలం, గొంప గ్రామం & గ్రామ పంచాయితీ, ఎస్ నెం. 1లో ఎకరా 6.25 సెంట్లు లేదా 31460 చ॥గ॥ల ఫ్యాక్టరీ భూమి.

**ఆస్థి (స్థలం)కు హద్దులు :** ఉత్తరం : రాస్తా, దక్షిణం : ఖాళీ భూమి, తూర్పు : గోర్జ మరియు మెట్ట భూమి సర్వే నెం.4, పడమర : ఖాళీ భూమి.

**రిజర్వుధర : రూ॥ 1,53,00,000/- (ఒక కోటి యాభై మూడు లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 15,30,000/- (పదిహేను లక్షల ముప్పై వేలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల రూ॥ 1,50,000/- (ఒక లక్ష యాభై వేలు మాత్రమే)**

**2) LLP యొక్క అన్ని రకాల పరికరాలు, ప్లాంట్ మరియు మెషినరీ ఆస్తులు ఈ క్రింది విధంగా పేర్కొనబడినవి.**

**2) All types of equipment, plant and machinery assets of the LLP mentioned in detail as below :**

| Sr. No. | Description & Purpose | Quantity |
|---|---|---|
| 1. | Rock Breakr Assy (HSN 8431) Part No. JSB81 | 2 Nos |
| 2. | MMR Make Model Quarry Drill Master RD-4<br>a) FD-4 Hammer-1 No.<br>b) 4 1/2 dia button bits-2 Nos.<br>c) Drill Tube 3 mtr long- 3 Nos.<br>d) Drill Tube 2 mtrs long-1 No<br>e) Hose pipe-30 mtrs with end fittings<br>f) Spanner set and toolbox with accessories | 1 lot |
| 3. | CPS-450-200 port. Air Compressor coupled with Leyland Engine Model ALUW06DTi | |
| 4. | **Nordberg Nordwheeler three stage mobile crushing & Screening Plant model NW 106**<br>**1. Primary Mobile Crushing Unit (NW 106) consisting of :**<br>a) TK 11-42-2V Vibrating Feeder within built scalp deck & Frequency Convertor<br>b) Feed Hopper-9, cubic meter capacity<br>c) Jaw Crusher model C106 with Squirrel cage Electric Motor of 110 KW<br>d) GSW conveyor 18m length | <br><br><br>1 No<br>1 No<br>1 No<br>1 No |
| | **2. Secondary Mobile Crushing Unit NW220 GPD consisting of**<br>a) DS1855 IV Deck vibrating Screen<br>b) Cone Crusher model GP220 Extra Coarse with Squirrel Cage Electric motor of 200 kw<br>c) Conveyors & Structures for above Crushing Plant | <br>1 No<br>1 No<br>1 No |
| | **3. Tertiary Mobile Crushing Unit NW7150C consisting of**<br>a) CVB 1855 IV Deck Vibrating Screen<br>b) Barmac Vertical Shaft Impactror model B7150E with Squirrel cage Electric motor of 150*2 No<br>c) Converyors & Structures for above Crushing Plant<br>d) Surge Bin Hoppers of 20m3 volume, Feeders VMO 20/10 with Variable Frequency Drive (2 Sets)<br>e) Metal Detector<br>f) Electrical, Control Panels, Independent Transportation Units for above Primary, Secondary & Tertiary Crushers etc. | <br>1 No<br>1 No<br>1 No<br>2 No<br>1 No<br>1 No |
| 5. | Electric Equipments :<br>a) 1000 KVA, 11/433V, OLTC<br>b) 11 KVA Line Material<br>c) Supply of 11 KV .0 PCVCB, Supply of control relay panel, 24 v DC Battary Charger<br>d) Basic Assembely Feeder VM0017.5*8, Electric Cables, Complete Set Hardware.<br>e) 3.5 Core Aluminum Armoured Cable | |
| 6. | Lorry Weigh Bridge Capacity : 1,00,000 Kg. Platform Size: 18*3M, Pit-Mounted Model | |
| 7. | Electrical Horizontal Hummer Screen Equipment's | 1 No |
| 8. | Supply and erection of AAC Cable of 6km line, Bay Extension (33/11KV Sub Station) and MIS | 1 No |
| 9. | Steel Supporting Structure/ Cables | |

**రిజర్వుధర : రూ॥ 8,79,00,000/- (ఎనిమిది కోట్ల డెబ్బై తొమ్మిది లక్షలు మాత్రమే)**
**ధరావత్తు : రూ॥ 87,90,000/- (ఎనబై ఏడు లక్షల తొంబై వేలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల రూ॥ 9,00,000/- (తొమ్మిది లక్షలు మాత్రమే)**

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : i.e. www.unionbankofindia.co.in లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 20-05-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

26-05Pg5:Layout 1 5/26/23 12:30 AM Page 1



# గుజరాత్‌నుంచి ఢిల్లీ మండోలి జైలుకు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ తరలింపు



**న్యూఢిల్లీ, మే 25:** డ్రగ్స్ స్మగ్లింగ్‌కేసులో గుజరాత్ ఎటిఎస్ పోలీసులు అరెస్టు చేసిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని ఢిల్లీలోని మండోలి జైలుకు తరలించారు. గురువారం తెల్లవారు ఝాముననే లారెన్స్‌ను పూర్తి బందోబస్తుమధ్య జైలుకు తీసుకువచ్చారు. ఈ గ్యాంగ్‌స్టర్‌ను గుజరాత్ ఎటిఎస్ సిబ్బంది ఏప్రిల్‌లోనే డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో అరెస్టుచేసారు. భద్రతా కారణాల రీత్యా ఆతడిని తీహార్‌జైలుకు కాకుండా మండోలి జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తీహార్‌జైలులోనే ఈనెల 2వ తేదీ గ్యాంగ్‌స్టర్ టిల్లూ తాజ్‌పూరియాను హత్యచేసినందున భద్రత రీత్యా తీహార్ జైలుకాకుండా మండోలి జైలుకు తరలించినట్లు చెప్పారు. ఎన్‌ఐఎ నమోదుచేసిన కేసులో దర్యాప్తునిమిత్తం లారెన్స్‌ను గుజరాత్‌జైలునుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. దేశీయ విమానంలోనే బిష్ణోయిని తీసుకువచ్చినట్లు జైళ్లశాఖ డిజి సంజయ్ బనివాల్‌తెలిపారు.

సరిహద్దులమీదుగా అక్రమ డ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నాడన్న అభియోగాలపై బిష్ణోయిని తీసుకువచ్చారు. 40 కిలోల హెరాయిన్‌ను పాకిస్థాన్ చేపలుపట్టే పడవలో అరేబియా తీరానికి రావడంపై నిఘా ఉంచిన గుజరాత్ ఎటిఎస్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అంచనా. అలాగే పంజాబ్ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యకేసులో కూడా లారెన్స్ ప్రధాన నిందితుడు.

గత ఏడాదే పంజాబ్‌పోలీసులు లారెన్స్‌ను అరెస్టుచేసారు. బిష్ణోయి గ్యాంగ్‌సభ్యుడిని బ్రిటానియా చౌక్ ప్లై ఓవర్‌వద్ద ఎన్‌కౌంటర్‌లోమట్టుబెట్టారు. హతుడు యోగేష్ అలియాస్ హిమాంశు అని తేల్చారు. ఒక హత్యాయత్నంకేసులో అరెస్టు అయి గడచిన మూడేళ్లుగా తాత్కాలిక బెయిల్‌పై కొనసాగుతున్నాడు.

# పార్లమెంట్ ప్రారంభోత్సవ వివాదం

## విపక్షాలకు మోడీ స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ, మే 25:** పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవంపై అధికార, విపక్ష పార్టీల మధ్య రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ వేడుకను బహిష్కరిస్తూ విపక్ష పార్టీలు తీసుకున్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరోక్షంగా తప్పుపట్టారు. ఆస్ట్రేలియాలోని ప్రతిపక్ష పార్టీలతో పోలుస్తూ ఘాటు విమర్శలు చేశారు. ఆరు రోజుల విదేశీ పర్యటనను ముగించుకొని మోడీ గురువారం ఉదయం భారత్ చేరుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో జరిగిన సభను ప్రధాని ప్రస్తావిస్తూ, అందులో 20 వేల మంది పాల్గొన్నారు. ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్, మాజీ ప్రధాని, ఇతర విపక్ష ఎంపీలు, నేతలు వచ్చారు. అధికార, ప్రతిపక్ష నేతలు తమ దేశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అందులో పాల్గొన్నారు. ఒక కమ్యూనిటీ ఈవెంట్‌కు వారంతా కలిసికట్టుగా హాజరయ్యారు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారు అని మోడీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని విపక్షాలు బహిష్కరిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల తీరును ప్రధాని ఇలా పరోక్షంగా దుయ్యబట్టారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తి తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో భారత్ విదేశాలకు టీకాలు సరఫరా చేయడాన్ని అప్పట్లో విపక్ష పార్టీలు తప్పుపట్టాయి. ప్రధాని దాని గురించి కూడా ప్రస్తావిస్తూ, సంక్షోభ సమయంలో మోడీ ప్రపంచ దేశాలకు టీకాలు ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇది బుద్ధుడు, గాంధీ తిరిగిన నేల. మనం మన శత్రువుల గురించి కూడా ఆలోచిస్తాం. మనం కరుణతో ప్రేరేపితమైన వ్యక్తులం అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి లేకుండా పార్లమెంట్ కొత్త భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని విపక్షాలు నిలదీస్తుండగా, గతంలో పార్లమెంటులోని అనుబంధ భవనాలకు అప్పటి ప్రధానులు ఇందిర, రాజీవ్ గాంధీలే ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారని బిజెపి విమర్శలను తిప్పికొడుతోంది. ఈ నెల 28న ప్రధాని మోడీ పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తాము హాజరుకాబోమంటూ 19 ప్రతిపక్ష పార్టీలు బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. దీనికి ప్రతిగా బిజెపి సహా 14 ఎన్‌డిఎ పక్షాలు స్పందించాయి. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విపక్షాలు తిలోదకాలిస్తున్నాయంటూ ప్రకటన విడుదల చేశాయి. ఇదిలా ఉండగా, శిరోమణి అకాలీదళ్, వైకాపా, బిజూ జనతాదళ్ హాజరవుతామని తెలిపాయి.

# తీవ్ర అనారోగ్యంతో వాష్‌రూంలో కుప్పకూలిన సత్యేంద్రజైన్

**న్యూఢిల్లీ, మే 26:** దేశ రాజధాని ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఆయన గురువారం ఉదయం తీహార్ జైలులోని బాత్రూమ్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. దీంతో జైలు అధికారులు సత్యేంద్ర జైన్‌ను వెంటనే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించారు. కాగా జైన్ గడచిన వారం రోజుల్లో అనారోగ్యంతో రెండుసార్లు ఆసుపత్రిలో చేరారు.



తీహార్ జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బుధ వారం రాత్రి సత్యేంద్ర జైన్ తన వార్డులోని బాత్రూమ్‌లో పడిపోయారు. దీనికి ముందు మే 22న అనారోగ్యం కారణంగా సత్యేంద్ర జైన్‌ను ఢిల్లీ పోలీసులు సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం తిరిగి జైలుకు తీసుకువచ్చారు. అయితే బాత్‌రూమ్‌లో పడిపోవడంతో ఆయన వెన్నముకకు గాయమైనట్లు తెలుస్తోంది. కాగా మాజీ మంత్రి జైన్ మనీ లాండరింగ్ కేసులో నిందుతునిగా ఉన్నారు. అందులో భాగంగానే జైలు శిక్ష అనుభవిస్తున్నారు. కొంత కాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతున్న జైన్ పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించి నప్పటికీ, న్యాయస్థానాల్లో ఆయనకు ఊరట లభించడంలేదు. ఈ క్రమంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరపున పిటిషన్ వేసిన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ, జైల్లో ఉన్న సమయంలో జైన్ 35 కిలోల బరువు తగ్గారని ధర్మాసనం ముందు విన్నవించారు. పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం, పిటిషన్ అత్యవసర విచారణ కోసం వెకేషన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు అవకాశం కల్పించింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద హైవే

## దీనిపై ప్రయాణిస్తూ 14 దేశాలు చుట్టేయొచ్చు

**న్యూఢిల్లీ, మే 25:** ఏ దేశంలోని రోడ్లయినా వివిధ ప్రాంతాలను కలుపుతాయనే విషయం మనకు తెలిసిందే. వివిధ రోడ్లపై ప్రయాణించడం ద్వారా మనం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవచ్చు. అయితే కొన్ని రోడ్లు చిన్నవిగా, మరికొన్ని రోడ్లు పెద్దవిగా ఉండటాన్ని మనం గమనించే ఉంటాం. మనదేశంలోని అతిపెద్ద రోడ్డు వషయానికివస్తే అది నేషనల్ హైవే 44. ఇది 3,745 కిలోమీటర్ల దూరం కలిగి ఉంది. ఇది కన్యాకుమారితో మొదలై శ్రీనగర్ వరకు ఉంటుంది. అయితే ప్రపంచంలో దీనికి మించిన అతిపెద్ద హైవే ఉందని, దానిపై ప్రయాణిస్తే ఏకంగా 14 దేశాలు చుట్టేయవచ్చనే సంగతి తెలుసా? ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలను కలిపే పాన్ అమెరికా హైవే ప్రపంచంలోనే అతి పెద్ద రహదారి. అలస్కాలో మొదలై అర్జెంటీనా వరకూ ఈ రహదారి కొనసాగుతుంది. రెండు మహా ద్వీపాలను అనుసంధానించే ఈ సింగిల్ రూట్ నిర్మాణానికి 1923లో తొలి అడుగు పడింది. ఈ హైవేను మొత్తం 14 దేశాలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కాగా ఈ రహదారిలోని 110 కిలోమీటర్ల ఒక భాగం నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఈ భాగాన్ని డారియన్ గ్యాప్ అని అంటారు. ఇది పనామా, కొలంబియాల మధ్య ఉంది. కాగా ఈ డారియన్ గ్యాప్ ప్రాంతం కిడ్నాప్‌లు, డ్రగ్ ట్రాఫికింగ్, స్మగ్లింగ్ తదితర అక్రమ కార్యకలాపాలకు నిలయంగా మారింది. దీంతో జనం ఈ మార్గాన్ని దాటేందుకు బోటు లేదా ఫ్లైట్ మాధ్యమంలో బైపాస్ చేస్తారు.



# హింసతో అట్టుడికే మణిపూర్‌లో 3రోజులు బసచేస్తా

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**ఇంఫాల్, మే 25:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను సందర్శించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. అయితే ఈశాన్యరాష్ట్రంలోప్రజలు శాంతిభద్రతల నిర్వహణకు సహకరించాలనికోరారు. కోర్టు తీర్పుపై మణిపూర్‌లో రెండు జాతులమధ్యవైరం పెరిగింది. ప్రతి ఒక్కరికీ న్యాయంజరుగుతుందని, శాంతియుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. సత్వరమే మణిపూర్‌వెళ్లి చర్చలుజరుపుతామని, అక్కడే మూడురోజులపాటు బసచేసి మణిపూర్ ప్రజలు ఆందోళన చేస్తున్న గ్రూపులతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పేందుకు తనవంతు కృషిచేస్తానని గువాహతికి వచ్చిన అమిత్‌షా చెప్పారు. ఒక వ్యక్తి చనిపోగా నాలుగు ఇళ్లు దగ్ధంచేసారనిఅధికారులు వెల్లడించారు. ఇప్పటివరకూ జరిగిన అల్లర్లలో 70 మంది చనిపోగా రెండువేలకుపైగా ఇళ్లు ధ్వంసం అయినట్లు తేలింది. వేలాదిమంది ఇళ్లనువీడి సరిహద్దు రాష్ట్రాలకు వలసపోతున్నారు. రాష్ట్రంలోని కుకీ, మైటీ తెగలమధ్యనే ఈ పోరునడుస్తోంది. తమకు రిజర్వుచేసిన ప్రాంతాల్లో భూములు సేకరించుకునేందుకు అనుమతించాలని ఇతర ట్రైబల్‌గ్రూపులనుంచి తమకు కేటాయించిన భూములను సేకరించేందుకు అనుమతించాలని మైటీ ప్రజలుకోరుతున్నారు. రాష్ట్రంలో మిలిటరీ బృందాలు తిరుగుతున్నాయి. కొన్ని వారాలనుంచి కర్ఫ్యూ కూడా అమలవుతోంది. రాష్ట్రమంత్రి గోవిదాస్ కొంతౌజామ్ ఇంటిని సైతం ఆందోళనకారులు ధ్వంసంచేసారు. మిలిటెంట్లు, కొన్ని తెగలమధ్య కొన్ని దశాబ్దాలుగా ఈశాన్యప్రాంతంలో పోరు జరుగుతోంది. మరింతగా తమకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని వారంతా డిమాండ్‌చేస్తున్నారు. 1950నుంచి చూస్తే మణిపూర్‌లో కనీసం 50వేలమందికిపైగా హతులయినట్లు చరిత్ర చెపుతోంది.

# ఎయిర్‌పోర్టులో అధికారి పట్ల మోడీ తీవ్ర అసహనం



**న్యూఢిల్లీ, మే 25:** ప్రధాని మోడీ విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే విమానం దిగి వస్తుండగా ఓ అధికారి పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేయడం వీడియోలో రికార్డయింది. మోడీ నడుచుకుంటూ వస్తుండగా ఆ అధికారి నమస్కారం చేస్తూ మోడీ సమీపానికి వెళ్లారు. దాంతో ఆగిపోయిన మోడీ వెనక్కి వెళ్లాలని ఆ అధికారికి సూచించారు. మోడీ ఏం చెబుతున్నారో ఆ అధికారికి అర్థం కాకపోవడంతో కాసేపు గందరగోళం నెలకొంది. దాంతో మోడీ మరింత అసహనానికి లోనయ్యారు. బాగా వెనక్కి వెళ్లు అంటూ చేతులు ఊపుతూ సంజ్ఞలు చేశారు. అక్కడున్న ఇతరులు ఆ అధికారిని వెనక్కి వచ్చి నిలుచోవాలని సూచించారు. ఆ వ్యక్తి వెనక్కి వచ్చి నిలుచోవడంతో అప్పుడు మోడీ అందరికీ నమస్కారం చేసుకుంటూ ముందుకు కదిలారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాంగ్రెస్ ఎంపి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఈ వీడియోపై విమర్శనాత్మకంగా స్పందించారు. కొరియోగ్రఫీకి గురువు అన్నదగ్గ వ్యక్తి ఏం చేశాడో చూడండి అంటూ ఆ వీడియోను రిట్వీట్ చేశారు. ప్రతి చోట అందరి దృష్టి తనపై ఉండేలా చూసుకోవడంలో మోడీ దిట్ట అని, తాను తప్ప ఇంకెవరూ కనిపించకూడదని భావిస్తుంటారని విపక్ష నేతలు ప్రధానిపై విమర్శలు చేస్తుండటం తెలిసిందే.

# ప్రపంచ దేశాల్లో 68.92 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.82 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.92 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.82 లక్షలమంది చనిపోయారు. మరో 38,216 మందిపరిస్థితి ఆందోళనంగా ఉంది. రికవరీలు 66.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.60 లక్షలమంది చనిపోయారు. మరో 5798 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.66 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.09లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,416 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,84,285 మందిపరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,765 చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,296 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,858 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,45,344 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆర్థికమాంద్యంవైపు దూసుకెళుతున్న జర్మనీ!

**బెర్లిన్, మే 25:** ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా కొనసాగుతున్న యూరోప్‌లోని అతిపెద్ద దేశం జర్మనీ ఆర్థిక మాంద్యం దిశగా వెళుతోంది. ఆదేశ కరెన్సీ యూరో గురువారం భారీగా క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలర్ రెండునెలల గరిష్టానికి చేరింది.జర్మనీ ఆర్థికవ్యవస్థ మొదటి త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. 2022 నాలుగోత్రైమాసికంలో ప్రతికూల వృద్ధిరేటుతో ఆర్థిక మాంద్యంలోకి ప్రవేశించిందని రేటింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ రేటింగ్స్ ఏజెన్సీ ఫిట్చ్ అమెరికాకు ట్రిపుల్‌ఎ డెట్‌రేటింగ్స్ ఇచ్చింది. ప్రతికూల రేటింగ్‌లోనే కొనసాగించింది. ప్రజాప్రతినిధులు ప్రత్యేకించి రిపబ్లికన్లు రుణపరిమితి సీలింగ్‌ను పెంచకపోతే ఆదేశం కూడా అభివృద్ధికి బదులు తిరోగమనంలో ఉంటుందని అంచనావేసింది. యూరోప్ దేశాల్లోనెలకొన్న అనిశ్చితుల కారణంగా యూరో కరెన్సీ కొన్నినెలల కనిష్టానికి చేరింది. తాజాగా ఈ ఆర్థిక క్షీణత మొదట యూరోప్‌లోని జర్మనీనుంచే వచ్చింది. మొదటి త్రైమాసికంలో స్వల్పంగా క్షీణించిన ఆర్థికవ్యవస్థ రానురాను ప్రతికూల వృద్ధితో 2022 నాలుగోత్రైమాసికంలో మాంద్యంలోకి దిగిపోయింది. యూరో కరెన్సీ 0.2శాతం క్షీణించి రెండునెలల కనిష్టాన్ని నమోదుచేసింది. డాలరుతోపోలిస్తే 1.0715గా నమోదయింది. స్టెర్లింగ్ 0.1శాతం క్షీణించింది. ఏప్రిల్ మూడునాటిక్షీణత నమోదుచేసింది. డాలరుతో పోలిస్తే 1.2332గా నమోదయింది. ఇక డాలరుతో



యెన్ చెలామణి 139.705గా నమోదయింది. 0.1శాతం క్షీణించి 139.345గా ఉన్నట్లు రేటింగ్ సంస్థలు అంచనావేసాయి. చైనా కరెన్సీ యువాన్‌కూడా ఆరునెలల కనిష్టానికి చేరింది. డాలరుతోపోలిస్తే 7.0903గా నమోదయింది. ఆస్ట్రేలియా డాలరు కూడా ఆరున్నరనెలల కనిష్టాన్ని నమోదుచేసింది. అమెరికా డాలరుతోపోలిస్తే 0.6523గా చెలామణి అయింది. ఇక న్యూజిలాండ్ డాలర్‌నుచూస్తే అమెరికా డాలరుతోపోలిస్తే 2.2శాతం క్షీణించింది. మరింతగా 0.4శాతం క్షీణిస్తుందని నవంబరు మధ్యస్తంనాటికి దారుకు 0.6077గా ఉంటుందని వెల్లడించారు.

# అమూల్‌పై తమిళనాడులో ఆందోళన

## కేంద్రం జోక్యం కోరిన సిఎం స్టాలిన్




**గాంధీనగర్, మే 25:** గుజరాత్‌కు చెందిన పాల ఉత్పత్తుల సంస్థ అమూల్‌పై ఇటీవలే కర్ణాటకలో ఎన్నికల ముందు పెద్ద దుమారం లేవడం చూశాం. కర్ణాటక ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు పొరుగురాష్ట్రం తమిళనాడులోనూ అమూల్ పట్ల స్థానికుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ఏకంగా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రం జోక్యం కోరుతూ హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. తక్షణమే తమిళనాడు నుంచి అమూల్ పాలు సేకరించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో పాడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అమూల్ తరఫున కైరా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ పాలు సేకరిస్తున్న విషయాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. అమూల్ తనకున్న మల్టీ స్టేట్ కోఆపరేటివ్ లైసెన్స్ ఆధారంగా తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో పాల ప్రాసెసింగ్, చిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు స్టాలిన్ పేర్కొన్నారు. కృష్ణగిరి, ధర్మపురి, వెల్లోర్, రాణీపేట్, తిరుపత్తూర్, కాంచీపురం, తిరవళ్లూర్ జిల్లాల్లో అమూల్ పాలు సేకరించనున్నట్లు వివరించారు. కోపరేటివ్ సంస్థలు వేటికవే వాటి పరిధిలో పాల సేకరణకు పరిమితం కావాలన్నది సాధారణ నిబంధన అని, ఇలా ఇతర ప్రాంతాల్లో పాల సేకరణ అన్నది క్షీర విప్లవ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో పాలకు కొరత ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. పాలను సేకరించి మార్కెటింగ్ చేసే కోఆపరేటివ్ సంస్థల మధ్య అనారోగ్యకర పోటీకి అమూల్ తీసుకున్న నిర్ణయం వీలు కల్పిస్తుందన్నారు. కనుక వెంటనే జోక్యం చేసుకుని తమిళనాడులో పాలు సేకరించకుండా అమూల్‌ను నిరోధించాలని స్టాలిన్ కోరారు.

# అజ్ఞాత వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ



**తిరువనంతపురం, మే 25:** కేరళలో ఓ వ్యక్తికి రూ.12 కోట్ల లాటరీ తగిలింది. విషు బంపర్ లాటరీ పేరుతో తిరువనంతపురం జిల్లాలో ఈ టికెట్లను కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ అమ్మింది. విషు బంపర్ లాటరీ డ్రా జరిగింది. మలప్పురం జిల్లా తిరూర్‌లోని ఎం 5087 ఏజెన్సీకి చెందిన ఆదర్శ్ అనే వ్యక్తి ఈ రూ.12 కోట్ల విన్నింగ్ టికెట్‌ను విక్రయించాడు. విజేత లాటరీ టికెట్ నంబర్ విఇ 475588. దీన్ని కొన్నది ఎవరన్నది ఇంకా తెలియలేదు. 10శాతం ఏజెన్సీ కమిషన్, 30 శాతం ఇతర పన్నులు మినహాయించుకుని మిగిలిన మొత్తం రూ.7.20 కోట్లు అతడు అందుకోనున్నాడు. ఇదే డ్రాలో మరో ఆరుగురికి రెండో బహుమతి లభించింది. వీరికి ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున అందచేస్తారు.

# బాయ్‌కాట్‌చేయడం మంచి సాంప్రదాయం కాదు

## బిఎస్‌పి అధినేత్రి మాయావతి

లక్నో,మే 25: కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి 19 విపక్ష పార్టీలు హాజరుకాకూడదన్న నిర్ణయాన్ని పునరాలోచన చేయాలని బహుజన్‌సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయడం సహేతుకం కాదని ఆమె పేర్కొన్నారు. కొత్తభవనం ప్రారంభోత్సవం కేంద్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, ప్రభుత్వమే ఆ భవనాన్ని నిర్మించిందని అందువల్ల కేంద్ర ప్రభుత్వానికే ప్రారంభోత్సవంచేసే హక్కు ఉంటుందని ఆమె గురువారం ఒక ట్వీట్ పోస్టుచేసారు. కేంద్రంలో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ ఉన్నా, ఇప్పటి బిజెపి ప్రభుత్వం ఉన్నా బిఎస్‌పి ఇదేవిధానం కొనసాగిస్తుందని, ప్రజాప్రయోజన అంశాలకు సంబంధించి తప్పకుండా మద్దతు ఇస్తుందని ఆమె వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా స్పందిస్తామన్నారు. ఇపుడు పార్లమెంటు భవనం ప్రారంబోత్సవం కూడా అదే కోణంనుంచి చూస్తామన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని గిరిజన మహిళ గౌరవానికి ముడిపెట్టడం మంచి సాంప్రదాయం కాదని ఆమె హితవు పలికారు. ఈ మాటను అదే గిరిజన మహిళకు వ్యతిరేకంగా అభ్యర్థిని పోటీకి దించినపుడు ఉండాలని మాయావతి సూచించారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవానికి తనకు ఆహ్వానం అందడంపై ఆమె సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. 19 విపక్ష పార్టీలు ఈ ప్రారంభోత్సవాన్ని బాయ్‌కాట్‌చేయాలని ఇచ్చిన పిలుపు తర్వాత మాయావతి ప్రకటన ఇపుడు అధికారపక్షానికి మద్దతు పెరిగినట్లయింది.

# అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లక్ష్యంగా చైనా హ్యాకింగ్ మిసైల్

**బోస్టన్, మే 25:** ప్రభుత్వ మద్దతు ఉన్న చైనా హ్యాకర్లు అమెరికా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. భవిష్యత్తులో సంక్షోభ సమయాల్లో దీన్ని అస్త్రంగా వాడుకొని అమెరికా, ఆసియా మధ్య కీలక కమ్యూనికేషన్‌లకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని తెలిపింది. గువాయ్‌లో ఉన్న అమెరికా మిలిటరీ స్థావరానికి చెందిన వెబ్‌సైట్ సహా పలు కీలక సైట్లు చైనా హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఉన్నాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఈ హ్యాకర్లను టెక్ దిగ్గజం వోల్ట్ టైఫూన్'గా పేర్కొంది. వీరు 2021 మధ్య నుంచి యాక్టివ్‌గా ఉన్నట్లు వెల్లడించింది. కమ్యూనికేషన్స్, తయారీ, యుటిలిటీ, రవాణా, నిర్మాణం, మేరీటైమ్, విద్య, ఐటి రంగాల్లోని సంస్థలపై హ్యాకర్లు దాడి చేసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు ఇదే విషయంపై అమెరికా జాతీయ భద్రతా ఏజెన్సీ, ఎఫ్‌బిఐ, సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ సహా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లోని సంబంధిత సంస్థలు కూడా సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవల హ్యాకర్ల కార్యకలాపాలకు సంబంధించిన సాంకేతిక వివరాలను వెల్లడించాయి. బహుశా హ్యాకింగ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్‌ను కనుగొని ఉంటారని గూగుల్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణుడొకరు తెలిపారు. సాధారణంగా ఇలాంటి హ్యాకింగ్ ఉత్తర కొరియా, ఇరాన్, రష్యా నుంచి జరుగుతుంటుందని పేర్కొన్నారు. చైనా నుంచి చాలా అరుదుగా ఇలాంటి కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ప్రకటనకు చాలా ప్రాధాన్యం ఉందని వివరించారు. అమెరికా, చైనా మధ్య సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణించిన విషయం విదితమే. గతకొన్ని నెలల్లో అవి మరింత దిగజారాయి. అప్పటి అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ, తైవాన్‌లో పర్యటించారు.



# రూ. 2000 నోట్ల ఉపసంహారణ ప్రకటనలో మళ్లీ 2016 నాటి డీమానిటైజేషన్ పరిస్థితులు

## పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ఆందోళన

**చండీగఢ్, మే 25:** 'క్లీన్ నోట్ పాలసీ' కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ. 2000 నోట్లను చెలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో పంజాబ్‌లోని ఇంధన డీలర్లు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల 2016 డిమానిటైజేషన్ అమలు సందర్భంగా ఎదురైన క్లిష్ట పరిస్థితిని మళ్లీ తాము ఇప్పుడు ఎదుర్కొంటు న్నామని వారు అన్నారు. ఈ మేరకే పంజాబ్ రాష్ట్రంలోని పంజాబ్ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆర్‌బిఐ రెండు వేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల మళ్లీ పెట్రోల్ బంకుల్లో 2016లో ఎదుర్కొన్నటువంటి పరిస్థితి వస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రెండువేల రూపాయల నోటును చెలామణి నుంచి ఉపసంహరిస్తున్న నేపథ్యంలో పెట్రోల్ పంపుల్లో వందా, రెండు రూపాయల పెట్రోల్ పోయించుకునే వినియోగదారుల్లో చాలా మంది 2 వేల రూపాయల నోట్లను ఉపయోగించేందుకు యత్నిస్తున్నారని, దాంతో పెట్రోల్‌పంపుల్లో చిల్లర సమస్య తలెత్తున్నదని పంజాబ్ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్‌కుమార్ అన్నారు. రూ. 2000 నోట్లను ఉపసంహ రించడానికి ముందే తాము నగదు అమ్మకాల్లో రూ. 2000 నోట్లు పది శాతం మా త్రమే వచ్చేవని, ప్రస్తుతం దాదాపు 90 శాతం మంది వినియోగదారుల నుంచి పెట్రోల్ పంపుల్లో రెండువేల రూపాయల నోట్లే వస్తున్నాయని ఆయన అన్నారు. అయితే తాము రోజువారీ పద్ధతుల్లో సదరు నగదును బ్యాంకుల్లో జమ చేయాల్సి ఉంటుందని, ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే 2016 డిమానిటైజేషన్ సందర్భంగా దాదాపు చాలామంది డీలర్లకు వారి తప్పేమీ లేకున్నా ఇన్‌కంట్యాక్సు డిపార్టు మెంట్ నుంచి నోటీసులు వచ్చాయని, కొన్నిసార్లు ఆదాయపు పన్ను అధికారుల దాడుల కూడా జరిగాయని రాజేశ్ కుమార్ అన్నారు. అలాగే ఇంతకుముందు డిజిటల్ పేమెంట్స్ దాదాపు 40 శాతం ఉండగా ఆర్‌బిఐ నిర్ణయంతో పది శాతానికి పడిపోయిందని ఆయన అన్నారు. వినియోగదారులు కూడా 2000 రూపాయల నోట్లనే ఉపయోగించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని దాంతో నాటకీయంగా నగదు అమ్మకాల లావా దేవీలు పెరిగాయని, తద్వారా తమకు ఆదాయ పన్ను అధికారుల నుంచి మళ్లీ సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తాయని కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో చిన్న డినామినేషన్ నోట్ల ను ఎక్కువగా అందుబాటులో ఉంచేలా బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు ఇవ్వాల్సిందిగా తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 532, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,426

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 532 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,426కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,50,404మంది కోలుకోగా 6168మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,854చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,016కి చేరగా,80,20,034మంది వరకు కోలుకున్నారు.1,48,550మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,05,488కి చేరింది.అందులో 68,31,212మంది కోలుకున్నారు.71,923మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,200కి చేరింది. అందులో 40,47,664మంది కోలుకున్నారు.

26-05Pg6exHMNWJQE:Layout 1 5/26/23 12:56 AM Page 1



# మొదటిఘాట్‌లో పిట్టగోడలు రక్షణనిస్తాయా!?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ఉన్న మొదటి,రెండవ రెండు ఘాట్‌రోడ్ల వాహనాల రాకపోకలకు రక్షణగా నిలుస్తాయా?! వాహనాలు అదుపుతప్పి పిట్టగోడలను, రైలింగ్‌లను ఢీకొంటే అదుపుతప్పి లోయల్లోకి పడిపోకుండా కాపాడగలవా? అనే సందేహాలు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల్లోనేగాక భక్తుల్లోనూ చివరకు ఆర్టీసి విభాగంలో సీనియర్ డ్రైవర్లను కలవరపరుస్తోంది. తాజాగా బుధవారం మధ్యాహ్నం తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసి విద్యుత్‌బస్సు వేగంగా వచ్చి మొదటిఘాట్‌లో(డౌన్‌ఘాట్) 28-29వ మలుపుల వద్ద ఒక్కసారిగా స్టీరింగ్ లాక్‌కావడంతో తిరగలేక అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్‌ను ఢీకొని ఆపై తక్కువ ఎత్తులో ఉన్న గోడపైకి దూసుకెళ్లి చిన్నపాటి లోయలో బోల్తా పడింది. 28మంది ప్రయాణీకులతో తిరుపతికి దిగుతున్న విద్యుత్ బస్సు బోల్తాపడిన ఘటనలో ఆరుమంది యాత్రికులు గాయాలకు గురయ్యారు. ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ రెడ్డప్ప చాకచక్యంతో వ్యవహరించడంతో పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే కొంత ముందుకువచ్చి పిట్టగోడను ఢీకొని ఉన్నా పదిఅడుగుల లోయలోకి పడిపోయేది. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టిన తరువాత బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదం తొలిసారిగా నమోదైంది. దీంతో

## వాహనాలు ఢీ కొంటే ధ్వంసమవుతున్న గోడలు

విద్యుత్ బస్సుల కండీషన్, డ్రైవర్ల పనితీరుపై ఇప్పుడు చర్చమొదలైంది. ఏకంగా టిటిడి అధికారులేగాక ఆర్టీసి వర్గాలను కూడా ఒకింత ఆందోళనకు గురిచేసింది. ఈ నేపధ్యంలో తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల వేగం పెరిగితే ప్రయాణానికి రక్షణగా నిలబడుతుందా అనే సందేహాలు భక్తుల్లోనూ వ్యక్తమవుతున్నాయి. ఎప్పుడో రెండు దశాబ్ధాల క్రిందట తిరుమల నుంచి తిరుపతికి దిగే ఆర్టీసి బస్సులు తరచూ అదుపుతప్పి లోయల్లోకి ఒరిగిపోయేవి. ఆ తరువాత ఒక్కసంఘటన కూడా ఆర్టీసి బస్సులు ప్రమాదాలకు గురైనట్లు నమోదు కాలేదు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణలోభాగంగా 65వరకు విద్యుత్ బస్సులను నడుపుతోంది. ఈ బస్సులన్నీ కొత్తవి కావడం, కండీషన్‌లోనే ఉండటంతో జరిగిన ప్రమాదం అందరిలోనూ భయానికి గురిచేస్తోంది.

**మొదటిఘాట్‌లో క్రాష్‌బారియర్స్,రక్షణగోడల బలోపేతం ఏదీ!?:**
సహజంగానే తిరుమల ఘాట్‌రోడ్లపై ప్రయాణమంటేనే యాత్రికుల వాహనదారులేగాక స్థానికులు కూడా ఒకింత అంతర్మథనం చెందుతారు. అలాంటిది ఆర్టీసి సంస్థ ప్రత్యేకించి తిరుపతి, అలిపిరి, మంగళం, తిరుమల డిపోలకు చెందిన ఘాట్‌లో బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణనిస్తారు. వీరికి అన్ని విధాలా బస్సులు నడపడంలో అనుభవం కూడా ఉంటుంది. ఇదే నేపధ్యంలో తిరుమల మొదటి ఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ఇరవైఏళ్ళుగా ఆర్టీసి బస్సులు ప్రమాదానికి గురైన సంఘటనలు లేదనేది గణాంకాలు. అలాంటిది విద్యుత్‌తో నడిచే బస్సులను ఒలెక్ట్రా సంస్థ కొంతమంది డ్రైవర్లకు శిక్షణనిచ్చి ఈ బస్సులను ఘాట్‌లో నడుపుతోంది. దీనివల్ల కొందరు ఘాట్‌లో బస్సులను ఏమేరకు వేగంతో నడపాలనేది తెలియడంలేదు. పైగా శేషాచలం కొండల మధ్యలో ఉన్న మొదటిఘాట్‌లో మలుపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా పాటించడంలేదనేది విమర్శలు. దాదాపు 35కోట్ల రూపాయల అంచనాతో మొదటి, రెండు విడతలుగా తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో రెండేళ్ల క్రిందట ఆర్‌సిసి రోడ్లు, క్రాష్‌బారియర్స్,రక్షణ గోడల ఎత్తుపెంపు చేశారు.

అదే విషయంలో మొదటిఘాట్‌లో టిటిడి అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసినా క్రాష్ బారియర్స్ ఏర్పాటు, రక్షణ గోడలు ఎత్తుపెంపు, మరింత పటిష్టంగా నిర్మించడం గాలికొదిలేశారు. ఇదే కారణంతోనే ఆర్టీసి విద్యుత్ బస్సు 28వ మలుపువద్ద అదుపుతప్పడంతో లోయలోకి బోల్తా పడింది.ఈ సంఘటన ప్రాంతాన్ని గురువారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. మొదటిఘాట్‌లో యుద్ధప్రాతిపదికన వాహనాల ప్రయాణానికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవడానికి చూడాలని ఆదేశించారు. ఇప్పుడున్న వరకు మొదటిఘాట్‌లో రక్షణగోడలు, రైలింగ్‌లు పెద్దపెద్ద వాహనాల ప్రయాణానికి ఆశించిన స్థాయిలో రక్షణకల్పించలేవనేది ఇంజనీరింగ్ వర్గాల వాదన.



శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ వద్ద నింగికి ఎగిరేందుకు సిద్ధంగా జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

# 29న ప్రయోగానికి తుది ఏర్పాట్లు

## జిఎస్ఎల్‌వి ఎఫ్12 తర్వాత అన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే

**శ్రీహరికోట (తడ), మే 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం 10.42 గంటలకు భారతీయ నావిక్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01 ప్రయోగిస్తున్నారు. 2232 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం ఇప్పటిదాకా ఉన్న నావిక్ ఉపగ్రహాల సరసన చేరి భారతీయ వాహన చోదకులకు మార్గదర్శిగా మారనుంది. ఈ కీలక ప్రయోగం తర్వాత శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3తో పాటు మరిన్ని ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నారు. గగన్‌యాన్‌కు ముందస్తు పరీక్షలు, మరిన్ని పరిశోధనలు, మానవ రహిత ఉపగ్రహ ప్రయోగం వంటివి కూడా త్వరలోనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగ విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే షార్‌లో రాకెట్ ప్రయోగం జరుగుతున్న సెకండ్ లాంచ్‌ప్యాడ్ అతిపెద్దవైన విద్యుద్దీపాల మధ్య వెలుగులు విరజిమ్ముతోంది. రాకెట్‌ను రాత్రిపూట ఫొటోలు తీసి ఇస్రో ఇటీవల విడుదల చేసింది. ఆ దృశ్యాలను కన్నులపండుగగా సామాజిక మాధ్యమాలలో తిలకిస్తున్నారు.

## తిరుపతివెళ్లే డౌన్‌ఘాట్ లోనూ కాంక్రీట్ రీటైనింగ్ వాల్ - ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,మే 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికెళ్ళే మొదటిఘాట్ (డౌన్‌ఘాట్) రోడ్డులో ఆర్టీసి విద్యుత్ బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదం జరగడానికి ముఖ్యంగా పటిష్టమైన రక్షణ గోడ లేకపోవడమే కారణమని గుర్తించారు. రెండో ఘాట్‌రోడ్డు తరహాలో మొదటిఘాట్‌రోడ్డులోనూ కాంక్రీట్‌తో రీటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ బస్సులో సాంకేతిక ఇబ్బందులు ఏమీ లేవని, అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం ప్రమాదానికి కారణంగా ఆర్టీసి అధికారులు గుర్తించారన్నారు. తిరుమలకు వచ్చిన భక్తులను, తిరుమలకు చేరుకునే భక్తులను సురక్షితంగా ప్రయాణించేలా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా గట్టి చర్యలతోబాటు కాంక్రీట్ రీటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామన్నారు.



## ఉద్యోగాల పేరుతో సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారం!

### కేసులునమోదు చేయించిన టిటిడి

**తిరుమల, మే 25ప్రభాతవార్తప్రతినిధి:** రౌతుమెతువైతే గుర్రం మూడుకాళ్ళపై నడించిందనే చందంగా ఏడుకొండలస్వామి భక్తులనేగాక చివరకు నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో బురిడీ కొట్టించే టిటిడి నకిలీ వెబ్‌సైట్‌లు ఎక్కువయ్యాయి. ఎంతోమంది నిరుద్యోగులు టిటిడి ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిందనే నమ్మకంతో వేలాదిరూపాయలు చెల్లించి నష్టపోతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు విభాగాల్లో ఉద్యోగాల భర్తీచేస్తామని నకిలీ సామాజిక మాధ్యమాల్లో నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న 8 సామాజిక మాధ్యమాలపై గురువారం టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టిటిడి ఐటి జిఎం ఎల్.సందీప్‌రెడ్డి నకిలీ సామాజిక మాధ్యమాలపై తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిరుద్యోగులు నిజంగానే మోసపోయామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిటిడిలో ఉద్యోగాల పేరుతో నకిలీ సామాజిక మాధ్యమాలు ప్రకటనలు చేసే వాటిని గుర్తించి వాటిపై చర్యలకు ఉపక్రమించారు. ఇలాంటి నకిలీ ప్రకటనలు చూసి మోసపోవద్దని, టిటిడి నిజంగా ప్రకటనచేస్తే అధికారిక వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"లోనే ,పత్రికల్లో ప్రకటనలు చేస్తుందని పేర్కొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ

### రాత్రి పెద్దశేషవాహనసేవ



**తిరుపతి,మే 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం మహాసంప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత ఐదురోజుల నుంచి జరుగుతునన్న మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమాలు ఆలయంలోని యాగశాలలో గురువారం మహాపూర్ణాహుతితో ముగిశాయి. 2021 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు గోవిందరాజ ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులు పూర్తికావడంతో జీర్ణోద్ధారణ, మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్షతారోహణం, అర్చక బహుమానం అందించారు. మహాసంప్రోక్షణ చివరగా గురువారం రాత్రి గోవిందరాజస్వామి ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషుని అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఏఇవో రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు,నారాయణ, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.



కాశ్మీరులోని జమ్ములో నూతనం నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ మహా సంప్రోక్షణకు సిఎం జగన్‌కు ఆహ్వానం అందిస్తున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

# కాశ్మీర్ టిటిడి ఆలయానికి సిఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,మే25,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్దానం కాశ్మీరులో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించింది,జూన్ నెల 3వ తేది నుంచి 8వ తేది వరకు జమ్ములో నిర్మించిన ఈ ఆలయంలో మహాసంప్రోక్షణ జరుగుతుంది. మే 8న మిధున లగ్నంలో కళావాహన, ఆరాధన అనంతరం ధ్వజారోహణ క్రమం జరుగుతుంది. ఈ మహోత్తర కార్యక్రమానికి ఏపీ సీఎం జగన్‌కు ఆహ్వానం అందింది. ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎస్వీ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్(న్యూఢిల్లీ) ప్రెసిడెంట్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ ఆహ్వాన పత్రికను అందించారు,కాశ్మీరులోని జమ్ములో అత్యంత అద్భుతంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాని ని నిర్మించింది.ఇక్కడ స్వామివారు మూమ్మూర్తుల తిరుపతి వెంకటేశ్వరునిలా సాక్షాత్కరిస్తారని సమాచారం.తిరుపతిలో మాదిరిగానే ఇక్కడ అన్ని క్రతువులు నిత్య పూజలు జరుగుతాయి.

# వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం



సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకస్వాములు, వీక్షిస్తున్న ఆలయ ఛైర్మన్

**ఇంద్రకీలాద్రి, మే 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామలేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతిమాసం షష్టి తిధిన నిర్వహించే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణంలో ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం :**
దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన నర్రా మల్లేశ్వరరావు, శ్రావణ్ కృష్ణ మరియు కుటుంబ సభ్యులు రు.1,01,116/-లు మరియు భరత్ మద్ధినేని, సవిత మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళాన్ని ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# శ్రీకాళహస్తి పరిసరాల్లో గాలివాన బీభత్సం

## పిడుగుపాటుకు ఒకరి మృతి

### పదిమందికి గాయాలు

**శ్రీకాళహస్తి,మే 25, ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పరిసరాలు వేసవి ఎండలతో సతమతమౌతున్నాయి. గత నెల రోజులుగా ఎండలు సెగలు కక్కిస్తూ ఇళ్లలో ఏసిలు కూడా పని చేయని దుస్థితి చోటు చేసుకుంది. ఈనేపధ్యంలో గురువారం మధ్యాహ్నం నుంచి ఏర్పేడు మండలంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం అందిన సమాచారం మేరకు ఏర్పేడు మండలంలోని సదాశివ పురంలోని ఓ మోతుబరి పంట పొల్లాల్లో వరి నాట్లుకు 20మంది పని చేస్తున్నట్లు సమాచారం.హఠాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైనట్లు చెబుతున్నారు. పంట పొల్లాల్లో పని చేస్తున్న మహిళలు సమీపంలోని మామిడి చెట్టు కింద తలదాచుకోవటానికి పరుగులు తీసారు.అక్కడ తలదాచుకుంటే ప్రకృతి వైపరీత్యమో దేవుని నిర్ణయం ఏమో కానీ మామిడి చెట్టు మీద పిడుగు పడినట్లు సమాచారం ఈ ప్రమాదంలో కూలి పనికి వచ్చిన దేశమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని సమాచారం.ఇక ఆమెతో పాటు ఉన్న సాలమ్మ పరిస్థితి ఆందోళనకరంగా మారటంతో ఆసుపత్రికి తరలించారు.వారితో పాటు మరో పది మంది అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఇక ఇదే మండలంలోని వికృతమాల గ్రామంలోని బుల్లెయ్య ఇంటి సమీపంలోని టెంకాయ చెట్టుమీద పిడుగు పడటంతో కాలిపోయింది.ఈ దృశ్యాన్ని చూడటానికి గ్రామస్తులు ఎగబడ్డారు. గాలి వాన బీభత్సం సృష్టించింది.

**జనం లేక వెల వెల:**
శ్రీకాళహస్తి పరిసరాల్లోనూ, తిరుపతి పరిసరాల్లో ప్రతి రోజూ వర్షం కురుస్తుంది.అయితే శ్రీకాళహస్తి పట్టణంలో మాత్రం చినుకు రాలటం లేదు. దాంతో సెగలు కక్కుతుంది.ఆలయానికి వచ్చే భక్తులు గణనీయంగా తగ్గారు. దీంతో ఆలయ పరిసరాల్లోని వ్యాపారులు, చిన్న చిన్న దుకాణాలు వ్యాపారాల్లేక తల్లడిల్లుతున్నారు.వేసవి కాలంలో ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో వస్తారని వ్యాపారాలు జోరుగా సాగుతాయని ఆశలు పెట్టుకున్నారు.కానీ ఈ ఏడాది వేసవి కాలం గతంలో ఎన్నడూ లేని విధంగా జనం రాకపోవటంతో వ్యాపార సంస్థలు వెలవెలబోతున్నాయి.

# ప్రాసిక్యూటర్ల బదలీల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు జరపాలి

## పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్బేశుల ఖాసిం



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ సుదర్శనరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**విజయవాడ క్రైం, మే 25,ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగబోయే ప్రాసిక్యూటర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ విధానాన్ని అమలు జరపాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్(కేడర్) వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఎపి అధ్యక్షులు దుర్బేశుల ఖాసిం, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా ప్రాసిక్యూషన్ కార్యాలయంలో నూతనంగా పదవీ భాధ్యతలు స్వీకరించిన జల్లా సుదర్శనరెడ్డిని కోరారు. ఆయన నూతనంగా పదవీ భాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఖాసింతో పాటు ప్రధాన కార్యదర్శి ఎఆర్ పవన్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.జయశ్రీ, కోశాధికారి ఎన్.నాగమణిలు ఆయనను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారి కోరికను విని సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శనరెడ్డి బదలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# తిరుపతి పాసింజర్ రైలు ఆలస్యంపై ఫిర్యాదు చేసిన ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు నిత్యం ఆలస్యంగా నడుస్తుండటం పట్ల విసుగుచెందిన ప్రయాణికులు ఎట్టకేలకు ఈ మేరకు బుధవారంరైల్వే శాఖకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నైరుతి రైల్వే, మైసూర్ డివిజన్ పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి తిరుపతికి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్ రైలు గుంతకల్లుకు నిర్ణీత సమయం ప్రకారం సాయంత్రం 6:25 గంటలకు రావాల్సి ఉండగా, ప్రతిరోజు రాత్రి 9:30 గంటలకు గుంతకల్లుకు వస్తుందని బాధితులు రాత పూర్వకంగా గుంతకల్లు రైల్వే స్టేషన్ మేనేజర్‌కు ఇచ్చిన తన ఫిర్యాదు (నెంబర్ : దక్షిణమధ్య రైల్వే/277695, తేది 24.05. 2023)లో పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ ఫిర్యాదు సమాచారాన్ని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రయాణికులకు తెలిపారు.

# గురువుకు హోమాలు: మూలవిరాట్టుకు విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,మే 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో ఉదయం నుంచి హోమాలు నిర్వహించారు. కలశాలను ఏర్పాటు చేసి వేద మంత్రాలతో పునీతం చేసారు.మూలవిరాట్టుకు విశేషాభిషేకాలు జరిపారు. తరువాత స్వామి మూలవిరాట్టుకు జరిపిన అలంకారాన్ని చూడటానికి

## పోటెత్తిన భక్త జనం

వేయి కళ్లు అయినా చాలవన్నట్లు మారింది.

**క్షేత్ర పాలకుడు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తి అంటారు. ఎవరైనా సరే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టడానికి వచ్చినపుడు కంచుగడప ఎదురుగా చిన్మయ ముద్రతో దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో నాలుగైదు రోజులుగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**గురువుకు విశేషాలంకరణలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుపఠిస్తూ హోమాలు నిర్వహించారు. తరువాత స్వామికి కలశ స్థాపన జరిపారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్ తదితరులు హాజరైనారు.

# మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు జూలై వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 25 ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులలో మరికొన్నింటిని జూలై ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అగర్తల మధ్య ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్07030 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జూలై 31 వరకు పొడిగించారు. అలాగే అగర్తల నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07029 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 న ఉంచి ఆగస్టు 04 వరకు, తిరుపతి నుంచి జాల్నాకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07413 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 06 నుంచి జులై 25 వరకు జాల్నా నుంచి తిరుపతికి ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07414 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 11 నుంచి జూలై 30 వరకు, జాల్నా నుంచి ఛాప్రాకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07651 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 07 నుంచి జూలై 26 వరకు, ఛాప్రా నుంచి జాల్నాకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07652 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 09 నుంచి జూలై 28 వరకు, అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లికు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 09419 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 01 నుంచి 29 వరకు, తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 09420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 నుంచి జూలై 02 వరకు పొడిగించామన్నారు.

# టాలెంట్‌ను ప్రోత్సహించటానికే 'వి మెగా పిక్చర్స్'



ఆర్‌ఆర్‌ఆర్ మూవీతో వరల్డ్ పాపులర్ హీరో అయ్యారు రామ్‌చరణ్... ఆయన యూవీ క్రియేషన్స్‌లోని తనస్నేహితుడు విక్రమ్ రెడ్డితో చేతులు కలిపారు.. కొత్త కాన్సెప్ట్ చిత్రాలను, యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వీరిద్దరూ 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌ను స్థాపించారు.. పాన్‌ఇండియా ప్రేక్షకులు మెచ్చేలా విలక్షణమైన చిత్రాలను ఈసంస్థ రూపొందించనుంది.. అదే సమయంలో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి వేదికగా మారుతుంది.. నిర్మాణ సంస్థ వి మెగా పిక్చర్స్ బ్యానర్‌లో తిరుగులేని వినోదాన్ని ప్రేక్షకులకు అందించటానికి సిద్ధంగా ఉంది.. రామ్‌చరణ్ మాట్లాడుతూ, మా వి మెగా పిక్చర్స్ బ్యానర్ విలక్షణమైన ఆలోచనలను ఆవిష్కరిస్తూ సరికొత్తగా వాతావరణాన్ని పెంపొందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విక్రమ్ మాట్లాడుతూ, ఈ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించటం అనేది మాలో తెలియని ఆనందాన్ని కల్గిస్తోందన్నారు.

# పవన్‌కళ్యాణ్ 'ఓజి'పై ఆసక్తికర బజ్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్నచిత్రం ఓజి.. ప్రముఖ దర్శకుడు సుజీత్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భారీ యాక్ష్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇపుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రంపై ఆసక్తికర బజ్ తెలుస్తోంది. ఈసినిమాను మేకర్స్ పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఎక్కువుగా ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. పవన్‌పై తాజాగా కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఈ ఏడాది అక్టోబర్‌లోగా పూర్తయ్యేలా మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారని తెలిసింది.. అన్నీ అనుకున్న విధంగా జరిగితే ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లోనే విడుదల ఉండొచ్చని అంటున్నారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈచిత్రం రూపొందుతోంది.

# కార్తీ 25వ చిత్రం 'జపాన్' దీపావళికి

వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న హీరో కార్తీ ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజుమురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్' మూవీ చేస్తున్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు..



కార్తీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సినిమాలో ఆయన పాత్ర ఇంట్రో గ్లింప్స్ విడుదల చేశారు.. కార్తీని జపాన్‌గా పరిచయంచేశారు. ఇందులో ఓ పెక్యులర్‌పాత్రలో నటిస్తున్నారు. .అతని గురించి వేర్వేరు వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలు ఉంటాయి.. ముగ్గురు డిఫరెంట్ వ్యక్తులకు అతను హీరో, కమెడియన్, విలన్... కార్తీ గ్లింప్స్‌లో గిరిజాల జుట్టుతో డిఫరెంట్ లుక్‌లో హిలేరియస్‌గా కన్పించారు. గ్లింప్స్ భరోసా ఇస్తున్నట్టు జపాన్ అడ్వంచర్ రైడ్‌ను అందించబోతోంది.. మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా జపాన్ ఈఏడాది దీపావళికి విడుదల కానుంది.. తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది.. సునీల్ కీలకపాత్రలో కన్పించనున్న ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ తొలిసారిగా నటిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# 'ప్రేమదేశపు యువరాణి' ట్రైలర్

యామిని రాజ్, విరాట్‌కార్తీక్, యామిని రాజ్, ప్రియాంక రెవ్రి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ప్రేమదేశపు యువరాణి... ఈచిత్రానికి సాయి సునీల్ నిమ్మల దర్శకత్వం వహించారు. ఆనంద్‌వేమూరి, హరిప్రసాద్ సిహెచ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ అనంతరం హీరో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఈచిత్రం టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో యామిని



రాజ్, కిరాక్ కార్తీక్‌లు చాలా బాగా నటించారని అన్నారు. ఈసినిమా అందరికీ మంచి పేరుతీసుకు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ, మమ్మల్ని నమ్మిఈచిత్రాన్ని మంచి బడ్జెట్‌తో అందించిన మా నిర్మాతలు ఆనంద్ వేమూరి, హరిప్రసాద్ గార్లకు థాంక్స్ అన్నారు. హీరోలుగా యామిని రాజ్, కిరాక్ కార్తీక్ చక్కగా పెర్ఫార్మ్‌చేశారన్నారు. హీరోయిన్‌గా ప్రియాంక రెవ్రి, విలన్‌గా పవన్ నటించారని తెలిపారు. ప్రేక్షకులు చిన్న చిత్రాలకు ఎంకరేజ్ చేస్తున్నారు కాబట్టే మాలాంటి కొత్తవాళ్ల ఇండస్ట్రీకి వచ్చిన సినిమాలు చేయగలుగు తున్నామని తెలిపారు. అందరి సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో పవన్‌కుమార్ ముత్యాల, తదితరులు మాట్లాడారు. మెహబూబ్ బాషా, హరికృష్ణ, యోగి కత్రి, రఘు, సునీత మనోహన్, పవన్ ముత్యాల రాజా రెడ్డి, సందీప్, స్రవంతి, బండసాయి, బక్కసాయి, ప్రత్యూష, గోపీ, నాయుడు

'నవరసరాయ' డాక్టర్ నరేష్ వికె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు 'మళ్లీపెళ్లి'.. యూనిక్ కథతోతెరకెక్కుతున్న ఈచిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల 26న విడుదల కానున్న సందర్భంగా హీరో నరేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

## 'మళ్లీపెళ్లి' ఆటం బాంబ్‌లా పేలుతుంది.



**9వ ఏట 'పండంటి కాపురం'తో నటుడిగా ప్రయాణం మొదలు పెట్టటం నా అదృష్టం... 18వ ఏట నాలుగు స్థంభా లాటతో హీరోగా మారాను.. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా నా ప్రయాణం గురించి మీకు తెలుసు.. నా సినీ జీవితంలో 50ఏట ,అలాగే విజయ్ కృష్ణ మూవీస్ స్థాపించి 50ఏళ్లు , ఇవన్నీ కలిసి వచ్చిన మళ్లీ హీరోగా 'మళ్లీ పెళ్లి' చేయటం నా అదృష్టం. పెళ్లి అనేది చాలా పవిత్రమైంది.. దాన్ని గౌరవించాలనే కోణంలోనే మళ్లీ పెళ్లి సినిమా చేశాం.. ఈ చిత్రం తెలుగు, కన్నడలో చేశాం... యూత్‌లో చాలా బజ్ వచ్చింది.. అన్నీ ఏజ్ గ్రూపువారికి కనెక్ట్ అయ్యే కంటెంట్ ఉంది. చాలా బజ్ ఉంది... ఈ బజ్ టికెట్స్‌గా కన్వర్ట్ అవుతుందనే నమ్మకం ఉంది... డీసెంట్ ఓపెనింగ్స్‌తోవిజయ్ కృష్ణ మూవీస్‌లో పెద్దహిట్ కొడతామనే నమ్మకం ఉంది.**

**ప్రమోషన్స్ చాలా బాగా చేశారు.. మీ వ్యక్తిత జీవితానిదా? సినిమాదా? అనేది ఎవరికీ అర్థం కాలేదు?**

లేదండీ,.. అది మా వ్యక్తిగత జీవితానికి సంబంధించినదే.. ఏదో గిమ్మిక్ చేసి, ఆడియెన్స్‌ను చీట్ చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు.. ఒకవైపు షూటింగ్ జరుగు తుంటే.. కొన్ని దుష్టశక్తులు అసత్య ప్రచారాలు చేశారు.. వాటికీ బ్లాస్ట్ ఇవ్వాలని అనుకు న్నాం.. పవిత్ర ,నేను కలిసి జీవిస్తున్నామని చెప్పాలనుకున్నాం.. అపుడే ఆ లిప్‌లాక్ వీడియోను విడుదల చేశాం...అందుకే ఆ వీడియోలపై ఎలాంటి పేర్లు వేయలేదు.. అయితే వాటికి దేశవ్యాప్తంగా చాలా బజ్ వచ్చింది. ఇందులో గిమ్మిక్ లేదు. సినిమాలో ఇంకా చాలా షాకింగ్ కంటెంట్ ఉంది.. మళ్లీ పెళ్లి ఆటమ్ బాంబ్‌గా పేలుతుంది... ఎంటర్‌టైన్ చేస్తుంది. షాకిస్తుంది..

**ఎమ్మెస్ రాజు కథ చెబుతున్నపుడు మీ జీవితంలో సంఘటనలకు కనెక్ట్ అయ్యారా?లేదా అలా రాయించారా?**

డర్టీహరి... చూసినపుడే రాజుగారితో కనెక్ట్ అయ్యాను.. వేరే సబ్జెక్టుని చేయాలని అనుకున్నాం... అదే సమయంలకొన్ని సంఘటనలు జరిగాయి.. వాటిని ఆయన పరిశీలించారు.. ఒకరోజు నా దగ్గరకు వచ్చి, నేను ఒక కథ చెబుతాను.. అది మీకు ప్రపంచానికి కనెక్ట్ అవుతుంది. అన్నారు. అలా మళ్లీపెళ్లి ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. నేను విజల్ కొట్టే సీన్ పబ్లిక్ డొమైన్‌లో ఉంది.. అలా ఎందుకు చేశారని రాజుగారు అడిగారు (నవ్వుతూ), ఇది బయోపిక్‌కాదు. ఇది ఏమిటనేది 26న తెలుస్తుంది.. మళ్లీపెళ్లి సొసైటీని ఫోకస్ చేస్తుంది... అందులో నేను కూడ ఒక భాగం..

**ఈచిత్రానికి హీరోగా, నిర్మాతగా చేశారు కదా.. ఏది ఎక్కువ తృప్తినిచ్చింది?**

నటుడిగా థ్రిల్ ఉంది... ఒక సినిమా హిట్టు కొట్టటమే చాలా కష్టం.. పదికోట్ల మందిలో వందమంది కూడ బిజీగా ఉండరు... సినిమాల్లో పది మంది హీరోలే ఉంటారు. నేను ఇన్ని హిట్స్ ఇచ్చి, నేనుగా వెనక్కి వెళ్లాను.. మళ్లీ వచ్చాను.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేశాను.. ఇపుడు మళ్లీ హీరోగా చేస్తున్నాను.. యాభై ఏళ్ల నటనలో పూర్తిచేసుకోవటం గొప్ప థ్రిల్... నిర్మాతగా పెద్ద బాధ్యత ఉంటుంది. అంత పెద్ద బ్యానర్‌ని మళ్లీ తీసుకురావటం, వారి వారసత్వాన్ని కాపాడటం, ఒక మంచి ఎంటర్‌టైనర్‌ను ఇవ్వటం పెద్ద బాధ్యత.. ఈ విషయంలో రాజుగారిని నమ్మాను.. చాలా హార్డ్‌వర్క్ చేశాం.ఇది రెగ్యులర్ సబ్జెక్టు కాదు.చాలా రీసెర్చ్ చేశాం. నటుడిగా, నిర్మాతగా ఇది పెద్ద ప్రయోగం. యూత్, ఫ్యామిలీ,మాస్,అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా మళ్లీ పెళ్లి... నిర్మాతగా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను.

# ప్రీమియర్స్‌లోనే సూపర్బ్ రెస్పాన్స్

ఒక భాషలో సూపర్‌హిట్ అయిన చిత్రాన్ని మరిన్ని భాషల్లో విడుదల చేయటం చాలా పరిపాటి అయిపోయింది.. ఇక తెలుగు సినీ ప్రేక్షకులకు అయితే భాషతో సంబంధం లేకుండా కంటెంట్ బాగుంటే సినిమాను ఆదరించటం కొత్తేమీకాదు.. కాంతార అనే కన్నడ చిత్రాన్ని ఎంత పెద్ద హిట్ చేశారో తెలిసిందే.. కేరళ రాష్ట్రంలో 2018లో సంభవించిన ప్రకృతి విపత్తు (వరదలు) వల్ల రాష్ట్రం మొత్తం అతలాకుతలమైంది.. ఈ వాస్తవ సంఘటనల ఆధారంగా మాలీవుడ్ యాక్టర్ తోనివో థామస్ ప్రధానపాత్రలో రూపొందిన చిత్రం 2018... ఇప్పటికే మలయాళంలో రిలీజ్ అయి సెన్సేషనల్ విజయంసాధించింది.. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం రూ.131 కోట్లు వసూలు చేసింది.. అఖండ విజయం అందుకున్న ఈచిత్రానిన అన్ని భాషలోన్ల విడుదల చేసేందుకు సన్నా



హాలు జరిగాయి.. తెలుగులో సినిమా హక్కులను ప్రముఖ నిర్మాత బన్నీవాసు దక్కిం చుకున్నారు. ఆల్‌రెడీ తెలుగు రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 26న ఈచిత్రం థియేటర్లలోకి రాబోతోంది.. నిర్మాత బన్నీవాసు మాట్లాడారు..సినిమా గొప్ప విజయం సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.. సినిమా చూడగానే తనకు నచ్చిందని, అందుకే తెలుగు లో విడుదల చేయాలని అనుకున్నానని అన్నారు. దర్శకుడు జూడ్ అంతనీ జోసెఫ్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు ఎంతో ప్రత్యేకమన్నారు. నిర్మాత వేణు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తమ సినిమాను సక్సెస్ చేస్తారని అన్నారు. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలని వాస్తవాలను తెలియజేసే సినిమాను సినీ ప్రేమికులు ఎపుడూ ఆదరిస్తూనే ఉంటారన్నారు..




న్యూ ఫొటోలుక్: ప్రియాంక చోప్రా




# ఓటిటిలో రిలీజ్ కాబోతున్న 'సత్తిగాని రెండెకరాలు'

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' ప్రేక్షకులందరినీ ఆకట్టుకుంటూ అందరూ గొప్పగా మాట్లాడుకునేలా వైవిధ్యమైన కథాంశాలతో అందించే బృహోత్తర కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ప్రాంతీయ ప్రతిభను ప్రపం చానికి పరిచయం చేసేలా అసాధరణమైన కంటెంట్‌ను అందిస్తోంది..ఈ క్రమంలోనే డార్క్ కామెడీతో రూపొం దిన సత్తిగాని రెండెకరాలు సినిమాను ప్రేక్షకులముం దుకు తీసుకొస్తోంది.. ఈసినిమా ట్రైలర్‌ను ఆహాలో విడుదల చేశ్శారు.. దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు ఆకర్షణీ యమైన కథాంశాలను అందించే ఆహా ఇపుడు ఈ



సినిమా ట్రైలర్ ఈవెంట్‌తో మరో మైల్‌స్టోన్‌ను చేరు కుంది.. కథ విషయాని కొస్తే.. తెలంగాణలోని ఓచిన్న పల్లెలూరి నేపథ్యంలో సాగుతుంది.. అందులో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే తండ్రికి ఓ సమస్య వస్తుంది.. తనకు ఎదురైన సమస్యలను దాటి తన కూతురిని ఎలా కాపాడుకున్నాడనేదే సినిమా.. అంతా హాస్యంతో సాగుతూనే కావాల్సినంత నాటకీ యతను కలిగి ఉంటుంది.. నటీనటులు అద్భుతమైన నటన కనబర్చారు.. మే 26న రిలజ్ అవుతున్న ఈచిత్రంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే దృఢ సంకల్పం, ధైర్యం వంటి అంశాలు ఆకట్టుకునేలా ఉంటాయి.. అభినవ్ దర్శకత్వంల వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. పాన్‌ఇండియా మూవీ పుష్పలో అద్భుతన మైన నటనతో మెప్పించిన జగదీష్ ప్రతాప్ భండారి ఇందులో ప్రధానపాత్రలో నటించారు.. వెన్నెల కిషోర్, అనీషా దామా, బిత్తిరి సత్తి, మోహనశ్రీ సురాగ, తదితరులు ఇతరపాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత నవీన్ ఎర్నేని, యల మంచిలి రవిశంకర్ మాట్లాడుతూ ఈచిత్రాన్ని ఆహాలో విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డిఫరెంట్ స్టోరీ టెల్లింగ్, డార్క్ కామెడీతో రూపొందిన ఈచిత్రం ఆడియెన్స్ మనసుల్లో బలమైన ముద్ర వేస్తుందని అన్నారు. మే 26 నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.

# ఫన్‌ను ఎంజాయ్ చేస్తారు: బ్రహ్మాజీ

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల,రియా సుమన్ , ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం మెన్ టూజ... లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈచిత్రాన్ని నిర్మించారు. ఈమూవీ మే 26న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడారు.. నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నాకొక ట్రాక్ రికార్డు ఉందని, ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్స్ అందరి తొలి సినిమాలో నటించానని అన్నారు. ఇప్పటి వరకు మగాళ్లు దుర్మార్గులు



అని చెప్పే చిత్రాలు తీశారని, నాకు తెలిసి ఆడవాళ్లు మగవాళ్లని ఎంత టార్చర్ పెడతారని ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ సినిమా తీయలేదని అన్నారు. ఇదే తొలిసారి అన్నారు. అసలు ఏ విధంగా టార్చర్ పెడతారనేది ఈసినిమా చూసి తెలుసుకోవచ్చన్నారు.ఇద్దరివైపులా ఉండే సమస్యలను చూపిస్తున్నామని తెలిపారు.. మే 26న వస్తోందన్నారు. ఫన్‌ని ఎంజాయ్ చేస్తారని, ఈచిత్రాన్ని ప్రేక్షకులు ప్రోత్సహించాలని కోరారు. కోప్రొడ్యూసర్ శ్రీమాన్ మాట్లాడుతూ, మెన్ టూ ఎక్స్‌ట్రార్డినరీ మూవీ అన్నారు. కౌశిక్ మాట్లాడుతూ, మెన్ టూ మే 26న విడుదల అవుతోందని సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. మగాళ్ల కష్టాలపై ఫన్నీగా ఈ మూవీ ఉంటుందన్నారు. ప్రేక్షకులు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేస్తారన్నారు. ప్రియాంక శర్మ, చిత్ర దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి, నిర్మాత మౌర్య సిద్ధవరం, నరేష్ అగస్త్య మాట్లాడారు.

# మానవ జన్మ ఉత్తమమైనది



ఇచ్ఛాపురం, మే 25 ప్రభాతవార్త

మానవ జన్మ ఉత్తమమైనదని శృంగేరి విరూపాక్ష పీఠాధ్యక్షులు కళ్యానంద భారతి అన్నారు. పురుషోత్తపురం పుష్పగిరి సాయిబాబా మందిరంలో ప్రవచనాలు బోధించారు. 84 లక్షల జీవరాశుల్లో మనిషి జన్మ ఎత్తిన ప్రతిమనిషికి పుట్టిన నుంచి మరణం వరకు ఒకరికొకరు అవసరం ఉంటుందని సంఘటితంగా ఐకమత్యంగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెన్నేటి తేజేశ్వరశర్మ, ఉప్పాడ కృష్ణసాయిలు పాల్గొన్నారు.

# 6వ వార్డులో వలంటీర్లకు సన్మానం

ఇచ్ఛాపురం, మే 25 ప్రభాతవార్త



స్థానిక తురకవీధి సచివాలయం పరిధిలో 6వ వార్డు వలంటీర్లను సన్మానించారు. 11వ వార్డు వలంటీర్ నీలవేణి వైఎస్సార్‌రత్నా అవార్డు అందుకున్నారు. వలంటీర్లను కౌన్సిలర్ పరపటి మంజులత, వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షులు పరపటి కోటేశ్వరరెడ్డి, 5వ వార్డు కన్వీనర్ కిరణ్‌బెహరా, 11 వార్డు కన్వీనర్ ఎం.డి షఫీ, సచివాలయం అడ్మిన్ షేక్ జీనత్ తదితరులు పాల్గొన్నారు.

# శతజయంతి ఉత్సవాలకు తరలిరండి

## టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్




ఆమదాలవలస, మే 25 ప్రభాతవార్త

ఈ నెల 28న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారంఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్‌టిఆర్ రంగస్థలం, సినీనటుడిగా, రాజకీయ పార్టీ వ్యవస్థాపకునిగా ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులతోపాటు 17లక్షల మంది టీడీపీ కార్యకర్తలు హాజరు కానున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌లు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి రాక్షస ప్రభుత్వ పాలన అంతమొందించాలన్న లక్ష్యం ప్రజల్లో ఉందన్నారు. ఆర్టీసీ బస్సులకు పర్మిషన్ అడిగితే అధికారులు ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అలాగే ప్రైవేటు బస్సులను బుక్ చేసుకుంటే ఆయా యాజమాన్యాలకు కూడా బస్సుల లైసెన్స్‌లు రద్దు చేస్తామంటూ వైకాపా నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. ఏది ఏమైనా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం దిగ్విజయంగా నిర్వహిస్తామని రవికుమార్ వెల్లడించారు. ఇటీవల ఒంగోలులో జరిగే టీడీపీ మహానాడుకు ప్రభుత్వం బస్సులు కేటాయించకపోయినా టీడీపీ శ్రేణులు ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో వచ్చి విజయవంతం చేశారని, ఆటో డ్రైవర్లుకు కూడాపలుఇబ్బందులు పెట్టినప్పటికీ ఎలాంటి ఖాతరు చేయకుండా మహానాడు విజయవంతంగా కొనసాగాలన్న లక్ష్యంతో అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారన్నారు. ఈ నెల 27న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు, టీడీపీ కార్యకర్తలు బయలుదేరి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పిఎంజె బాబు, నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శింతు సుధాకర్, టీడీపీ డివిజన్ ఇన్‌చార్జ్ విబూది సూరిబాబు, మీడియా సెల్ కన్వీనర్ ప్రధాన విజయరాం, కెవి రామరాజులు పాల్గొన్నారు.

# నాడునేడు పనుల నాణ్యత బాధ్యత పేరెంట్స్ కమిటీదే

## ఎపిఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, మే 25 ప్రభాతవార్త



ప్రభుత్వం పాఠశాలలన్నింటికీ ప్రాధాన్యత క్రమంలో ప్రతి పాఠశాలను ప్రస్తుతం ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థితికి అభివృద్ధి పరిచే ఉద్దేశ్యంతో మంజూరు చేసిన నాడు నేడు పనుల నాణ్యత బాధ్యత పేరెంట్స్ కమిటీదేనని మండల విద్యాసంక్షేమాధికారి, ఎపిఎం పైడి కూర్మారావు తెలిపారు. గురువారం మండలస్థాయిలో గల నాడునేడు పనుల పరిశీలనలో భాగంగా వెదుళ్లవలస హైస్కూల్‌లో జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామస్తులు, తల్లిదండ్రుల కమిటీ సహకారంతో వేగవంతంగా నాణ్యతతో జరిపే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలకు అందిస్తున్న రివాల్వింగ్ ఫండ్‌తో మనపాఠశాల మన ఆస్తి మన పిల్లలకే ఉపయోగం అన్న భావనతో పనులు జరిపించుకోవాలని వివరించారు. పాఠశాలకు వంటగది, తరగతి గదులతో పాటు నిత్యం నీటి వసతితో బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలని తెలిపారు. ప్రతి గదికి ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, గ్రీన్‌బోర్డ్స్, చక్కని ఫర్నీచర్, ఆకర్షణీయమైన పెయింటింగ్స్ తదితర సౌకర్యాలతో పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయించాలని ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వరరావు, పేరెంట్స్ కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శనరావు, బొబ్బిలిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెట్ట సన్యాసిబట్లు తదితరులు పాల్గొన్నారు.

# గీతం డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా




శ్రీకాకుళం, మే 25 ప్రభాతవార్త

స్థానికంగా 80 ఫీట్ రోడ్డులోనున్న గీతం డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్‌చే గురువారం ఉదయం 9 నుంచి జాబ్ స్పెషల్ డ్రైవ్ జరిగింది. ఈ జాబ్ డ్రైవ్‌కు సుమారుగా 236 మంది హాజరు కాగా వారిలో 186 మంది విద్యార్థిలు సెలెక్ట్ అయినట్లుగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.రమేష్, మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు, డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఎస్‌బిఐ కార్డ్స్, అపోలో ఫార్మసీ. సోలేరా, బిగ్ బాస్కెట్, సిఇటీసీ సోలార్ ఎనర్జీ, జయభేరి, నవత ట్రాన్స్‌పోర్ట్, మెడిప్లస్, బొల్లినేని మెడ్ స్కిల్స్ పాల్గొనగా డెక్కన్ ఫైన్ కెమికల్స్‌కు 8మంది, సోలేరాకు 15, శ్రీనిధి అసోసియేట్స్‌కు 20, ఎస్‌బిఐ కార్డ్స్‌కి 40, ఎ2బి 22, సిఇటీసి 25, మెడ్‌ప్లస్‌కు 19, జయభేరి 16, నవత ట్రాన్స్‌పోర్ట్ 10, బిగ్‌బాస్కెట్‌కు 9, అపోలో ఫార్మసీకి ముగ్గురు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీధర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిహెచ్.స్వర్ణలత, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సమన్వయం చేయగా మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్‌కు చెందిన ఎ.స్వాతి, కె.అనూష, వి.దివ్య, కళాశాలకు చెందిన పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వర్ణామృత ప్రాశన

సంతబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



మండలంలో నౌపడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, సీతానగరం ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులకు గురువారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాశన 16 సంవత్సరాల్లోపు విద్యార్థులకు ఇవ్వబడునని తెలిపారు. ఈ ఔషదం విద్యార్థులకు ఇవ్వడం వలన మేధాశక్తిని పెంపొందింప చేస్తుందని, అరుగుదల పెరిగి శారీరక త్వార్షత పెంపొందిస్తుందని, గ్రహదోషాలను నివారిస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని, మాటలు సరిగా రాని పిల్లలకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి రెండు చుక్కలను నౌపడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్, దాతలు కొంచాడ దామోదరరావు అండ్ సన్స్ వారు వేశారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థులకు స్వర్ణామృత ప్రాశన అందించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు వాడరేవు వాసుదేవరావు, నడిమింటి తిరుపతి, విద్యకమిటీ చైర్మన్ రిక్క బాబ్జి, ఉపాధ్యాయులు అప్పలరాజు, బాలరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురంలో వాలంటీర్లకు సన్మానం

సంతబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



మండలం గోవిందపురం సచివాలయంలో సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి అధ్యక్షతన గురువారం వాలంటీర్లుకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవామిత్రకు ఎంపికైన వాలంటీర్లకు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అలాగే సచివాలయం పరిధిలో రావాడ వీరాస్వామికి సేవావజ్రా, చల్ల సూర్యనారాయణకి సేవారత్న, 23మంది వాలంటీర్లుకు సేవామిత్ర అవార్డులు, సర్టిఫికేట్లు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, జెడ్పీటిసి సభ్యులు పాల వసంతరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ మోడి భాస్కర్‌రెడ్డి, రెయ్యి ప్రసాద్‌రెడ్డి, వడ్డివాడ పంచాయతీ ఇన్‌చార్జ్ పల్లి రామారావు, పల్లి లక్ష్మణరావు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉమాపాలేశ్వరస్వామి కళ్యాణం

సంతబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమాకాలేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు సుసరాపు దుర్గారావుశర్మ, జోగారావు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు విశ్వనాధశర్మ స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలు తిరువీధితో ప్రారంభమై వేద మంత్రాలతో హోమం, పుణ్యావచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

నరసన్నపేట, మే 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించడంలేదని తమ డిమాండ్లను వెంటనే వరిష్కరించాలనిఎపిజిఈఎ జిల్లా అధ్యక్షులు ఇప్పిలి నారాయణరావు డిమాండ్ చేశారు. గురువారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే సిపిఎస్ రద్దు పర్చి ఓపిఎస్‌ను పునరుద్దరించాలని డిమాండ్‌చేశారు. అంతే కాకుండా ప్రతి నెల1వ తేదీనే జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలని 1993 నవంబర్ 25 కంటే ముందు నియమితులైన ఎన్ఎమ్మార్ డైలీ వేజెస్ కంటింజెంట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. 11వ పిఆర్‌సి అమలులో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలలో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను, డిఎ ఎరియర్స్ విడుదల చేయాలనికోరారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్ములకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీవిరమణ గావించిన ఉద్యోగులకు రిటైర్‌మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వీటికి తోడు ఇంకా 200 డిమాండ్ల సాధనకై ఉద్యమ కార్యాచరణకు సిద్ధం అవుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, విఆర్‌ఓల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల అప్పలనాయుడు, తిరుపతిరావు, బిఎస్‌ప్రకాశరావు, శ్రీనివాసరావు, తాతబాబు, బాగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌హెచ్‌పురం పంచాయతీ నిధులు దుర్వినియోగంపై దర్యాప్తు

సంతబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతుపురం పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై టెక్కలి డిఎల్‌పిఒ ఇప్పిలి వెంకటరమణ గురువారం దర్యాప్తు చేశారు. ఇదే పంచాయతీకి చెందిన లోళ్ల శ్రీనివాసరావు ఇటీవల ఫిర్యాదు చేసిన మేరకు డిఎల్‌పిఒ విచారణ చేపట్టారు. ముందుగా సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ఎన్ని మన్మధరావు, ఫిర్యాదుదారు శ్రీనివాస్ నుంచి వివరాలు సేకరించారు. పంచాయతీ కార్యదర్శికి రికార్డులు చూపించమని అడిగితే ప్రస్తుతం అందుబాటులో లేవని సమాధానం చెప్పడంతో రికార్డులు తీసుకుని కార్యాలయంకు రావాలని డిఎల్‌పిఒ కార్యదర్శికి ఆదేశించారు. పనులే చేయకుండా నిధులు తీసేశారని దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని లోళ్ల శ్రీనివాస్ డిఎల్‌పిఒకు కోరారు. రికార్డులు పరిశీలించాక మరోసారి వచ్చి పరిశీలిస్తానని ఆయన అన్నారు. ఈ విచారణపై విలేకర్లు డిఎల్‌పిఒకు వివరాలు అడగ్గా ఈ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేశామని సచివాలయం సిబ్బంది, సర్పంచ్ ఫిర్యాదుదారుని స్టేట్‌మెంట్‌లు తీసుకుని నివేదిక కలెక్టర్‌కు అందిస్తామని తెలిపారు.

# రైళ్ల ఆలస్యంతో ప్రయాణీకుల ఇక్కట్లు

పలాస, మే 25 ప్రభాతవార్త



పలాస, కాశీబుగ్గ రైల్వేస్టేషన్‌లో ప్రయాణిస్తున్న పలు రైళ్లు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయని పలువురు ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విశాఖ బరంపురం మధ్య నడిచే రైళ్లలో ఈ పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో విశాఖ ఎక్స్‌ప్రెస్, హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, తిరుమల పూరి తదితర రైళ్లు అన్ని గంట నుంచి రెండున్నర గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు.

# శివాజీనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం



పలాస, మే 25 ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు శివాజీనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 20వ వార్డులో ఉన్న ప్రజలను ఆ వార్డు ప్రతినిధి కోరారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి డాక్టర్ ఎస్.అప్పలరాజు హాజరవుతున్నారని కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావు తెలిపారు.

# విజయవాడలో శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారంభించిన లూపిన్ డయాగ్నోస్టిక్స్

ఎల్.ఎన్.పేట, మే 25 ప్రభాతవార్త

అంతర్జాతీయంగా ఫార్మా అగ్రగామి లుపిన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమ శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారంభించినట్లు వెల్లడించింది. అధిక నాణ్యత కలిగిన పరీక్ష సేవల అవకాశాలను మెరుగుపర్చడం దేశవ్యాప్తంగా డయాగ్నోస్టిక్స్ నెట్‌వర్క్‌ను పెంచడం లక్ష్యంగా లుపిన్ డయాగ్నోస్టిక్స్ చేస్తున్న విస్తరణలో ఇది ఒక భాగం. కొత్తగా ప్రారంభించబడిన ల్యాబొరేటరీ భారతదేశం అంతటా లుపిన్‌కు ఉన్న 27 లేబొరేటరీ మరియు 410కిపైగా సేకరణ కేంద్రాలతో కూడిన లూపిన్ డయాగ్నోస్టిక్స్ విస్తృత నెట్‌వర్క్‌ను సంపూర్ణం చేస్తుంది. ఈ విస్తరణ సమగ్ర రోగనిర్ధారణ పరిశ్రమలో దాని స్థానాన్ని బలోపేతం చేయడానికి లుపిన్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

# పాడి రైతులకు దుప్పట్లు పంపిణీ



కంచిలి, మే 25 ప్రభాతవార్త

కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో పాడి రైతులకు ఎంపీటీసీ మాదిన విమలరామారావు చేతుల మీదుగా పంపిణీచేశారు. గురువారం గ్రామంలో విశాఖ డెయిరీ 110 మంది పాడి రైతులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఈశ్వర్, జగ్గయ్య, రాజపాటి ఢిల్లీరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# జగనన్నతోనే ఆంధ్ర రాష్ట్రం



కంచిలి, మే 25 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలంతా జగనన్నతోనే ఉన్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌పార్టీ ఇన్‌చార్జ్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. గురువారం కంచిలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూర్తయిన సందర్భంగా భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి వైఎస్సార్ విగ్రహం వద్ద సమావేశంలో మాట్లాడారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలను పూర్తి చేసి రాష్ట్ర ప్రజల మన్ననలుపొందారని అన్నారు. రాష్ట్ర ప్రజలు జగనన్నకు ఆదరణ చూపిస్తున్నారని చెప్పారు. అనంతరం డిజె సౌండ్‌లతో, భాజా భజంత్రీలతో భారీ ర్యాలీగా వెళ్లి కంచిలి సచివాలయంవద్ద కేక్ కట్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, పిఎసిఎస్‌చైర్మన్ గుమ్మడి రాందాసు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకనాధరెడ్డి, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కవిటి ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, డ్వాక్రామహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

## హెరిటేజ్ ఆర్‌ఎం నాగ అప్పారావు



బూర్జ, మే 25 ప్రభాతవార్త

పాడి రైతులకు హెరిటేజ్ అన్ని విధాల ఆదుకుంటూ అండగా ఉంటుందని హెరిటేజ్ రీజనల్ మేనేజర్ నాగ అప్పారావు హామీ ఇచ్చారు. గురువారం మండలం కెకె.రాజపురం గ్రామంలో పాడి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఆవుల పెంపకంపై అవగాహన కల్పించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీలో పాలు పోసే రైతులు పశువులకు గర్భాధారణ కోసం 50వేల రూపాయలు మాత్రమే వసూలు చేయడం జరుగుతుందని, అలాగే ఆడదూడ కావాలంటే పశువుల కృత్రిమ గర్భాధారణ కోసం 500 రూపాయలు రైతులు చెల్లిస్తున్నారన్నారు. హెరిటేజ్‌లో పాలుపోస్తున్న రైతులు ప్రమాదంలో మరణిస్తే 2 లక్షల రూపాయలు ప్రేమ సమాజ మరణం జరిగితే 50వేల రూపాయల బీమా చెల్లిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులు సరఫరా చేసే పాలకు ఏ డెయిరీ కూడా చెల్లించని అధిక ధర ఒక్క హెరిటేజ్ మాత్రమే చెల్లిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌క కొరికాన సీతారామరాజు, మాజీ సర్పంచ్ కొరికాన వెంకటరావు, జిల్లాఏరియా మేనేజర్ మోహన్‌రెడ్డి, ప్లాంట్ మేనేజర్ ఎం.అప్పలనాయుడు, హెచ్‌పిఆర్ కొరికాన అరుణ్‌కుమార్, వ్యాపారి సీతారాం, రైతుల కోరికను సూరన్ననాయుడు, కొరికాన సూర్యప్రకాశరావు, శంబాన అసిరినాయుడు, కొరికాన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు

## వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు

బూర్జ, మే 25 ప్రభాతవార్త

సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు కలుగుతుందని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఒపివాడ, వెంకంపేట గ్రామ పరిధిలో సమగ్ర భూసర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా ప్రభుత్వ లేదా ప్రైవేటు భూముల నిర్ధారణ జరగని భూములకు ఈ సమగ్ర భూసర్వేతో రైతులకు శాశ్వత హక్కులను అందించేందుకు సాధ్యపడుతుందన్నారు. ఈ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది రైతులకు 20వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరనున్నట్లు ఆయన వివరించారు. సుమారు రెండు లక్షల 6వేల ఎకరాలు ఈ సర్వే ద్వారా నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించబడి, రైతులకు సర్వహక్కులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే అనంతరం రైతులకు భూముల సమస్యలుతొలగి కోర్టుల చుట్టూ తిరిగేపరిస్థితి నుంచి విముక్తి కలుగుతుందన్నారు. ఈ బృహత్తర భూసర్వే కార్యక్రమం ద్వారా అనతికాలంగా ఉన్న భూములు రికార్డులు సరిచేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఓవిపేట విఆర్వో లక్ష్మీనారాయణ, సర్వేయర్ నాయుడు, వైసీపీ నాయకులు ఎ.రమణమూర్తి, ఎస్.సింగుపురపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరి విత్తనాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## ఏఓ రాజేశ్వరరావు

బూర్జ, మే 25 ప్రభాతవార్త

రానున్న ఖరీఫ్ వరి పంట కోసం రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై వరి విత్తనాలను అందించడం జరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి వావిలపల్లి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వరి విత్తనాలు అవసరమైన రైతులు వెంటనే ఆయా రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆన్‌లైన్ ద్వారా ఎపి సీడ్ కార్పోరేషన్ వారికి తగిన డబ్బు చెల్లించాలని ఆయన సూచించారు. అలాగే గిరిజన రైతులకు 90శాతం రాయితీపై వరి విత్తనాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మహానాడును విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం రూరల్ వేమగిరిలో నిర్వహించనున్న మహానాడును టెక్కలి నియోజకవర్గంలోని టీడీపీనాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చల్ల సింహాచలం కోరారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సభలో 25వేల మంది పార్టీ ప్రతినిధులు, 28న జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది హాజరు కానున్నారని అన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని నియోజకవర్గం నుంచి అంచనాలకు మించి కార్యకర్తలు హాజరయ్యే విధంగా నాయకులు, కార్యకర్తలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గానికి మేలు చేకూరలేదని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. గడచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలన్నారు. భావితరాలను కాపాడగలిగేది చంద్రబాబునాయుడు నాయకత్వమేనని ఈ సభలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# రాధాకృష్ణకు ఘననివాళి

కోటబొమ్మాళి, మే 25 ప్రభాతవార్త



మండలంలోని చిట్టివలస పంచాయతీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు అన్నెపు రాధాకృష్ణ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మండల కేంద్రం కోటబొమ్మాళిలో భవానీ కళ్యాణమండపంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి టీడీపీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మికామేశ్వరరావుతో పాటు కోరాడ గోవిందరావు, శిమ్మ నారాయణరావు, గుండ లక్ష్మణరావు, జి.నర్సింగరావు, పైల తవిటయ్య, కోట సుధీర్‌కుమార్, ఎ.రామ్‌కుమార్, రోణంకి లీలామోహన్, తంగుడు సునీల్, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# శ్రీముఖలింగంలో 28.24 కేజీల గంజాయి

జలుమూరు, మే 25 ప్రభాతవార్త

మండలంలోని శ్రీముఖలింగం ఒడియావీధిలో పద్మావతిదాసు, దుర్గాప్రసాద్‌దాసు రాజకుమారి అను ముగ్గురు దగ్గర హిరమండలం, నరసన్నపేటకు చెందిన పన్నీరు ఖుషీకుమార్, దిబారిక రోహిత్, గొర్లెసాయిప్రకాష్‌లు ముగ్గురు వారి వద్ద నుంచి గంజాయి కొంటుండగా జలుమూరు పోలీసు వారికి ఈ నెల 24 సాయంత్రం పట్టుబడ్డారు. అంతటా పద్మావతిదాసు, రాజకుమారి దాస్‌ల ఇంటి పెరడిలో28.24 కేజీల గంజాయిని ఎస్సై పారినాయుడు వారి సిబ్బంది స్వాధీనపర్చుకున్నారు. గంజాయి వీరికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బృందావతి రౌళో అనే ఆమె తెచ్చి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని గురువారం అరెస్ట్ చేసి అంపోలు జైలుకు పంపినట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు. మిగిలిన వ్యక్తిపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఫ్రాంచైజీ క్రికెట్ కోసం జాసన్‌రాయ్ భారీ డీల్!

**న్యూఢిల్లీ:** ఇంగ్లీష్ జట్టులోని స్టార్ ఓపెనర్ జాసన్‌రాయ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఫ్రాంచైజీక్రికెట్‌కోసం ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డుతో తెగతెంపులు చేసుకున్నట్లుప్రచారంజరుగుతోంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ అయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు చెందిన లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో రెండేళ్లకుగాను 36.8 కోట్ల రూపాయల కుజాసన్‌రాయ్ డీల్‌చేసుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి.

అమెరికా వేదికగా జులై 13నుంచి జులై 30వరకూ మేజర్ లీగ్ టోర్నీ జరగనుంది. ఐపిఎల్‌కు చెందిన ఫ్రాంచైజీలే ఈ టోర్నీలో భాగం అయ్యాయి. ఈ టోర్నీ ఆడేందుకే జాసన్‌రాయ్ లాస్‌ఏంజెల్స్ నైట్‌రైడర్స్‌తో ఒప్పందంచేసుకున్నాడని ఆంగ్లపత్రికలు వెల్లడించాయి. అదేజరిగితే భారత్‌లోజరిగే వన్డేప్రపంచకప్‌కు రాయ్ దూరంగా ఉంటాడు.

2019 వన్డేలో ఇంగ్లండ్ విజేతగా నిలవడంతో జాసన్‌రాయ్ కీలకం అయ్యాడు. 8 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులుచేసాడు. జాసన్‌రాయ్ తన కాంట్రాక్టురద్దుపై ఇప్పటికే ఈసిబి అధికారులతోమాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టురద్దుచేసుకుంటేనే ఇసిబి నిరభ్యంతర పత్రం జారీచేస్తుంది. అదే జరిగితే జాసన్‌రాయ్ అంతర్జాతీయ కెరీర్‌ముగిసినట్లే.

తొమ్మిదేళ్ల కెరీర్‌లో ఇంగ్లండ్ తరపున ఇప్పటివరకూ 116 వన్డే మ్యాచ్‌లు ఆడిన జాసన్‌రాయ్ 39.92 సగటుతో 4271 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జాసన్‌రాయ్ ఈసీజన్‌లో పర్వాలేదనిపించాడు. మేజర్ లీగ్‌క్రికెట్‌టోర్నీకోసం జాసన్‌రాయ్‌తోపాటు మరో ఐదుగురు ఆటగాళ్లతో ఫ్రాంచైజీలు ఒప్పందాలుచేసుకున్నట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి.

## డబ్ల్యుటిసిఫైనల్‌లో ఈ కీపర్‌కు ఛాన్సిస్తే విక్టరీ

### -బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్ గంగూలీ



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ గెలవాలంటే వికెట్‌కీపర్‌గా ఆతడిని ఆడించాలని మాజీ బిసిసిఐచీఫ్ సౌరబ్‌గంగూలీ కీలకసూచనచేసాడు. ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు సీనియర్ వికెట్ కీపర్లు రిషబ్‌పంత్, కెఎల్‌రాహుల్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అయిన వెటరన్ కీపర్ వృద్ధిమాన్ సాహాకు ఛాన్స్ ఇవ్వాలన్నాడు. ఆదిశగా సెలక్టర్లు ఆలోచించాలన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో వెటరన్ వికెట్‌కీపర్ సాహాకు చోటు లభించలేదు. ఆతనికి బదులు కెఎస్‌భరత్ కెఎల్‌రాహుల్‌లను కీపర్లుగా ఎంపికచేసారు. అయితే తొడకండరాలగాయంతో రాహుల్ ఈమ్యాచ్‌కు దూరంగా ఉండనున్నాడు. దాంతో ఆతనికి రీప్లేస్‌మెంట్‌గా భరత్‌కు బ్యాకప్‌గా ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేసారు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఇషాన్‌కు అంత అనుభవం లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కెఎస్‌భరత్ ఆశించిన రీతిలో రానించలేదు. ఈక్రమంలోనే వృద్ధిమాన్ సాహాను ఆడిస్తే జట్టుకు మేలు జరుగుతుందనిగంగూలీ పేర్కొన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టులో వృద్ధిమాన్ సాహాకు అవకాశం వస్తే సంతోషిస్తానని, ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో కెఎస్‌భరత్ ఆడాడని, వృద్ధిమాన్ సాహాకు ఎన్నో టెస్టులు ఆడిన అనుభవం ఉందన్నాడు. కానీ రిషబ్‌పంత్ రాణించడంతో ఆతనికి అవకాశం రాలేదన్నాడు. ఇదిపూర్తిగా సెలక్టర్లనిర్ణయంపైనే ఆధారపడి ఉందని, ఈమ్యాచ్‌లో భారత్ గెలవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.




## క్వాలిఫయర్ మ్యాచ్‌లో అమీతుమీకి దిగ్గజాలు రెడీ

### నేడు అహ్మదాబాద్‌లో గుజరాత్ వర్సెస్ ముంబయి

అహ్మదాబాద్: ఐపిఎల్ 2023 సీజన్ క్లైమాక్స్‌కి చేరింది. ఇక కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా ఇప్పటికే చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్ ఫైనల్‌కి చేరింది. ఇకమిగిలిన ఒక ఫైనల్ బెర్త్‌కోసం ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్లు శుక్రవారం అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగా శుక్రవారం క్వాలిఫయర్2 మ్యాచ్ జరుగుతుంది. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు వెళుతుంది. ఓడిన టీమ్ టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. వర్షం కారణంగా మ్యా చ్ రద్దయితే ఏజట్టు ఫైనల్‌కువెళుతుందన్న అంశంపై ఇపుడు నెటిజన్లు ఉత్కంఠభరితమైన చర్చను లేవదీశారు. చేపాక్‌లో గతవారం గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో సిఎస్కె 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. తర్వాత బుధవారం జరిగిన ఎలిమినేటర్‌లో లక్నోజట్టుపై 81 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ నమోదుచేసింది. దాంతో లక్నో ఇంటిబాటపట్టింది. ఇక క్వాలిఫయర్‌టు మ్యాచ్‌తో ఫైనల్‌కి చేరబోయే రెండోజట్టు ఏదో తెలుస్తుంది. అయితే మ్యాచ్ సమయంలో వర్షం పడే సూచనలున్నాయి. మ్యాచ్‌పై ప్రభావంచూపేంతగా వర్షం రాకపోవచ్చని వాతావరణశాఖ చెపుతోంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే పాయింట్లపట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కి వెళ్లనుంది. ఐపిఎల్ 2023 లీగ్‌దశ ముగిసే సమయానికి 14 మ్యాచ్‌లాడిన గుజరాత్ టైటాన్స్ టీమ్ 10 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. మరోవైపు ముంబయి ఇండియన్స్ 14 మ్యాచ్‌లు ఆడి 8మ్యాచ్‌ల్లో గెలిచింది. దాంతో పట్టికలో నాలుగో స్థానంలోముంబయి నిలిచింది.

## విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిన ఎల్ఎస్జీ

### మాజీ క్రికెటర్ మురళీ కార్తీక్



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్ జట్టు ఎక్కువగా విదేశీ ఆటగాళ్లపైనే ఆధారపడిందని, అదే కొంపముంచిందని టీమిండియా మాజీ క్రికెటర్ మురళీ కార్తిక్ అన్నాడు. అదేసమయంలో దీపక్‌హుడా, కృనాల్ పాండ్యా వంటి దేశీయ ప్లేయర్లు కనీస స్థాయి ప్రదర్శన ఇవ్వలేకపోవడం ప్రభావంచూపించిందన్నాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఈ అంశం నిరూపితం అయిందన్నాడు. లీగ్‌దశలో ఆడిన 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో టాప్3లో నిలిచి ప్లే ఆఫ్స్‌లోకి వచ్చింది. రెగ్యులర్‌కెప్టెన్ రాహుల్ గాయంతో జట్టుకు దూరం కాగా కృనాల్‌పాండ్యా సారథిగా వచ్చాడు. లక్నో గెలిచిన చాలా మ్యాచ్‌ల్లో విదేశీ ఆటగాళ్లు కైలీ మేయర్స్, నికోలస్ పూరన్, మార్కస్ స్టొయినిస్‌లే కీలకంగా కొనసాగారు. స్టొయినిస్ సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో 408 పరుగులతో లక్నో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. 13 మ్యాచ్‌లు ఆడి 379 పరుగులుసాధించిన కైలీమేయర్స్ తర్వాతస్థానంలో ఉంటే పూరన్ 15 మ్యాచ్‌లతో 358 పరుగులతోమూడోస్థానంలోనిలిచాడు. ఇలా లక్నో టాప్ స్కోరర్లలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లే ఉన్నారు. తాత్కాలిక కెప్టెన్ ఆల్‌రౌండర్ కృనాల్‌పాండ్యా 188 పరుగులుచేయగా ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన దీపక్ హుడా పూర్తిగా నిరాశపరిచాడు. 12 మ్యాచ్‌లలో ఆతడుచేసిన మొత్తంపరుగులు కేవలం 84. ఇక ఎలిమినేటర్‌మ్యాచ్‌లో మేయర్స్ 18 పరుగులకే పెవిలియన్ చేరగా కృనాల్ 8 రన్స్‌మాత్రమే చేసాడు. ఈసందర్భంగా మాజీ బౌలర్ మురళీ కార్తిక్ మాట్లాడుతూ కనీసం వచ్చేసీజన్‌లో అయినా లక్నో ఈ లోపాలు సరిదిద్దుకోవాలని, మ్యాచ్‌లో పూరన్ డకౌట్ కావడం తీవ్ర ప్రభావంచూపించిందని, స్టొయినిస్ ఆడతాడు అనుకుంటే చెత్తగా రనౌట్ కావాల్సి వచ్చిందని లక్నో బ్యాటర్ల తీరును విమర్శించాడు.

## తిలక్‌వర్మను టీజ్ చేసిన సూర్యభాయ్

**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లోముంబయి ఇండియన్స్ 81 పరుగుల భారీ తేడాతో భారీ విజయం సాధించింది. బ్యాటింగ్‌లో గ్రీన్, సూర్యకుమార్, తిలక్‌వర్మ, నేహాల్ వధేరాలు రాణించగా బౌలింగ్‌లో ఆకాశ్‌మధ్వాల్ ఐదు వికెట్లతో చెలరేగి ముంబయిని గెలిపించారు. ఇక ముంబయి ఇండియన్స్ శుక్రవారం క్వాలిఫయర్2 ఆడనుంది. అహ్మదాబాద్ మ్యాచ్‌కోసం ముంబైజట్టు బయలుదేరింది. ఈనేపథ్యంలో ఫ్లైట్ జర్నీలో సూర్యకుమార్ తిలక్‌వర్మను టీజ్‌చేసాడు. ఎయిర్‌హోస్టెస్‌ను ఒక నిమ్మకాయ అడిగి దాని ఇజ్యూస్‌ను నిద్రపోతున్న తిలక్‌వర్మ నోటిలో పిండాడు. దెబ్బకు లేచి కూర్చున్న తిలక్‌వర్మ ఏంటిది అన్నట్లు చూశాడు. దీనితోసూర్యకుమార్ సహా ఇతర ముంబయి ఆటగాళ్లు నవ్వుకున్నారు.

## ఐపిఎల్ తర్వాతే ఆసియాకప్ టోర్నీపై నిర్ణయం

### ఆసియా క్రికెట్ మండలి చీఫ్ జైషా



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16సీజన్ ఫైనల్ మ్యాచ్‌ముగిసిన తర్వాత ఆసియాకప్ 2023ను ఏదేశంలో నిర్వహించాలన్న అంశంపై తుదినిర్ణయం తీసుకుంటామని బిసిసిఐ కార్యదర్శి ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జైషా పేర్కొన్నారు. మే 28న అహ్మదాబాద్ వేదికగా జరిగే ఐపిఎల్ ఫైనల్‌ను వీక్షించడానికి శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డుల పెద్దలు వస్తారని ఆయన వెల్లడించారు. ఆసియాకప్ ఏదేశంలోనిర్వహించాలన్న అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని,ప్రస్తుతంమేం ఐపిఎల్‌తో బిజీగా ఉన్నామని, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌బోర్డులప్రముఖులు ఐపిఎల్‌ఫైనల్ చూసేందుకు వస్తున్నారని, అప్పుడు మేం చర్చించి తగిన సమయంలో తుదినిర్ణయం తీసుకుంటామని జైషా వెల్లడించారు. షెడ్యూలుప్రకారం ఈ ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాలి.

అయితే రెండుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్‌లో ఆడటానికి భారత్ సిద్ధంగా లేదు. టోర్నీని పాకిస్తాన్ నిర్వహిస్తే తాము ఆడబోమని భారత్ తేల్చిచెప్పింది. అనంతరం పాక్‌ప్రతిపాదించిన హైబ్రిడ్‌మోడల్‌ను మిగిలిన సభ్యదేశాలు వ్యతిరేకించాయి. సెప్టెంబరు 2నుంచి 17 మధ్య జరగనున్న ఈ టోర్నీని శ్రీలంకలో నిర్వహించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## 50% జీతం తగ్గించుకున్న విప్రో ఛైర్మన్

**ముంబై, మే 25:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాల పరిస్థితి ఆశాజనకంగా లేదు. దీంతో చాలా కంపెనీల యాజమాన్యాలు ఖర్చులను తగ్గించుకోవడానికి అనేక ప్రణాళికలను అమలు చేస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో దేశీయ ఐటి దిగ్గజం విప్రో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ పెద్ద నిర్ణయం తీసుకున్నారు. తాను పొందుతున్న జీతం ప్యాకేజీలో 50శాతం తగ్గించుకుంటున్నట్లు ప్రకటించారు. రిషద్ ప్రేమ్‌జీ 2023 సంవత్సరం కోసం స్వచ్ఛందంగా తగ్గింపు తీసుకున్నారని విప్రో ధృవీకరించింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రిషద్ 9,51,353 డాలర్లను పరిహారంగా తీసుకున్నారు. ఇది మునుపటి సంవత్సరం పొందిన దాని కంటే దాదాపు 50శాతం తక్కువ. విప్రో లిమిటెడ్ దాఖలు చేసిన ఫారమ్ 20-ఎఫ్ ప్రకారం, రిషద్ ప్యాకేజీలో జీతం అలవెన్సులుగా 8,61,620 డాలర్లు పొందుతున్నారు. ప్యాకేజీలో 74,343 డాలర్లు పరిహారం, 15,390 డాలర్లు ఇతర వనరుల నుంచి ఆదాయం కూడా ఉంది. బిలియనీర్ అజీమ్ ప్రేమ్‌జీ కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఐదేళ్ల పదవీకాలం జులై 30, 2024తో ముగియనుంది. 2007లో విప్రోలోచేరిన రిషద్ 2019 లో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కెరీర్ ప్రారంభంలో విప్రో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ సర్వీసెస్ వ్యాపారంలో జనరల్ మేనేజర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. విప్రోలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా కూడా పని చేశారు.

## అమ్మకానికి ఇండియా సిమెంట్స్ ఆస్తులు

**చెన్నై, మే 25:** ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చిలో స్టాండెలోన్ నికర నష్టం పెరిగి రూ.218 కోట్లకు చేరింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో కేవలం రూ.24 కోట్ల నష్టం నమోదైంది. ఇంధనం, విద్యుత్ వ్యయాలు భారీగా పెరగడం లాభాలను దెబ్బతీసింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.1,397 కోట్ల నుంచి రూ.1,479 కోట్లకు పెరిగింది. పెట్టుబడి నష్టాలు, రైటాఫ్లను నమోదు చేయడంతో నాలుగవ త్రైమాసిక ఫలితాలను పోల్చి చూడతగదని కంపెనీ పేర్కొంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి కంపెనీ రూ.189 కోట్ల నికర నష్టం ప్రకటించింది. 2021-22లో రూ.39 కోట్ల నికర లాభం ఆర్జించింది. అయితే మొత్తం ఆదాయం రూ.4,730 కోట్ల నుంచి రూ.5,415 కోట్లకు పెరిగింది. కాగా గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.76 కోట్ల లాభం, రెండవ త్రైమాసికంలో రూ.138 కోట్ల నష్టం, మూడవ త్రైమాసికంలో రూ.91 కోట్ల లాభం ప్రకటించడంతో పూర్తి యేడాదికి రూ.218 కోట్ల నష్టం నమోదైనట్లు కంపెనీ వివరించింది. మూడవ త్రైమాసికంలో ఆస్తుల విక్రయం ద్వారా రూ.294 కోట్లు ఆర్జించడంతో లాభాలు ప్రకటించినట్లు వెల్లడించింది. తమిళనాడులోని ఆస్తుల మానిటైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్లు ఇండియా సిమెంట్స్ వైస్ ఛైర్మన్, ఎండి ఎన్.శ్రీనివాసన్ పేర్కొన్నారు. ఆసక్తిగల పార్టీలతో చర్చలు తుదిదశకు చేరుకున్నట్లు వెల్లడించారు. కంపెనీకి గల మొత్తం 26వేల ఎకరాలలో వెయ్యి ఎకరాల భూమిని మానిటైజ్ చేయనున్నట్లు తెలియచేశారు. తద్వారా మొత్తం రూ.500 కోట్ల మేర రుణ భారాన్ని తగ్గించుకోనున్నట్లు వివరించారు. కంపెనీకి మొత్తం రూ.2,900 కోట్ల రుణాలున్నట్లు వెల్లడించారు.



## వాణిజ్యం

### గోఫస్ట్ ఉద్యోగులకు ఏప్రిల్ జీతాలు

**న్యూఢిల్లీ, మే 25:** ఆర్థిక ఇబ్బందులతో సేవలు తాత్కాలికంగా నిలిపివేసిన గోఫస్ట్ విమానయాన సంస్థ తన ఉద్యోగులకు గుడ్‌న్యూస్ అందించింది. ఏప్రిల్ నెల జీతాలను తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కంపెనీ వీలైనంత త్వరగా తన సేవలను తిరిగి ప్రారంభించేందుకు కృషిచేస్తున్న విషయం విదితమే. కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందే నిలిచి పోయిన జీతాన్ని పూర్తిగా చెల్లిస్తామని యాజమాన్యం వెల్లడించింది. అలాగే వచ్చే నెల నుంచి ప్రతి నెలా మొదటి వారంలో జీతం అందచేస్తామని కెప్టెన్ రజిత్ రంజన్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్



లీజర్లు లేవనెత్తిన అభ్యంతరాలు ఉన్నప్పటికీ, దివాలా పిటిషన్‌ను ఎన్‌సిఎల్‌టి అంగీకరించిన విషయం విదితమే. గో ఫస్ట్ దాని కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూస్తోందని రంజన్ ఉద్యోగులకు ఇ-మెయిల్‌లో తెలిపారు. మే 2న సేవలను నిలిపివేసిన కంపెనీ అందుకు విమాన ఇంజిన్ తయారుదారు ప్రాట్ అండ్ విట్నీ కారణమంటూ నిందించింది. విమానాలను నిలుపుకోవడానికి, కార్యకలాపాలను పునఃప్రారంభించడానికి తమకు ఎన్‌సిఎల్ అనుమతి ఉందని కంపెనీ యాజమాన్యం వెల్లడిస్తూనే భారత విమానయాన చరిత్రలో ఇదొక మైలురాయి నిర్ణయమని తెలిపారు. భారత ప్రభుత్వం సహాయకారిగా ఉన్నందున వీలైనంత త్వరగా వ్యాపార కార్యకలాపాలు తిరిగి ప్రారంభించమని తమను కోరినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కంపెనీ సేవలను తిరిగి ప్రారంభించడానికి ఎంత మేరకు సంసిద్ధంగా ఉందనే విషయాన్ని పరిశీలించేందుకు డిజిసిఎ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే గోఫస్ట్ ప్యాసింజర్లు తమ విమాన టిక్కెట్లను ఆగస్టు 8 లోపు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది.

## ఇటిఎఫ్‌లపైనే ఇన్వెస్టర్ల మొగ్గు

**న్యూఢిల్లీ, మే 25:** అధిక విలువ కలిగిన ఇన్వెస్టర్లు (హెచ్ఎన్ఐలు) గడచిన ఆర్థిక సంవత్సరం ప్యాసివ్ ఫండ్స్ పట్ల ఎక్కువగా మొగ్గుచూపించారు. దీనికి కారణం లేకపోలేదు. హెచ్ఎన్ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు (ప్యాసివ్)లు గతేడాది మంచి పనితీరు చూపించాయి. వారి ఇటిఎఫ్ ఆస్తుల విలువ రూ.34వేల కోట్లకు చేరుకుంది. ఇది 2022మార్చి నాటికి ఉన్న రూ.20,400 కోట్లతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో 67శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2021 మార్చి నాటికి వీటి విలువ రూ.13,700 కోట్లుగా, 2020 మార్చి నాటికి రూ.7,500 కోట్లుగా ఉండడం విశేషం. హెచ్ఎన్ఐల ఇటిఎఫ్ పెట్టుబడులు 2018-19 నుంచి 2022-23 మధ్య యేటా 70శాతం కాంపౌండెడ్ వృద్ధిని చూశాయి. ఇటిఎఫ్, ఇండెక్స్ ఫండ్స్‌ను ప్యాసివ్ ఫండ్స్‌గా చెబుతారు. ఇక మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తుల్లో ప్యాసివ్ పెట్టుబడుల విలువ 2019 నాటికి ఉన్న 6శాతం నుంచి 2023మార్చి నాటికి 16.5 శాతానికి పెరిగింది. ఫండ్స్ ఇటిఎఫ్ ఆస్తులు పెరగడానికి ప్రధానంగా ఇపిఎఫ్‌వో చేస్తున్న పెట్టుబడులేనని చెప్పుకోవాలి. ఇక హెచ్ఎన్ఐలు ఇటిఎఫ్‌లు, ఇండెక్స్ ఫండ్స్ పెట్టుబడులనూ (ఎయుఎం) కలిపి చూస్తే గడచిన నాలుగు సంవత్సరాల్లో యేటా 145 శాతం వృద్ధిని చూశాయి. రిటైల్ ఇన్వెస్టర్ల ఇటిఎఫ్ ఆస్తులు కూడా ఇదే కాలంలో యేటా 56 శాతం చొప్పున పెరుగుతూ 2023 మార్చి నాటికి రూ.9,700 కోట్లకు చేరాయి.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 25:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులకు లోనైనా, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే కనిష్టాల నుంచి సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా పుంజుకుంది. ఈ నెల ఎఫ్అండ్ఓతో పాటు వీక్లీ ఎక్స్‌పైరీ కూడా గురువారం కావడంతో ఇంట్రాడేలో సూచీలు భారీగా నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 98.84 పాయింట్లు పుంజుకొని 61,872.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.75 పాయింట్లు పెరిగి 18,321.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.73 వద్ద నిలిచింది. భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్ర బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌యుఎల్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హాస్పిటాలిటీ కంపెనీల షేర్లు గురువారం లాభాల్లో ముగిసాయి. చాలెట్ హోటల్స్, లెమన్ ట్రీ హోటల్స్, ఇఐహెచ్ లిమిటెడ్, ఇండియన్ హోటల్స్ ఒక శాతానికి పైగా పెరిగాయి.



## డిస్నీలో మళ్లీ లేఆఫ్స్

**న్యూఢిల్లీ, మే 24:** ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ మూడో రౌండ్ ఉద్యోగుల తొలగింపులను ప్రకటించింది. ఇప్పటికే రెండు దశల్లో 4వేల మంది ఉద్యోగుల లేఆఫ్స్ ప్రకటించిన సంస్థ తాజాగా మరో 2500 కంటే ఎక్కువ మందిని తీసేసింది. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగులను తీసేస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. అయితే ఈ తొలగింపుల వల్ల ఏయే విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితం అయ్యారనే వివరాలను డిస్నీ ఇంకా వెల్లడించలేదు. గతంలో కంపెనీ మొత్తం 7వేల మందిని తీసేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతానికి మూడు రౌండ్లలో డిస్నీ 6,500 మందికి చేరుకుంది. గతేడాది అక్టోబర్ నాటికి ప్రపంచవ్యాప్తంగా డిస్నీలో 2,20,000 మంది ఉద్యోగులున్నారు. ప్రస్తుత తొలగింపులు మొత్తం ఉద్యోగుల్లో 3శాతానికి సమానం. లేఆఫ్స్ కారణంగా డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, డిస్నీ పార్క్స్ సహా వివిధ విభాగాలు ప్రభావితమయ్యాయి.



## ట్విట్టర్‌లాగే టెక్ కంపెనీలు కొనసాగాలి: మస్క్

**వాషింగ్టన్, మే 25:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను భారీగా తొలగిస్తున్నాయి. తమ ఉద్యోగానికి యాజమాన్యాలు ఎప్పుడు ఎసరపెడతాయో అనే ఆందోళనతో చాలా మంది నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో ట్విట్టర్ యజమాని ఎలాన్ మస్క్ చేసిన ప్రకటన అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. భారీ మొత్తం చెల్లించి ట్విట్టర్ కంపెనీని కొనుగోలు చేసిన మస్క్ తన రాకతో దాదాపు 80శాతం ఉద్యోగులను తొలగించారు. అయితే తాను నడిచిన బాటలోనే కంపెనీలు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. టెక్ కంపెనీలకు పుట్టినిల్లైన సిలికాన్ వ్యాలీలోని కంపెనీలు తన సూచనను పరిగణలోకి తీసుకుని ఉద్యోగుల తొలగింపులకు వెళ్లాలని మస్క్ తెలిపారు. వాల్ స్ట్రీట్ జర్నల్ సిఇఒ కౌన్సిల్ సమ్మిట్‌లో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. కంపెనీని టేకోవర్ చేయడానికి ముందు చాలా మందికి పెద్దగా విలువ కనిపించడం లేదని పేర్కొన్నారు. అందువల్లే తాను ట్విట్టర్ కంపెనీని తీసుకోగానే ఉద్యోగుల కోత విధించాలనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు మస్క్ తెలిపారు. దీనివల్ల ఉత్పాదకత మెరుగుపడిందని పేర్కొన్నారు. 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్ కంపెనీ కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్ 7500 మంది ఉద్యోగుల్లో 80 శాతం మందిని తొలగించారు. ప్రస్తుతం ట్విట్టర్ కంపెనీలో మొత్తంగా 1500 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఇది సహేతుకమైన సంఖ్య అని ఎలాన్ మస్క్ వెల్లడించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.